# ప్రకటన గ్రంథ పరిచయము



టి.పి. వరప్రసాద రెడ్డి

# ప్రకటన గ్రంథ పరిచయము

రచయిత

టి.పి. వరప్రసాదరెడ్డి


ప్రతులకు

టి.పి. వరప్రసాదరెడ్డి

షాలోమ్ చర్చి, జె.యన్.టి.యు పోస్టాఫీస్

అనంతపురము - 515002

సెల్: 9440285883

Date of Publishing: 10-6-2013

వెల : రూ. 30.00

**ప్రతులకు:**

**1. లోగోస్ బుక్ సెంటర్**

10/1, అరండల్‌పేట గుంటూరు - 522 002

ఫోన్ : (0863)2336927 సెల్:9866296843

**2. టి.పి. వరప్రసాదరెడ్డి**

షాలోమ్ చర్చి, జె.యన్.టి.యు పోస్టాఫీస్

అనంతపురము - 2

సెల్: 94402 85883

**3. మోరే ప్రార్థన మందిరము**

1088, 3వ ఫేజ్, కె.పి.హెచ్.బి. కాలనీ,

హైదరాబాద్-72, సెల్: 9490311411.

**4. జి. రాజారావు**, పెద్దకాకాని - 522 509,

గుంటూరు జిల్లా

**5. టి. రత్నారెడ్డి**, మేనేజర్, ముత్తూట్ ఫైనాన్స్,

గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

# (విషయ సూచిక)

అధ్యాయము | అంశము | పేజి నెం.


ఏడు సంఘములకు వర్తమానము

1. యేసు ప్రభువు మహిమగల ప్రత్యక్షత.
2. ఎఫెసు, స్ముర్న, పెర్గము, తుయతైర సంఘములకు వర్తమానములు
3. సార్దీస్ , ఫిలదెల్ఫియా, లవొదికయ సంఘములకు వర్తమానములు

గొర్రెపిల్ల గ్రంథము యొక్క ముద్రలు విప్పుట ద్వారా జరుగు సంభవములు.

4. తండ్రియైన దేవుని అరాధన
5. యేసుక్రీస్తు ఆరాధన
6. గొర్రెపిల్ల గ్రంథము యొక్క ఆరు ముద్రలను విప్పగా జరుగు సంభవములు.
7. శ్రమల కాలములో రక్షించబడిన ఇశ్రాయేలీయులు, అన్యులు

ఏడుగురు దూతలు ఏడు బూరలు వూదుట ద్వారా జరుగు సంభవములు.

8. ఐదుగురు దూతలు బూరలు వూదుట ద్వారా తీర్పులు
9. రెండు బూరలు వూదుట ద్వారా తీర్పులు
10. బలిష్ఠుడైన వేరొక దూత - పుస్తకము తినుట - ప్రవచించుట
11. బూరల తీర్పు ముగింపు

ఏడు రూపముల ద్వారా వర్తమానము

12. ఐదు రూపముల ద్వారా వర్తమానము
13. రెండు రూపముల ద్వారా వర్తమానము

ఏడుగురు దూతలు తెగుళ్ళ పాత్రలు కుమ్మరించగా జరుగు సంభవములు

14. దూతల పరిచర్య
15. ఏడు తెగుళ్ల పాత్రలు- స్తుతికి పాత్రుడైన ప్రభువు.
16. యేడు తెగుళ్ల పాత్రలను కుమ్మరించుట

ఏడు నాశనములు

17. క్రూర మృగము, దాని మీద కూర్చున్న వేశ్య- వేశ్య నాశనము.
18. బబులోను పట్టణ నాశనము.
19. గొర్రెపిల్ల వివాహము - శత్రువులను సంహరించుట
20. క్రీస్తు వేయి యేండ్ల పాలన.

ఏడు నూతనములు.

21. నాలుగు నూతనములు - నూతన యెరూషలేము పట్టణ వివరము.
22. మూడు నూతనములు - ముగింపు

# 1. ప్రకటన గ్రంథము

స్థలము:- పత్మాసు ద్వీపము లేదా ఎఫెసు. కాలము క్రీ.శ. 96.

**గ్రంథ అవసరత:-** 1:1వ. యేసుక్రీస్తు తన దాసులకు కనుపరచుటకు దేవుడు యోహానుకు అనుగ్రహించిన ప్రత్యక్షత. ప్రత్యక్షత, అపోకలిప్సస్ అను గ్రీకు పదమునకు తెర తొలగించుట అని అర్ధము. అనగా గతకాలములో మర్మముగా నున్న సంగతుల తెర తొలగించుట ద్వారా యోహానుకు కనుపరచుట అని భావము.

ఈ గ్రంథమందు 7 అను సంఖ్య 56 పర్యాయములు, 20 అంశములలో కనుపించును. 1 ఏడు ఆత్మలు 2. ఏడు దీప స్తంభములు 3. ఏడు నక్షత్రములు 4. ఏడు సంఘములు 5. ఏడు దీపములు 6. ఏడు ముద్రలు 7. ఏడు కొమ్ములు 8. ఏడు కన్నులు 9. ఏడు వేలు 10. ఏడు తలలు 11. ఏడు కిరీటములు. 12. ఏడు తెగుళ్ళు 13. ఏడుగురు దూతలు 14. ఏడు పాత్రలు 15. ఏడు కొండలు 16. ఏడుగురు రాజులు. 17. ఏడు బూరలు 18. ఏడు ఉరుములు 19. ఏడు వందలు. 20. ఏడుగురు సంఘపు దూతలు.

ఈ గ్రంథమందు గొర్రెపిల్ల అను పదము 30 పర్యాయములు కనుపించును. గొర్రెపిల్ల ఈ గ్రంథ ప్రాముఖ్య అంశము.

## గ్రంథకర్త యోహాను చరిత్ర

యేసు శిష్యులైన యాకోబు, యోహానులు జెబెదయి కుమారులు (మత్త 4:21). వీరు జీతగాండ్లను, దోనెలను కలిగి వృత్తికి చేపలు పట్టువారు. కనుక ధనవంతులై, గొప్ప కుటుంబీకులు కావచ్చును. కోపిష్టులు కనుక యేసు వీరికి బోయనేర్గెస్ అను పేరు పెట్టెను (మార్కు 3:17). కాని యోహాను తన సువార్త పత్రికలలో ప్రేమను నిర్వచించాడు. ప్రేమ అను పదమును మొదటి పత్రికలో 46సార్లు ప్రస్తావించాడు. తల్లి సలోమేయ కావచ్చును. (మత్త 27:56, మార్కు 15:40). యేసు తల్లియైన మరియకు సలోమేయ సహోదరి. కనుక యోహాను యేసుకు చిన్నమ్మ కుమారుడై వరుసకు తమ్ముడు. యోహాను 1:35-40 నుండి ఆధ్యాత్మిక చింతకలవాడై, ముందుగా బాప్తిస్మమిచ్చు యోహాను శిష్యుడుగాను, తరువాత యేసును వెంబడించి శిష్యులందరిలో మొదటిగా ప్రభువును అంగీకరించినవాడుగా తలంచగలము. యేసుకు సమీపముగా నుండి యేసు శిష్యులలో ఆధిక్యతగల యాకోబు, యోహాను, పేతురు, అను ముగ్గురు శిష్యులలో ఒకడు. సువార్త ప్రకటనలో ధైర్యముగల పేతురు, యోహానులలో ఒకడు. విద్యలేని పామరుడైనను (అపొ. 4:13) యేసుచేత ప్రేమించబడి, యేసు రొమ్మున ఆనుకొనిన శిష్యుడుగా చూతుము. (యోహా 13:23,

20:2, 21:20,24). ప్రధాన యాజకునికి నెలవైనవాడు (యోహా 19:25-27). ప్రభువు సిలువ వేయబడినప్పుడు తన తల్లిని ఇతనికి అప్పగించాడు. భూమి మీద దీర్ఘాయుష్మంతుడైనందున తన తల్లిని, పెద్దమ్మ అగు మరియను జాగ్రత్తగా చూచుకొనెనని తలంచగలము. గలతీ 2:9. ప్రకారము యెరూషలేము సంఘములో స్తంభములుగా ఎంచబడిన యాకోబు కేఫా యోహాను అను... వచన ప్రకారము సంఘములో పెద్దగా నున్నవాడు. విద్యలేని పామరుడైనను ఒక సువార్తను, మూడు పత్రికలను, ప్రకటన గ్రంథమును వ్రాయు సువార్తికుడుగా, అపొస్తలుడుగా, సంఘపెద్దగా ప్రవచనము పొందినప్రవక్తగా ప్రభువుచేత వాడబడ్డాడు. అందరికన్నా ఎక్కువ కాలము జీవించి మరుగ కాగిన నూనెలో వేయబడినను చనిపోక, క్రీ.శ.95లో డోమిషియన్ చక్రవర్తిచే వెళ్ళగొట్టబడి పత్మాసు ద్వీపములో పరవాసిగా కొంతకాలముండెను. పత్మాసులో నుండగా ప్రభువు నుండి ప్రకటనను గూర్చిన ప్రత్యక్షత పొందెను. బహుశా ఇక్కడనుండియే ప్రకటన గ్రంథమును వ్రాసెను – లేదా విడుదల పొందిన తరువాత ఎఫెసు నుండి వ్రాసెను. విడుదల పొందిన పిమ్మట ఎఫెసులో సేవ చేసి సహజ మరణము పొందెనని సంఘ చరిత్ర నుండి నేర్చుకొనుచున్నాము.

## గ్రంథ విభజన

1) గ్రంథ ముఖ్య వచనమగు 1:19 బట్టి విభజన

1. నీవు చూచినవాటిని 1అ.
2. ఉన్నవాటిని 2-3అ.
3. వీటివెంట కలుగబోవు వాటిని 4-22అ.

2) గొర్రెపిల్లయే ఈ గ్రంథ ప్రాముఖ్య అంశము కనుక గొర్రెపిల్లనుబట్టి గ్రంథ విభజన.

1. 1-3అ. వధించబడి తన రక్తమిచ్చి ప్రజలను కొన్న గొర్రెపిల్ల.
2. 4-5అ. ఆరాధించబడుచున్న తండ్రియైన దేవుడు, గొర్రెపిల్ల.
3. 6-18అ. ఉగ్రతను కుమ్మరించు గొర్రెపిల్ల
4. 19అ. వివాహమాడు గొర్రెపిల్ల.
5. 20అ రాజ్య పాలన చేయు గొర్రెపిల్ల
6. 21అ. మహిమగల భార్యతోనున్న గొర్రెపిల్ల.
7. 22అ. సింహాసనాసీనుడైన గొర్రెపిల్ల

3) ఈ పరిచయ గ్రంథమందు వివరించిన మరొక విభజన గమనించండి.

గ్రంథ విభజన (3+4+4+2+3+4+2=22అ)

1. 1–3అ. ఏడు సంఘములకు వర్తమానములు.

2. 4–7అ. వధింపబడిన గొర్రెపిల్ల గ్రంథము యొక్క ఏడు ముద్రలు విప్పుట ద్వారా జరుగు సంభవములు.

3. 8–11అ. ఏడుగురు దూతలు బూరలు వూదుట ద్వారా జరుగు సంభవములు.

4. 12–13అ. ఏడు రూపముల ద్వారా వర్తమానములు.

5. 14–16అ. ఏడుగురు దూతలు తెగుళ్ళ పాత్రలు కుమ్మరించుచుండగా జరుగు సంభవములు.

**వేశ్య సంఘ పతనము (17–20అ). – నిజమైన సంఘ ఔన్నత్యము (19–22అ).**

6. 17–20అ. ఏడు నాశనములు. 7. 21–22అ. ఏడు నూతనములు.

ఈ విభజనలో మొదటిది ఏడు సంఘములకు వర్తమానము ప్రస్తుతమున్న సంఘ కాలమునకు చెందినది. ఏడవ భాగములోని నూతనములు నిత్యకాలమునకు చెందినవి. మధ్యలో 4–19అ.లో నున్న ఐదు భాగములగు 1.ముద్రలు, 2. బూరలు 3. రూపములు 4. తెగుళ్ళు 5. నాశనములు ఏడేండ్ల శ్రమలు, మహాశ్రమల కాలమునకు చెందినవి.

ఈ ఐదు భాగములు జాగ్రత్తగా పరిశీలించిన అవి ఒకదానిలో దాని తరువాత కలుగు భాగముల సంభవములు ఇమిడి వున్నట్లు చూడగలము.

1. 4–7అ. ముద్రల భాగములో అయన ఏడవ ముద్రను విప్పినప్పుడు.. ఏడుగురు దూతలను చూచితిని. వారికి ఏడు బూరలు ఇవ్వబడెను. (8:1–2వ.). కనుక బూరల సంభవములన్ని ఏడవ ముద్రను విప్పుటలో ఇమిడి వున్నవి.

2. 11:15, 19,12:1,3 వచనములను గమనింతము.

ప్రక 11:15. ఏడవ దూత బూర ఊదినప్పుడు <u>పరలోకములో</u> గొప్ప శబ్దములు పుట్టెను. ప్రక 11:19 <u>పరలోకమందు</u> దేవుని ఆలయము తెరవబడగా... ప్రక 12:1 అప్పుడు <u>పరలోకమందు</u> ఒక గొప్ప సూచన కనబడెను. ప్రక 12:3. అంతట <u>పరలోకమందు</u> ఇంకొక సూచన కనబడెను. 12అ.లో పరలోక సంగతులు కనిపించుటనుబట్టి 12–13అ.లో నున్న ఏడు రూపముల విషయములు ఏడవ బూర ఊదుటలో ఇమిడియున్నవి అని గమనించాలి.

3. 12–13అ. లో ఏడు రూపముల భాగములో 13అ. లో నున్న క్రూర మృగము, తెగుళ్ళ పాత్రలు కుమ్మరించబడు 16అ.లోను, ఏడు నాశనముల భాగమగు 17అ.లోను, 19:19–20లోను కనిపించును.

4. కనుక 14–16అ.లో నున్న తెగుళ్ళ పాత్రలు 17–19అ.లో నున్న ఏడు నాశనములు ఏడు రూపముల భాగములోనే ఇమిడి యున్నవి.

ఈ ఐదు భాగములు జాగ్రత్తగా గమనించిన తెలిన విషయము:-

ముద్రల భాగములో జరుగు సంభవములలోనే బూరల భాగములోని సంభవములు, బూరల భాగములో రూపముల భాగములోని సంభవములు, రూపముల భాగములో తెగుళ్ళ భాగములోని సంభవములు, తెగుళ్ళ భాగములో నాశనముల భాగములోని సంభవములు ఇమిడియున్నవి.

**ప్రభువు రెండవ రాకడ నుండి వరుసగా జరుగు సంభవములు.**

1. [illegible] : దేవుని బూరతోను పరలోకము నుండి ప్రభువు దిగివచ్చును. ఇది రెండవ రాకడలోని మొదటి భాగము. క్రీస్తునందుండి (సంఘము) మృతులైన వారు మొదట లేతురు. ఆ మీదట సజీవులమై నిలిచి యుండు మనము ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశ మండలమునకు మేఘములమీద కొనిపోబడు అధికృత ప్రభువు మనకిచ్చాడు. (1 థెస్స 4:16).

(ఎందుకనగా కీర్తన 104:3, ద్వితీ 33:26 ప్రకారము మేఘము ప్రభువు వాహనము)

**2. సంఘ సహోదరులు పరలోకమునకు వెళ్లి బహుమానములు పొంది తండ్రిని, కుమారుని స్తుతించుచుండుట:-** ప్రక 4:1-4 ఈ సంగతులు జరిగిన తరువాత నేను చూడగా, అదిగో పరలోకమందు ఒక తలుపు తెరువబడి యుండెను. అదిగో పరలోకమందు సింహాసనము నందు ఆసీనుడైనవాడు, దృష్టికి సూర్యకాంత పద్మరాగములను పోలినవాడు తండ్రియైన దేవుడే...

సింహాసనము చుట్టు ఇరువది నాలుగు సింహాసనములపై ఇరువది నలుగురు పెద్దలు తెల్లని వస్త్రములు ధరించుకొని, తమ తలలమీద సువర్ణ కిరీటములు (సువర్ణ కిరీటములను బహుమానముగా పొందిరి. 2 కొరిం 5:10) పెట్టుకొన్నవారై కూర్చుండిరి. ప్రక 5:10-14లో ఆ నాలుగు జీవులు ఆమేన్ అని చెప్పగా ఆ పెద్దలు సాగిలపడి తండ్రియైన దేవునికిని, కుమారుడైన దేవునికిని నమస్కారము చేసిరి.

**3) తరువాత శ్రమలు మహాశ్రమల కాలము (ప్రక 6-18అ.)**

**4. గొర్రెపిల్ల వివాహము :-** ప్రక 19:7 ఆయనను స్తుతించుడి, గొఱ్ఱెపిల్ల వివాహోత్సవ సమయము వచ్చినది, ఆయన భార్య తన్ను తాను సిద్ధపరచుకొనియున్నది.

యోహాను 3:29 పెండ్లి కుమార్తె గలవాడు పెండ్లి కుమారుడు, అయితే నిలువడి పెండ్లి కుమారుని స్వరము వినెడి స్నేహితుడు ఆ పెండ్లి కుమారుని స్వరము విని మిక్కిలి సంతోషించును. ఈ నా సంతోషము పరిపూర్ణమై యున్నది. పై వచనము బట్టి పాత నిబంధన కాల భక్తులు అనగా ఆదాము మొదలు పాతనిబందన భక్తులందరు బాప్తిస్మమిచ్చు యోహానుతో కూడా ఈ పెండ్లికి అతిథులుగా పరదైసులోనున్న శరీరముతో పాల్గొనెదరని

స్పష్టమగుచున్నది. యోబు 19:25-27లో సజీవుడైన నా విమోచకుని భూమి మీద చూతును అంటున్నాడు. నూతన నిబంధనకాల సంఘ భక్తులు పెండ్లి కుమార్తె కనుక సంఘకాల విశ్వాసుల ఆధిక్యత ఎంతో గొప్పది.

గొర్రెపిల్ల వివాహము తరువాత ప్రభువు భూమి మీదకు వచ్చి క్రీస్తు విరోధిని, అబద్ధ ప్రవక్తను అగ్నిగుండములో వేయును. ఇది రెండవ రాకడలోని రెండవ భాగము.

**5. పాతనిబంధన భక్తుల పునరుత్థానము, వారి బహుమానములు:-** మత్త 19:28 యేసు వారితో ఇట్లనెను. (ప్రపంచ పునర్జననమందు మనుష్యకుమారుడు తన మహిమగల సింహాసనములమీద ఆసీనుడైయుండునప్పుడు నన్ను వెంబడించిన మీరును పండ్రెండు సింహాసనములమీద ఆసీనులై ఇశ్రాయేలు పండ్రెండు గోత్రములవారికి తీర్పు తీర్చుదురు.

ప్రక. 11:18 జనములు కోపగించి నందున నీకు కోపము వచ్చెను. మృతులు తీర్పుపొందుటకును, **నీ దాసులగు ప్రవక్తలకును పరిశుద్ధులకును,** నీ నామమునకు భయపడు వారికిని తగినఫలమునిచ్చుటకును (పాతనిబంధన భక్తులకు), సమయమువచ్చి యున్నదని చెప్పిరి. దాని 12:1-4ఆ కాలమందు నీ జనుల పక్షమున నిలుచునట్టి మహా అధిపతియగు మిఖాయేలు వచ్చును. అప్పుడు నీ **జనులు** రాజ్యముగా కూడినకాలము మొదలుకొని యీ కాలము వరకు ఎన్నటికిని కలుగనంత ఆపద కలుగును; అయితే **నీ జనులలో** గ్రంథమునందు దాఖలైనవారెవరో వారు తప్పించుకొందరు (మూడవ ఆకాశమగు పరదైసులో నున్నందున). మరియు సమాధులలో నిద్రించు అనేకులు మేలుకొనెదరు. కొందరు నిత్యజీవము అనుభవించుటకును మేల్కొనెదరు. యోబు 19:25-27లో సజీవుడైన నా విమోచకుని భూమి మీద చూతును అంటున్నాడు. పై వచనము బట్టి పాత నిబంధన కాల భక్తుల పునరుత్థానము, తీర్పు, బహుమానములు పొందుట శ్రమలకాలము ముగించి గొర్రెపిల్ల వివాహము జరిగిన తరువాత ప్రభువు భూమిమీదకు వచ్చినప్పుడు జరుగును.

కొందరు నిందపాలగుటకును నిత్యముగా హేయులగుటకును మేలుకొందురు. ప్రక 11:18లో గొప్పవారేమి కొద్దివారేమి భూమిని నశింపజేయువారిని నశింపజేయుటకును సమయము వచ్చియున్నదని చెప్పిరి. వేయి ఏండ్ల పాలన తరువాత ధవళ సింహాసన తీర్పులో ఇది జరుగును.

గమనిక:- మరొక అభిప్రాయ ప్రకారము పాతనిబంధనకాల భక్తులు కూడా సంఘకాల భక్తులతోనే అనగా మొదటి భాగములోనే పునరుత్థానులగుదురని తలంచుట కలదు.

**6. వేయి ఏండ్ల పాలన - శ్రమలకాల మృతుల పునరుత్థానము:-** ప్రక 20:4-10- అంతట సింహాసనములను చూచితిని; వాటిమీద ఆసీనులైయుండువారికి విమర్శ చేయుటకు అధికారము ఇయ్యబడెను. మరియు క్రూరమృగమునకైనను దాని ప్రతిమకైనను నమస్కారము చేయక, యేసు విషయమై తామిచ్చిన సాక్ష్యము నిమిత్తము శిరచ్ఛేదనము చేయబడినవారు

బ్రతికినవారై, వేయి సంవత్సరములు క్రీస్తుతో రాజ్యము చేసిరి. వెయ్యి సంవత్సరాలు గడచువరకు కడమ మృతులు బ్రదుక లేదు; ఇదియే మొదటి పునరుత్థానము. ఈ మొదటి పునరుత్థానములో పాలుగలవారు ధన్యులును పరిశుద్ధులునై యుందురు. వీరు దేవునికిని క్రీస్తుకును యాజకులై క్రీస్తుతోకూడ వెయ్యి సంవత్సరములు రాజ్యము చేయుదురు.

**7. అపవాది, పాపులు అగ్ని గుండములో వేయబడుట:-** వెయ్యి సంవత్సరముల తరువాత కీర్త 18:44 ప్రకారము దేవుని పిల్లలెవరో అపవాది పిల్లలెవరో తేటపడు నిమిత్తము సాతాను తానున్న చెరలో నుండి విడిపింపబడును. భూమి నలుదిశలోనుండి గోగు మాగోగు అనువారిని మోసపరచి యుద్ధమునకు సమకూర్చగా పరలోకములో నుండి అగ్ని దిగివచ్చి వారందరిని దహించెను. వారిని మోసపరచిన అపవాది అగ్ని గంధకములుగల గుండములో పడవేయబడును. 20:11-15వ.లో మృతులైన పాపులందరు తీర్పు తీర్చబడి అగ్ని గుండములో వేయబడుదురు.

**8. నూతన ఆకాశము, నూతన భూమి, నూతన యెరూషలేము:-** క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని చూచితిని. మొదటి ఆకాశమును మొదటి భూమియు గతించిపోయెను. సముద్రమును ఇకను లేదు. మరియు నేను నూతనమైన యెరూషలేము అను ఆ పరిశుద్ధ పట్టణము తన భర్తకొరకు అలంకరింపబడిన పెండ్లికుమార్తెవలె సిద్ధపడి పరలోకమందున్న దేవుని యొద్దనుండి దిగి వచ్చుట చూచితిని (21:1).

**9. నిత్యకాలములో దేవుడు సర్వములో సర్వమగుట:-** ప్రక 22:1 మరియు స్పటికమువలె మెరయునట్టి జీవజలముల నది దేవుని యొక్కయు గొర్రెపిల్ల యొక్కయు సింహాసనము నొద్దనుండి ప్రవహించుట చూచితిని (తండ్రి, కుమారుడు ఇద్దరు ఒకే సింహాసనము పై నుండుట).

**10. నిత్య కాలములో కుమారుడు తనకు సమస్తమును లోపరచిన దేవునికి తానే లోబడును:-** 1 కొరి 15:23-28. ప్రతివాడును తన తన వరుసలోనే బ్రదికింపబడును; ప్రథమ ఫలము క్రీస్తు; తరువాత క్రీస్తు వచ్చినప్పుడు ఆయనవారు బ్రదికింపబడుదురు. అటుతరువాత ఆయన సమస్తమైన ఆధిపత్యమును, సమస్తమైన అధికారమును, బలమును కొట్టివేసి (సాతాను క్రీస్తు విరోధి, అబద్ధ ప్రవక్త) తన తండ్రియైన దేవునికి రాజ్యము అప్పగించును; అప్పుడు అంతము వచ్చును. ఎందుకనగా తన శత్రువుల నందరిని తన పాదముల క్రింద ఉంచువరకు ఆయన రాజ్యపరిపాలన చేయుచుండవలెను. కడపట నశింపజేయబడు శత్రువు మరణము. (ప్రక 21:4. మరణము ఇక ఉండదు). దేవుడు సమస్తమును క్రీస్తు పాదము క్రింద లోపరచి యుంచెను. మరియు సమస్తమును ఆయనకు లోపరచబడినప్పుడు దేవుడు సర్వములో సర్వమగు నిమిత్తము కుమారుడు తనకు సమస్తమును లోపరచిన దేవునికి తానే లోబడును.

# 1.వ. అధ్యాయము (3+4+5+4+4=20వ).

అంశము:- యేసు ప్రభువు మహిమగల ప్రత్యక్షత

**1-3వ. గ్రంథ అవసరత:-** 1వ. యేసుక్రీస్తు తన దాసులకు కనుపరచుటకు దేవుడు యోహానుకు అనుగ్రహించిన ప్రత్యక్షత. గతకాలములో మర్మముగా నున్న సంగతుల తెర తొలగించుట ద్వారా యోహానుకు కనపరచాడని చూచితిమి.

2వ. సాక్ష్యమిచ్చు విధమును గూర్చిన వివరము:- అతడు 1) దేవుని వాక్యమును గూర్చి, 2) యేసుక్రీస్తును గూర్చి, 3) తాను చూచినంత మట్టుకు సాక్ష్యమిచ్చెను. మనము సాక్ష్యమిచ్చు విధమును ఈలాగే ఉండవలెనని నేర్చుకొందము.

3వ. గ్రంథ ఆశీర్వాదము:- ఈ ప్రవచన వాక్యములు చదువువాడును, రెండవదిగా వినువాడును, మూడవదిగా సంగతులను గైకొనువారును ధన్యులు. ఇది మూడంతల ధన్యత.

**4-7వ. శుభములు:-** క్రీస్తు ప్రభువును గూర్చియు, ఆయన పరిచర్యలను గూర్చియు యోహాను చిన్న ఆసియాలో నున్న ఏడు సంఘములకు వ్రాసాడు. యోహాను చిన్న ఆసియాలో నున్న ఏడు సంఘములను చూచినవాడు, ఎరిగినవాడు.

4-5వ. యేసు ఎవరు? 1) వర్తమాన భూత భవిష్యత్కాలములలో ఉన్నవాడు, 2) సింహాసనము ఎదుట నున్న యేడు ఆత్మలను కలిగినవాడు, 3) నమ్మకమైన సాక్షి, 4) మృతులలోనుండి ఆది సంభూతుడుగా లేచినవాడు, 5) భూపతులకు అధిపతి, 6) కృప కలుగచేయువాడు. 7) సమాధానము కలుగచేయువాడు.

6వ. యేసు ఏమి చేశాడు? 1) ప్రేమించాడు (ఎఫె 1:6). 2) ప్రాణమిచ్చాడు (రక్తము కార్చాడు). 3) పాపము నుండి కడిగి పవిత్రపరచాడు (పాప క్షమాపణ చేశాడు). 4) పాపపు శిక్ష నుండి విడిపించాడు (రక్షించాడు). 5) పనివారలుగా చేసాడు (రాజులు, యాజకులు).

7వ. యేసు ఏ రీతిగా వచ్చును? 1) మేఘారూఢుడై వచ్చుచున్నాడు. 2) భూమిమీదకు వచ్చినప్పుడు ప్రతి నేత్రము ఆయనను చూచును, 3) ఆయనను పొడిచినవారైన యూదులు చూచెదరు, 4) భూజనులు అందరు ఆయనను చూచి రొమ్ము కొట్టుకొందురు.

**8-12. ప్రభువు యొక్క దర్శనము:-** మీ సహోదరుడను, యేసును బట్టి కలుగు 1) శ్రమలోను, 2) రాజ్యములోను, 3) సహనములోను పాలివాడనైన యోహానను నేను ఎ) దేవుని వాక్యము బోధించినందుకు, బి) యేసును గూర్చి సాక్ష్య మిచ్చినందుకు, పత్మాసు ద్వీపమున పరవాసినైతిని. దేవుని వాక్యము బోధించువారు యేసును గూర్చి సాక్ష్యమిచ్చు వారు శ్రమలు పొందుటకు సిద్ధముగా వుండాలని నేర్చుకొందము గాక. 8వ.- ప్రభువు సెలవిచ్చుచున్న యోహాను. 9వ.- పత్మాసు ద్వీపమున పరవాసియైన యోహాను. 10వ.-

ప్రభువు దినమందు ఆత్మవశుడైన యోహాను. 11వ.- ప్రభువు స్వరము వినిన యోహాను. 12వ.- ప్రభువు తట్టు తిరిగిన యోహాను 13వ.- ప్రభువును చూచిన యోహాను.

**11-12వ. పుస్తకము వ్రాయమని ఆజ్ఞ:-** నీవు చూచుచున్నది పుస్తకములో వ్రాసి, ఎఫెసు, స్ముర్న, పెర్గము, తుయతైర, సార్దీస్, ఫిలదెల్ఫియ, లవొదికయ అను ఏడు సంఘములకు పంపుమని చెప్పుట నా వెనుక వింటిని.

**13-16వ. ప్రభువు యొక్క మహిమ:-** 13వ. సంఘముల మధ్య సంచరించుచున్న క్రీస్తు. ఆయన మహిమగల రూపము నుండి మనము పాఠములను నేర్చుకొందుము గాక. ఆయన తన పాదములమట్టునకు దిగుచున్న వస్త్రము ధరించుకొనియున్నాడు. వస్త్రము క్రియలను సూచించును - మనలో కూడా సంపూర్తిగా క్రియలే కనిపించాలి.

1) రొమ్ము - రొమ్మునకు బంగారుదట్టి కట్టుకొని యుండెను. రొమ్మునకున్న బంగారుదట్టి, దైవత్వమును సూచించును - మనము దైవత్వముచే కట్టబడి, నింపబడియుండాలి.

2) తల - ఆయన తలయు తలవెంద్రుకలును తెల్లని ఉన్నిని పోలినవై హిమమంత ధవళముగా ఉండెను. సామె 16:31 ప్రకారము నెరసిన వెంద్రుకలు సొగసైన కిరీటము. అవి నీతిప్రవర్తన గలవానికి కలిగియుండును. తల వెంట్రుకలు నెరయుట వృద్ధాప్యమును అనగా నిత్యత్వమును సూచించును. తెలుపు పవిత్రతను, నీతిని సూచించును - కనుక మన తలలో అనగా మన ఆలోచనలు పవిత్రముగాను, నీతితో కూడినవిగాను వుండాలి.

3) నేత్రములు - ఆయన నేత్రములు అగ్నిజ్వాలవలె ఉండెను, అగ్ని కల్మషమంతటిని కాల్చి వేయును - కనుక చూపులు అగ్నిజ్వాలలచే నిండియుండుట అనగా మన చూపులు అగ్నిచే పుటము వేయబడి కల్మషమేమియు లేక సంపూర్తిగా పవిత్రముగా వుండాలి.

4) పాదములు - ఆయన పాదములు కొలిమిలో పుటము వేయబడి మెరయుచున్న అపరంజితో సమానమై యుండెను. పాదములు ఆయన నడకను సూచించును - ఆలాగే మన నడక కొలిమిలో పుటము వేయబడినట్లు సంపూర్తిగా పవిత్రముగా వుండాలి.

5) కంఠము - ఆయన కంఠస్వరము విస్తార జలప్రవాహముల ధ్వనివలె ఉండెను - యెహె 1:24 కెరూబుల రెక్కల చప్పుడు వింటిని; అది విస్తారమైన ఉదకముల ఘోషవలెను సర్వశక్తుడగు దేవుని స్వరమువలెను దండువారు చేయు ధ్వనివలె ఉండెను - కంఠ స్వరము జల ప్రవాహధ్వని, మన వాక్య ప్రకటన విధానమును సూచించును.

6) కుడిచేయి - ఆయన తన కుడిచేత ఏడు నక్షత్రములు పట్టుకొని యుండెను. నక్షత్రములు సహోదరులను సూచించును. ప్రభువు చేతిలో సహోదరులు వున్నారు. కనుక మనము యోహాను 10:28-29 ప్రకారము తండ్రియైన దేవుని చేతిలోని, యేసు ప్రభువు చేతిలోను భద్రముగా నున్నామని నేర్చుకొందము.

7) నోరు - ఆయన నోటినుండి రెండంచులుగల వాడియైన ఖడ్గమొకటి బయలు వెడలుచుండెను - హెబ్రీ 4:12 ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులు గల యెటువంటి ఖడ్గముకంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్ళను మూలుగును విభజించునంతమట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది. కీర్తన 149:9వ. కూడా చదవండి. - కనుక మనము నోరు తెరచినప్పుడు విస్తార జల ప్రవాహ ధ్వనివలె వాక్యమే వినిపించాలి. వాక్యము ఖడ్గముకంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్లను మూలుగలను విభజించునంతమట్టుకు దూరుచు, విను వారికిని, బోధించు వారికిని హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచూ దిద్దునదైయుండాలి.

8) ముఖము- ఆయన ముఖము మహాతేజస్సుతో ప్రకాశించుచున్న సూర్యునివలె ఉండెను. మత్త 17:2లో ఆయన ముఖము సూర్యునివలె ప్రకాశించెను. ఇది ఆయన పరిపూర్ణతను సూచించును. - అలాగే మనమును పరిపూర్ణత కలిగి నీతిమంతులుగా నుండాలి.

**17-20వ. ప్రకటన వ్రాయమని యోహానుకు ప్రభువు ఆజ్ఞ:-** 17-18వ. ప్రభువు 1) మొదటివాడు, 2) కడపటివాడు, 3) జీవించువాడు, 4) మృతుడైనవాడు, 5) యుగయుగములు సజీవుడైయున్నవాడు, 6) మరణము యొక్కయు, పాతాళలోకము యొక్కయు తాళపుచెవులు తన స్వాధీనములో ఉన్నవాడు.

19-20వ. నీవు చూచినవాటిని, ఉన్నవాటిని, వీటివెంట కలుగబోవువాటి సంగతియు వ్రాయుమని చెప్పగా చూచిన వాటిని (1అ), ఉన్నవాటిని (2-3అ), వీటివెంట కలుగబోవువాటి సంగతులను (4-22అ) వ్రాసాడు.

## ఏడు సంఘములు - వాటి సంపూర్ణ కాలచరిత్ర

సంఘము అనే పదము గ్రీకు భాషలో ఎక్లీసియా ఎక్ మరియు క్లేసియా అంటే బయటకు పిలువబడిన అని అర్థము. అపొ 2:40 మీరు మూర్ఖులగు ఈ తరమువారికి వేరై రక్షణపొందుడని వారిని హెచ్చరించెను. 2 కొరి 6:14-17 మీరు అవిశ్వాసులతో జోడుగా ఉండకుడి. నీతికి దుర్నీతితో ఏమి సాంగత్యము? వెలుగునకు చీకటితో ఏమిపొత్తు కావున మీరు వారి మధ్యనుండి బయలువెడలి ప్రత్యేకముగా ఉండుడని ప్రభువు చెప్పుచున్నాడు.

క్రీ.శ. 30లో రక్షించబడినవారు, బాప్తిస్మము పొంది సంఘముగా చేర్చబడిరి. అవిశ్వాసులతో జోడుగా ఉండక, బయలువెడలి ప్రత్యేకముగా ఉండిరి. అపొ 2:42వ. ప్రకారము వీరు అపొస్తలుల బోధయందును సహవాసమందును, రొట్టె విరుచుటయందును ప్రార్థన చేయుట యందును ఎడతెగక యుండిరి. సంఘములు స్థిరపడి ప్రపంచమంతట వ్యాపించినవి. పౌలు పరిచర్య ద్వారా, వ్రాతల ద్వారా సంఘ సత్యములు నేర్పించబడి

సంఘములు మొదటి శతాబ్ద కాలములో వర్ధిల్లాయి. రాను రాను అవి ఆత్మీయతను కోల్పోయినవి. వివరాలు చూద్దాం. మొదటి మూడు అధ్యాయములలో ఏడు సంఘముల సంగతులు చెప్పబడినవి. మొదటి అధ్యాయములో ప్రభువు మహిమ, చూపబడి సంఘముల పేర్లు చెప్పబడ్డాయి. రెండవ అధ్యాయములో 1. ఎఫెసు సంఘము. 2. స్ముర్న సంఘము. 3. పెర్గము సంఘము. 4. తుయతైర సంఘముల వివరాలు మూడవ అధ్యాయములో 4. సార్దీస్ సంఘము 6. ఫిలదెల్ఫియ సంఘము. 7. లవొదికైయ సంఘముల వివరములు చెప్పబడ్డాయి.

ప్రక 1:19 కాగా నీవు చూచినవాటిని, ఉన్నవాటిని, వీటివెంట కలుగబోవు వాటిని... గూర్చి వ్రాయుము అన్నందున ఈ ఏడు సంఘముల గుణములు కల సంఘములు ఆ దినములలోను ఉన్నవి అలాగే ఏ కాలమందైనను ఉండగలవు అని అర్థము చేసికొనుచున్నాము. ఈ ఏడు సంఘములు సంఘ కాలమంతటిలో వున్న సంఘములను కూడా సూచించును. అనగా సంఘము ప్రారంభించబడిన మొదటి శతాబ్ద కాలము నుండి ఇప్పటి వరకు వున్న సంఘములన్నిటి స్థితిని కూడా సూచించును. సంఘ చరిత్ర కాలమంతటిని క్రీస్తు శకము ప్రారంభము నుండి ఇప్పటి కాలము వరకు ఈ క్రింది విధముగా విభజించవచ్చును.

**ప్రాచీన యుగము – రోమా రాజ్య కాలము.**

1. ఎఫెసు సంఘము – క్రీ.శ 70–170. 2. స్ముర్న సంఘము – క్రీ.శ 170–312. 3. పెర్గము సంఘము – క్రీ.శ. 312–606.

**మధ్య యుగము – పోపుల పరిపాలన కాలము**

4. తయతైర సంఘము – క్రీ.శ. 606–1520

**నవీన యుగము – పోపుల పరిపాలన కాలము.**

5. సార్దీస్ సంఘము – క్రీ.శ. 1520–1750.

6. ఫిలిదెల్ఫియా సంఘము – క్రీ.శ. 1750–1900.

7. లవొదికయ సంఘము – క్రీ.శ 1900– అంతము వరకు.

## 2.వ. అధ్యాయము (7+4+7+11=29వ).

**అంశము:- నాలుగు సంఘాలకు వర్తమానములు.**

**2:1-7వ. ఎఫెసు సంఘమునకు వర్తమానము (క్రీ.శ 70–170):-**

ఎఫెసు అను పేరుకు సంపూర్ణ ఉద్దేశ్యము కలది/కోరతగినది అని అర్థము. ప్రస్తుతము ఆ పట్టణము పేరు సలూక్. సంఘ చరిత్రలో ఈ సంఘ కాలమును క్రీ.శ. 70–170గా

చూడగలము. సంఘము ప్రారంభములో బాగుగా నుండెను. అనేక హింసల మధ్య వర్ధిల్లెను. 1) నీవు క్రియలు చేయువాడవు. 2) నీవు కష్టపడువాడవు. 3) నీవు సహనము కలిగి ఉన్నావు. 4) నీవు దుష్టులను సహింపలేవు. 5. అపొస్తలులను పరీక్షించి వారు అబద్ధికులని నీవు కనుగొంటివి అని మెప్పులు పొందెను. కాని అపొ 20:28వ. (దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులనుగా ఉంచెనో ఆ యావత్తు మందను గూర్చియు, మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి. నేను వెళ్ళిపోయిన తరువాత క్రూరమైన తోడేళ్లు మీలో ప్రవేశించునని నాకు తెలియును; వారు మందను కనికరింపరు. మరియు శిష్యులను తమవెంట ఈడ్చుకొని పోవలెనని వంకర మాటలు పలుకు మనుష్యులు మీలోనే బయలుదేరుదురు.)లో చెప్పడినట్లు వంకర మాటలు పలుకు వారు ప్రవేశించి శిష్యులను తప్పు దారి పట్టించిరి. అదియే నికోలాయితుల క్రియలుగా చెప్పబడుచున్నవి. Nikolaitanes అనగా rulers of the laity నీకో/ లేయిటి అనగా సంఘములో అభిషేకించబడినవారు గొప్ప అని మిగిలినవారు సామాన్యులని అభిషేకించబడినవారు మిగిలినవారిని పాలించువారని మొదలగు బేధములు కలిగించుట.

కనుక కాపరులు / అధ్యక్షులు / పెద్దలని అనబడినవారు సామాన్య సహోదరుల కంటే గొప్పవారమని ప్రత్యేక యాజక స్థానములను కలిగి ఉండుటను అలవరచుకొనిరి. క్రమేపి కొందరు ప్రఖ్యాతిగల కాపరులు తమ ప్రాంతములోని సంఘములను వశపరచుకొని తాము ఆ ప్రాంతమునకు అధికారులను బిషప్పులను పేరులతో పిలువబడిరి. ఇది సరికాదని ఎఫెసు సంఘము ద్వేషించుచుండెను. మొదట నీకుండిన ప్రేమను నీవు వదలితివని నేను నీమీద తప్పు ఒకటి మోపాలి అన్నాడు. అదియే నికోలాయితుల క్రియలు సంఘములో ప్రవేశించుట. నీవు ఏ స్థితిలో నుండి పడితివో అది జ్ఞాపకము చేసికొని మారుమనస్సు పొంది ఆ మొదటి క్రియలను చేయుము. అట్లు చేసి నీవు మారుమనస్సు పొందితేనే సరి; లేనియెడల నేను నీ యొద్దకు వచ్చి నీ దీపస్తంభమును దానిచోటునుండి తీసివేతును అన్నాడు. ప్రస్తుతము ఎఫెసులో సంఘము లేనందున వారు ఈ హెచ్చరిక ప్రకారము మారుమనస్సు పొందలేదని తలంచవచ్చును.

ఎ. మెప్పులు:- 1. నీవు క్రియలు చేయువాడవు. 2) నీవు కష్టపడువాడవు. 3) నీవు సహనము కలిగివున్నావు. 4) నీవు దుష్టులను సహింపలేవు. 5) అపొస్తలులను పరీక్షించి వారు అబద్ధికులని నీవు కనుగొంటివి. 6) నీవు (భారము) భరించి అలయలేదు. 7) నీవు నికొలాయితుల క్రియలు ద్వేషించుచున్నావు; నేనును ద్వేషించుచున్నాను.

బి. తప్పు:- 1) మొదటి ప్రేమను వదలితివని నేను నీ మీద తప్పు ఒకటి మోపాలి.

సి. పురికొలుపు:- 1) నీవు ఏ స్థితిలోనుండి పడితివో అది జ్ఞాపకము చేసికొని మారుమనస్సు

పొంది ఆ మొదటి క్రియలను చేయుము. డి. హెచ్చరిక:- అట్లు చేసి నీవు మారుమనస్సు పొందితివే సరి, లేనియెడల నేను నీ యొద్దకు వచ్చి నీ దీపస్తంభమును దాని చోటనుండి తీసివేతును. ఇ. పిలుపు: చెవిగలవాడు ఆత్మ సంఘములతో చెప్పుచున్న మాట వినునుగాక. ఎఫ్. ఫలము:- జయించువానికి పరదైసులో ఉన్న జీవవృక్షఫలములు భుజింపనిత్తును.

**2:-8-11వ. స్ముర్న సంఘమునకు వర్తమానము (క్రీ.శ. 170-312):-**

స్ముర్న అను పేరుకు శ్రమల వాసన లేదా భోళము అని అర్థము. ప్రస్తుతము ఆ పట్టణము పేరు ఇజ్మీర్. సంఘ చరిత్రలో ఈ సంఘ కాలమును క్రీ.శ. 170-312గా చూడగలము. ఈ కాలములో ప్రపంచమంతటిని పాలించు రోమా చక్రవర్తులందరూ క్రైస్తవులను హింసించారు. కొందరిని చెరసాలలో పెట్టారు. మరి కొందరిని చిత్రహింసపెట్టి, చంపారు. శ్రమ, దరిద్రత, చెరసాల, పది దినముల శ్రమ కలుగును అని చెప్పిన స్ముర్న సంఘ పదిరోజుల శ్రమను ఈ కాలమంతటిలోని శ్రమగాను లేదా అప్పుడు పాలించిన పది మంది రాజుల కాలములో జరిగిన శ్రమలతోను పోల్చవచ్చును. వారి పేరులు 1) కమోడోస్ 2) సెప్తిమస్ 3) మాక్షిమినస్ 4) డేసియస్ 5) గాలాస్ 6) వాలేరియన్ 7) క్లాడియస్ 8) అరెలియన్ 9) డయోక్లేషియన్ 10) కాన్‌స్టాన్‌టైన్.

ఈ కాలములో విశ్వాసులు దరిద్రులుగా ఉండి భూమిలో పది అడుగుల లోతు గుహలను ఏర్పరచుకొని దాగుకొనునట్లుగా ప్రభువును ఆరాధించటానికి వాడుకున్నట్లుగా చూడగలము. ఈ కాలములో క్రైస్తవులు రోమా రాజ్య జనాభాలో సగమగునంతగా విస్తరించారు. సంఘము స్వయం ప్రతిపత్తి కలిగి కాపరులచే పాలించబడినది. కనుక ఎటువంటి లోపము లేకుండా మరణము వరకు నమ్మకముగా ఉండుము అను హెచ్చరికతో జీవించుచుండిరి. అందుకే ఈ సంఘము నేటివరకు కొనసాగుచున్నది. పేరు మారినను సంఘము యొక్క ఆత్మీయతలో మార్పు లేదు.

ఎ. మెప్పులు:- 1) శ్రమపడువాడు, 2) దరిద్రతను సహించువాడు, 3) సాతాను సమాజపు వారివలన దూషణ సహించువాడు, 4) శోధన సహించుట, 5) చెరసాలలో వేయబడుటను అంగీకరించినవాడు.

బి. తప్పు:- లేవు. సి. పురికొలుపు:- 1) పొందబోవు శ్రమలకు (భోళము, చేదు, ఖరీదైనది) భయపడకుము. డి. హెచ్చరిక:- మరణమువరకు నమ్మకముగా ఉండుము.

ఇ. పిలుపు:- చెవిగలవాడు ఆత్మసంఘములతో చెప్పుచున్న మాట వినునుగాక.

ఎఫ్: ఫలము:- జీవకిరీటమిచ్చుట, రెండవ మరణము వలన ఏ హానియు చెందకుండుట.

**2:12-18వ. పెర్గము సంఘమునకు వర్తమానము (క్రీ.శ. 313-606):-**

పెర్గము అను పేరుకు లోకంతో కలయిక/రాజరిక ప్రవేశము అని అర్థము. ప్రస్తుతము ఆ పట్టణము పేరు బర్గమ. సంఘ చరిత్రలో ఈ సంఘ కాలమును క్రీ.శ. 312-606గా చూడగలము. క్రీ.శ. 310లో రోమును పాలించిన రాజులు ఒకరిని ఒకరు చంపుకొనుట

మరియు యుద్ధముల వలన రాజ్య స్థిరత లేకపోయినది. కాన్‌స్తన్‌టైన్ చక్రవర్తి యుద్ధమునకు వెళ్ళుచు రోమా పట్టణమునకు వెలుపట దర్శనములో సిలువపై జయము అను మాటను చూచి సిలువ ధ్వజము క్రింద యుద్ధము చేసి జయమును పొందాడు. కాన్‌స్తన్‌టైన్ క్రైస్తవుడై సంఘములోనికి ప్రవేశించి సంఘ చరిత్రలో పెద్ద మార్పులు తెచ్చాడు. బానిసలకు కూడా ఆదివారము సెలవు దినముగా చేసాడు. క్రైస్తవులకు స్వతంత్రత లభించినది, రాజ్యములో ఉన్నత పదవులు లభించాయి. మందిరాలు కట్టుటకు ప్రోత్సాహములు, బాప్తిస్మములు తీసుకొన్నవారికి వస్త్రములు, బంగారు నాణెములు ఇవ్వబడ్డాయి. అందుచేత రక్షించబడక పోయినను అనేకులు నామకార్థులు సంఘములో ప్రవేశించారు. తరువాత వచ్చిన రాజులు క్రైస్తవ మతమును రోమా సామ్రాజ్య మతముగా చేసి సామ్రాజ్యములోని వారందరూ క్రైస్తవులు కావాలని శాసించారు. లోకము సంఘములో ప్రవేశించినట్లయినది. ఇది సంఘానికి పెద్ద సమస్య. ఆరాధన క్రమములో అన్య ఆచారాలు ప్రవేశించి సామన్యమైన ఆరాధనా క్రమము అతి పెద్ద ఆరాధన క్రమముగా మారినది. లోకము/ సాతాను సింహాసనము సంఘములో నున్నదను భావమిదియే. క్రమముగా రాజుగారి చిత్రములు సంఘ గోడలమీద చిత్రీకరించుట, పూజించుట జరిగినది. ఇది విగ్రహార్పితములు తినుట. నిజదేవుని పూజించక రాజుగారి చిత్రపటములను పూజించుట జారత్వము చేయుటగా చెప్పబడినది. క్రమేపి కొందరు ప్రఖ్యాతిగల కాపరులు తమ ప్రాంతములోని సంఘములను వశపరచుకొని తాము ఆ ప్రాంతమునకు అధికారులమని బిషప్పులను పేరులతో పిలువబడిరి.

ఇదియే నికోలాయితుల బోధను అనుసరించుట. నికో / లేయిటే అనగా సంఘములలో ఒకరిపై మరొకరి అధికారము చెలాయించుట. ఇది సరికాదని ఎఫెసు సంఘము ద్వేషించినను పెర్గము సంఘము అనుసరించు చుండెను. అందులకే నీవు ఏ స్థితిలో నుండి పడితివో అది జ్ఞాపకము చేసికొని నా మాట విని మారుమనస్సు పొంది ఆ మొదటి క్రియలను చేయుము, లేనియెడల నీ యొద్దకు వచ్చి యుద్ధము చేసెదను అంటున్నాడు.

మెప్పులు:-

1) సాతాను సింహాసనమున్న స్థలములో కాపురముండుట. 2) హతసాక్షియైన అంతిప. 3) విశ్వాసమును వదలకుండుట. 4) దేవుని నామమును వదలకుండుట.

బి. తప్పు:- 1) విగ్రహార్పితములు తినుట, జారత్వము చేయుట, బిలాము బోధను అనుసరించుట.

సి) పురికొలుపు:- 1) నీవు ఏ స్థితిలో నుండి పడితివో అది జ్ఞాపకము చేసికొని మారుమనస్సు పొంది ఆ మొదటి క్రియలను చేయుము.

డి. హెచ్చరిక:- యుద్ధము చేసెదను. మారుమనస్సు పొందుము. నా మాట వినుము.

ఇ. పిలుపు:- చెవిగలవాడు ఆత్మ సంఘములతో చెప్పుచున్న మాట వినునుగాక.

ఎఫ్. ఫలము:- మన్నాను భుజించుట, తెల్లరాతి నిచ్చుట, రాతి మీద చెక్కబడిన క్రొత్త పేరునిచ్చుట.

**2:19-29వ. తుయతైర సంఘమునకు వర్తమానము (క్రీ.శ. 606-1520):-**

తయుతైర అను పేరుకు లోకంతో ఐక్యం అని అర్థము. ప్రస్తుతము ఆ పట్టణము పేరు అకేసార్. సంఘ చరిత్రలో ఈ సంఘ కాలమును క్రీ.శ. 606-1520గా చూడగలము. ఈ సంఘము 1) క్రియలు, 2) విశ్వాసము 3) ప్రేమ 4) సహనము కలిగియున్నదని చెప్పబడినది. కాని ఈ కాలములో సంఘములలో కాపరులపై అధ్యక్షులు/బిషప్పులు అధికారులుగా నియమించబడిరి. క్రీ.శ. 590లో గ్రెగరీ తన మంచితనాన్నిబట్టి ఇటలీ మొదలు స్పెయిన్ వరకు మతాధికారాన్ని సంపాదించాడు. అందునుబట్టి గ్రేగరీని సార్వత్రిక బిషప్పు అని తదుపరి పోపు అని పిలిచారు. ఈ రీతిగా అధ్యక్షులపై పోపులు ఉన్నత అధికారులుగాను నియమించబడిరి. పోపులు రాజ్యకాంక్షతో రాజులపై పోరాడుచుండిరి. ఈ కాలములోనే మహమ్మద్ పుట్టి, పెరిగి విగ్రహారాధన సరియైనదికాదని మార్పు చేయగోరి తనను ఒక ప్రవక్తగా ప్రకటించుకొని కత్తి ద్వారా విగ్రహారాధనను నిర్మూలించ తలపెట్టాడు. దేశము వెంబడి దేశమును జయించి బలవంతముగా అందరిని మహమ్మదీయులుగా మార్చాడు. ఇతని అనుచరులు ఖలీఫాలనబడిరి. పోపులు, రాజులు రాజ్యకాంక్షతో మత సంబంధమైన ఆసక్తిని కోల్పోయి యుండిరి. క్రీ.శ. 774లో పోపు రాజుగా స్థిరపడ్డాడు. సంఘ చరిత్రలో ఈ కాలము చీకటి కాలముగా పిలువబడినది. పోపులు రాజ్యాధికారులై ధనార్జకు మతమును వాడిరి. పాపపరిహారపత్రాలు అమ్ముటద్వారా డబ్బు సంపాదనచేసారు. చనిపోయిన తమ బంధువులు పర్గేటరి అను స్థలములో ఉంటారని పోపు గారికి డబ్బిచ్చుట ద్వారా ఆయన ఆజ్ఞ మేరకు పరలోకానికి వెళ్ళగలరని బోధించి రాజ్యమునకు డబ్బు సంపాదించారు.

పోపులు క్రీస్తు స్థానమందున్న వారని (వికార్ ఆఫ్ క్రైస్ట్ / వికార్ ఆఫ్ గాడ్) ప్రకటించుకొన్నారు. పోపులు డబ్బు కోసరము క్రొత్త పదవులను సృష్టించడము, పదవులను డబ్బు కోసరము అమ్ముట, పదవుల కొరకు హత్యలు చేయుట జరుగుచుండెను. ఇది తప్పని చెప్పిన వందల కొలది సంస్కరణ కర్తలను చిత్రహింసల పాలు చేసి నిర్ధాక్షిణ్యముగా చంపారు. వారిలో క్రీ.శ. 1100-1550 వరకు 1) అల్బిగెసీస్, 2)వాల్డనేస్, 3) జాన్ విక్లిఫ్, 4) జాన్‌హస్, 5) విలియం టిండేల్, 6) సావల రోల, 7) మార్టిన్ లూథర్ అనువారున్నారు. ఈ మతోద్ధారకులు చంపబడినను వారు చేసిన బోధలు ప్రపంచమంతట ప్రాకాయి. ఈ పనిని ఎవరు ఆపలేకపోయిరి. పోపులు వ్యభిచరించడము, ఉపపత్నులను ఏర్పరచుకొనుట ఈ కాలములో సాధారణమైనది. దీనినే 20వ. లో తాను ప్రవక్తినని చెప్పుకొను యెజబెలను స్త్రీని ఉండనిచ్చుచున్నావు... అది జారత్వము చేయుటకు బోధించుటగా చెప్పబడినది. మారుమనస్సు పొందకుంటే శ్రమల పాలు చేసెదను అన్న హెచ్చరికను పోపులు లెక్క చేయలేదు. చివరకు కొద్దిమంది నన్స్‌లను కూడా చెరిపారు.

ఎ. మెప్పులు:- 1) క్రియలు 2) విశ్వాసము 3) ప్రేమ 4) సహనము కలిగియుండుట.

బి. తప్పు:- తాను ప్రవక్తినని చెప్పుకొను యెజబెలును వుండనిచ్చుట, అది జారత్వము

చేయుటకు బోధించుచు, విగ్రహార్పితములు తినుటకు మోసపరచుట జరుగుచున్నది.
సి. పురికొలుపు:- మీ పైని భారము పెట్టను.
డి. హెచ్చరిక:- మారుమనస్సు పొందకుంటే శ్రమలపాలు చేసెదను.
ఇ. పిలుపు:- చెవిగలవాడు ఆత్మ సంఘములతో చెప్పుచున్న మాట వినునుగాక.
ఎఫ్. ఫలము:- జనులను ఏలుట.

---

ఆదికాండము ------- ప్రకటన పోలికలు

1) మరణ ప్రవేశము. 4:8 --- మరణము లేదు. 21:4.
2) శాపము ప్రవేశించుట 3:15-18 --- శాపము లేదు. 22:5.
3) సాతాను ప్రవేశము. 3:1 --- సాతాను నాశనము. 20:10.
4) జీవవృక్షఫలము తినుభాగ్యము పోగొట్టుకొనుట. 3:22 --- జీవవృక్షఫలము తినుభాగ్యము సంపాదించుకొనుట 2:2.
5) నరహత్యలు, త్రాగుడు, తిరుగుబాటు అబద్ధముల ప్రవేశము. 4:8 --- అవి యేమియు లేవు 21:27.
6) పరదైసు నుండి త్రోసివేయబడుట 3:23--- పరదైసును పొందుట 22:4.

---

## 3.వ. అధ్యాయము (6+7+9+=22వ).

అంశము:- మూడు సంఘాలకు వర్తమానములు

**3:1-6వ. సార్డీస్ సంఘమునకు వర్తమానము (క్రీ.శ. 1-520-1750):-**

సార్డీస్ అను పేరుకు ఎర్రనిది అని అర్థము. ప్రస్తుతము ఆ పట్టణము పేరు సార్ట్. సంఘ చరిత్రలో ఈ సంఘ కాలమును క్రీ.శ. 1517-1750గా చూడగలము.

మార్టీన్ లూథర్ 1505లో గురువుగా తర్ఫీదు పొంది నిష్టగల క్రైస్తవ సన్యాసిగా అనేక ఖర్మకాండలను అభ్యాసము చేసి అలవాటుపడ్డాడు. గురువు కనుక లేఖనాలను బాగుగా అధ్యయనము చేసాడు. రోమా ప్రతికలోని 1:17వ. ప్రకారము నీతిమంతుడు విశ్వాసము ద్వారా జీవించును అన్న మాటను బట్టి క్రీస్తులో విశ్వాసముంచి రక్షించబడి పాపక్షమాపణ / రక్షణ నిశ్చయత పొందాడు. ఆ దినాలలో పోపులు రాజ్యధికారులై ధనార్జకు మతమును వాడి, పాపపరిహార పత్రాలు అమ్ముట ద్వారా డబ్బు సంపాదన చేసారు. ఇవియే 1-2వ.లో అసంపూర్ణమైన క్రియలు. చనిపోయిన తమ బంధువులు పర్గేటరి అను స్థలములో ఉంటారని పోపు గారికి డబ్బిచ్చుట ద్వారా ఆయన అజ్ఞ మేరకు పరలోకానికి వెళ్ళగలరని బోధించి రాజ్యమునకు డబ్బు సంపాదించారు. పోపులు వ్యభిచరించడము, ఉపపత్నులను ఏర్పరచుకొనుటను గమనించాడు. వీటన్నిటి ద్వారా లూథర్ మనస్తాపన చెందాడు. ఇవన్ని

సరియే అని నమ్మిన జర్మనీలోని అనేక ప్రజలను మార్టిన్ లూథర్ బైబిలు బోధల ద్వారా ప్రభావితము చేసాడు. సంఘములోని తప్పులను ఎత్తి చూపాడు.. అనేకులు విశ్వాస మార్గమును అవలంబించారు. లూథర్ పోపు గారి 95 తప్పులను ఖండిస్తూ ఒక ఉత్తరాన్ని తయారు చేసి గుడి వాకిళ్ళకు అంటించాడు. ఇదియే 2వ. లో చెప్పబడిన చావనున్న వాటిని బలపరచుము అన్న ఆజ్ఞ. క్రీ.శ. 1520లో ఈ చిన్న విషయము పెద్దదై దేశమంతా వ్యాపించినది. పోపు గారు ఆగ్రహించి తన తప్పును దిద్దుకొనని యెడల మార్టిన్ లూథర్‌కు శిక్ష విధించబడునని ఆగ్రహ పత్రము జారీ చేశాడు. మార్టిన్ లూథర్ దీనిని బహిరంగముగా కాల్చివేసాడు. అనేకులు లూథర్ బోధలకు ప్రభావితులై తాము కూడా సత్యమును బోధించుట ప్రారంభించారు. వస్త్రములు అపవిత్రపరచుకొనని కొందరు అని 4-5వ.లో అనబడినవారు వీరే. ఈ బోధలను అనుసరించిన వారిని కాథలిక్కులు ప్రొటెస్టంటులు అని పిలిచారు. ప్రొటేస్టంటుల సంఖ్యా బాగా పెరిగినది. వీరిని పోపుగారు హింసించి కొందరిని చంపిరి. ఈ రక్తపాతమే ఎర్రనిది అను అర్థమిచ్చు సార్డిస్. అలాగే 1546లో మార్టిన్ లూథర్ చంపబడ్డాడు. కాని ఆయన బోధలు ప్రపంచమంతా జర్మని, స్పెయిన్, నెదర్లాండ్స్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, స్కాట్లాండ్ మొదలగు దేశములలో ప్రాకి విశ్వాసులు అనేక గ్రూపులుగా అభివృద్ధి చెందగా ఎవరు దానిని ఆపలేకపోయారు.

ఎ. మెప్పులు:- వస్త్రములు అపవిత్రపరచుకొనని కొందరు ఉండుట.

బి. తప్పు:- అసంపూర్ణమైన క్రియలు - జీవించుచున్నావన్న పేరు మాత్రమున్నది, కాని మృతుడవే.

సి. పురికొలుపు:- చావనున్న వాటిని బలపరచుము.

డి. హెచ్చరిక:- జాగ్రత్తగా యుండుము. బలపరచుము. జ్ఞాపకము చేసికొనుము, గైకొనుము, మారుమనస్సు పొందుము.

ఇ. పిలుపు:- చెవిగలవాడు ఆత్మ సంఘములతో చెప్పుచున్న మాట వినుసుగాక.

ఎఫ్. ఫలము:- జయించువాడు తెల్లని వస్త్రము ధరించుకొనుట.

**3:7-13వ. ఫిలదెల్ఫియా సంఘమునకు వర్తమానము (క్రీ.శ. 1750-1900):-**

ఫిలదెల్ఫియా అను పేరుకు సహోదర ప్రేమ అని అర్థము. ప్రస్తుతము ఆ పట్టణము పేరు ఆలసహీర్. సంఘ చరిత్రలో ఈ సంఘ కాలమును క్రీ.శ. 1750-1900గా చూడగలము. 1546లో మార్టిన్ లూథర్ చంపబడ్డాడు. కాని అయన బోధలు ప్రపంచమంతా అనేక దేశములలో ప్రాకి రక్షించబడిన విశ్వాసులు అనేక గ్రూపులుగా అభివృద్ధి చెందగా ఎవరు దానిని ఆపలేకపోయారు అని చూచితిమిగదా. ప్రకటన 3:7-8వ.లో చెప్పబడినట్లు దావీదు తాళపుచెవి కలిగి, యెవడును వేయలేకుండ తీయువాడును, ఎవడును తీయలేకుండ వేయువాడునైన సత్య స్వరూపియగు పరిశుద్ధుడు చెప్పు సంగతులేవనగా నీ క్రియలను

నేనెరుగుదురు; నీకున్న శక్తి కొంచెమై యుండినను నీవు నా వాక్యమును గైకొని నా నామము ఎరుగననలేదు. ఇదిగో తలుపు నీయెదుట తీసియుంచియున్నాను అన్న మాట ప్రకారము కొంచెము శక్తితోనే మిషనరీలు ప్రేమతో ప్రపంచపు నలుమూలలకు వెళ్ళి సువార్త ప్రకటించిరి. సేవ బహుగా వ్యాపించెను. అనేకులు రక్షింపబడిరి. ఇవియే సహోదర ప్రేమ నిలిచి విస్తరించిన దినములు. సువార్తీకరణ బహుగా చేసిన వారిలో సహోదరుల సంఘములు (brotheren assemblies), రిఫార్మడ్ చర్చీలు, బాప్టిస్టులు, లూథరన్ వారు ప్రేసపటేరియన్ మొదలగువారు. ఇండియాలో సైతము అనేక సంఘాలు వెలువడ్డాయి. సువార్త సేవ విస్తరించి వ్యాపించినది.

ఎ. మెప్పులు:- ఓర్పు విషయమైన వాక్యమును గైకొని నా నామము ఎరుగననలేదు.

బి. తప్పు:- లేవు. సి. పురికొలుపు:- నేను నిన్ను ప్రేమించుచున్నాను. డి. 12వ. జయించు వానిని నా దేవుని ఆలయములో ఒక స్తంభముగా చేసెదను; అందులోనుండి వాడు ఇకమీదట ఎన్నటికిని వెలుపలికిపోడు. మరియు నా దేవుని పేరును, పరలోకములో నా దేవుని యొద్దనుండి దిగి వచ్చుచున్న నూతనమైన యెరూషలేమను నా దేవుని పట్టణపు పేరును, నా క్రొత్త పేరును వాని మీద వ్రాసెదను. ఇ. పిలుపు:- చెవిగలవాడు ఆత్మసంఘములతో చెప్పుచున్న మాట వినునుగాక. ఎఫ్. ఫలము:- నిన్ను కాపాడుదును, క్రొత్తపేరును వ్రాతును.

**3:14-22వ. లవొదికయ సంఘమునము వర్తమానము (క్రీ.శ. 1900- నేటి వరకు):-**

లవొదికయ అను పేరుకు నులివెచ్చనిది అని అర్థము. ప్రస్తుతము ఆ పట్టణము పేరు ఎస్కి హిస్సార్. సంఘ చరిత్రలో ఈ సంఘ కాలము క్రీ.శ. 1900- నేటి వరకుగా చూడగలము. క్రీ.శ. 1900 సంవత్సరముల నుండి విశ్వాసుల మధ్య ఆసక్తి అణగారి భక్తిహీనత నామకార్థ స్థితి ప్రబలినది. సంఘములలో కార్యక్రమములున్నవి, కాని బహు కొద్ది ఆత్మీయతయే కనబడుచున్నది. గాయకులు, బోధకులు ప్రభువుపై కాక డబ్బుపై ఆధారపడుట కలదు. సంఘాలలో డబ్బు ఉన్నది. ఆత్మీయ దరిద్రత వున్నను, సంఘములు గుర్తించుట లేదు. 3:17లో నీవు దౌర్భాగ్యుడవును దిక్కుమాలినవాడవును దరిద్రుడవును గ్రుడ్డివాడవును దిగంబరుడవునై యున్నావని యెరుగక నేను ధనవంతుడను, ధనవృద్ధి చేసియున్నాను, నాకేమియు కొదువలేదని చెప్పుకొనుచున్నావు అను వచన భావమిదియే. సంఘ సభ్యులు లౌకికులు, సినిమాలకు వెళ్ళువారు, చుట్ట బీడి సిగరెట్టులు కాల్చువారు, త్రాగుబోతులుగా నున్నారు. ఎవరైనా క్రొత్తవారు సంఘమునకు వచ్చిన కట్టడములను, ఆస్తిపాస్తులను చూచి అతిశయించుచున్నారే కాని ఆత్మీయ దౌర్భల్యమును పట్టించుకొనరు. సంఘాలలో నులివెచ్చని స్థితి. దరిద్రత, దౌర్భాగ్యత, దిగంబరత్వము, గ్రుడ్డితనము కలదు. 3:20లో ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపు తీసిన యెడల, నేను అతని యొద్దకు వచ్చి అతనితో నేనును, నాతో కూడ అతడును భోజనము చేయుదుము అని ప్రభువు చెప్పిన వచన భావమిదియే.

ఎ. మెప్పులు:- లేవు. బి. తప్పు:- అన్ని తప్పులే. మలివెచ్చని స్థితి, దరిద్రుడు, దౌర్భాగ్యుడు, దిగంబరుడు, గ్రుడ్డివాడు. సి. పురికొలుపు:- చల్లగానైనను, వెచ్చగానైనను ఉండుట, డి. హెచ్చరిక:- ఉమ్మివేయనుద్దేసించుచున్నాను. ఆసక్తి కలిగి మారుమనస్సు పొందుట, అగ్నిలో పుటము వేయబడిన బంగారము ప్రభువు వద్ద కొనాలి.

ఇ. పిలుపు:- చెవిగలవాడు ఆత్మసంఘములతో చెప్పుచున్న మాట వినునుగాక.

ఎఫ్. ఫలము:- నా సింహాసన మందు కూర్చుండనిచ్చెదను.

## ప్రకటన గ్రంథమందలి ఏడు ధన్యతలు

1) 1:3 సమయము సమీపించినది గనుక ఈ ప్రవచన వాక్యములు చదువువాడును, వాటిని విని యిందులో వ్రాయబడిన సంగతులను గైకొనువారును ధన్యులు.

2) 14:13 అంతట ఇప్పటినుండి ప్రభువునందు మృతినొందు మృతులు ధన్యులని వ్రాయుమని పరలోకమునుండి యొక స్వరము చెప్పగా వింటిని.

3) 16:16 ఇదిగో నేను దొంగవలె వచ్చుచున్నాను; తాను దిగంబరుడుగా సంచరించుచున్నందున జనులు తన దిసమొలను చూతురేమో అని మెలకువగా ఉండి తన వస్త్రము కాపాడుకొనువాడు ధన్యుడు.

4) 19:9 మరియు అతడు నాతో ఇలాగు చెప్పెను. గొఱ్ఱపిల్ల పెండ్లివిందుకు పిలువబడిన వారు ధన్యులని వ్రాయుము;

5) 20:6 ఈ మొదటి పునరుత్థానములో పాలుగలవారు ధన్యులును పరిశుద్ధులునైయుందురు. ఇట్టివారిమీద రెండవ మరణమునకు అధికారము లేదు; వీరు దేవునికిని క్రీస్తుకును యాజకులై క్రీస్తుతో కూడ వెయ్యి సంవత్సరములు రాజ్యము చేయుదురు.

6) 22:7 ఇదిగో నేను త్వరగా వచ్చుచున్నాను, ఈ గ్రంథములోని ప్రవచన వాక్యములను గైకొనువాడు ధన్యుడు.

7) 22:14 జీవ వృక్షమునకు హక్కుగలవారై, గుమ్మములగుండ ఆ పట్టణము లోనికి ప్రవేశించునట్లు తమ వస్త్రములను ఉదుకుకొనువారు ధన్యులు.

### సంఘముల సమన్వయము - మంచితనము% - లోపములు - పురికొలుపు

1. ఎఫెసు - 80% - మొదటి ప్రేమను కోల్పోవుట - అభివృద్ధికి అవకాశమున్నది.
2. స్ముర్న - 100% - శ్రమలను సహించినది - నమ్మకమైన సంఘము.
3. పెర్గము - 60% - లోకముచే నిండినది - దేవుని సంతోషపరచాలి.
4. తుయతైర - 80% - ఆత్మీయ అపనమ్మకత్వము - బహుగా ఓడిపోయినది.
5. సార్దీస్ - 30% - వేశధారణ - ఆత్మీయతను సంపాదించుకోవాలి.
6. ఫిలదెల్ఫియ - 100% సహోదరన ప్రేమ - బహుగా నమ్మకమైనది.
7. లవొదికయ 0% - ఆత్మీయ గర్వము - కేవలము లోకముతో నిండినది.

## 2,3 అధ్యాయాలు - ఏడు సంఘములకు వర్తమానములు

| | పట్టణం/ప్రస్తుత పేరు ఆత్మీయత% కాలము | మెప్పులు | తప్పులు |
|---|---|---|---|
| 1. | ఎఫేసు (సంపూర్ణ ఉద్దేశ్యము కలది) / సలూక్ 80% క్రీ.శ. 70-170 | 1). క్రియలు చేయువాడవు. 2) కష్టపడువాడవు 3) సహనము కలిగివున్నావు. 4) దుష్టులను సహింపలేవు. 5) అపొస్తలుల పరీక్షించి అబద్ధికులను కనుగొంటివి. 6) భారము భరించి అలయలేదు. 7) నికొలాయితుల క్రియలు ద్వేషించుట | మొదట నీకుండిన ప్రేమను వదలితివని నీ మీద తప్పు ఒకటి మోపాలి. |
| 2. | స్ముర్న (శ్రమల వాసన)/ ఇజ్మీర్. 100% క్రీ.శ. 170-312 | 1) శ్రమపడువాడు, 2) దరిద్రతను సహించుట, 3) సాతాను సమాజపు వారి వలన దూషణ 4) శోధన, 5) చెరసాల. | ---- |
| 3. | పెర్గేము (లోకంతో కలయిక) / బర్గమ. 60% క్రీ.శ. 312-606 | సాతాను సింహాసనమున్న స్థలములో కాపురముండుట, హతసాక్షియైన అంతిప, విశ్వాసమును, దేవుని నామమును వదలకుండుట | విగ్రహార్పితములు తినుట, జారత్వము చేయుట, బిలాము బోధననుసరించుట |
| 4. | తుయతైర (లోకంతో ఐక్యం)/ అకేసార్. 80% క్రీ.శ. 606 -1517. | క్రియలు, విశ్వాసము, ప్రేమ సహనము కలిగియుండుట | విగ్రహార్పితములు తినుట |
| 5. | సార్దీస్ (ఎర్రనిది) / సార్డ్. 30% క్రీ.శ. 1517-1750 | వస్త్రములు అపవిత్రపరచుకొనని కొందరు ఉండుట. | అసంపూర్ణమైన క్రియలు |
| 6. | ఫిలదెల్ఫియా (సహోదరప్రేమ)/ ఆలసహీర్. 100% క్రీ.శ.1750-1900 | ఓర్పు విషయమైన వాక్యమును గైకొని నా నామము ఎరుగననలేదు. | ---- |
| 7. | లవొదికయ (నులివెచ్చనిది)/ ఎస్కి హిస్సార్ 0% క్రీ.శ. 1900- చివరివరకు | ---- | నులివెచ్చని స్థితి, దరిద్రుడు, దౌర్భాగ్యుడు, దిగంబరుడు, గ్రుడ్డివాడు. |

## 2,3 అధ్యాయాలు - ఏడు సంఘములకు వర్తమానములు

| పురికొలుపు | హెచ్చరిక /గద్దింపు | ఫలము |
| --- | --- | --- |
| 1) నీవు ఏ స్థితిలో నుండి పడితివో అది జ్ఞాపకము చేసికొని మారుమనస్సు పొంది ఆ మొదటి క్రియలను చేయుము. | అట్లుచేసి నీవు మారుమనస్సు పొందితేనే సరి; లేనియెడల నేను వచ్చి నీ దీపస్తంభము దాని చోటనుండి తీసివేతును. | జయించువానికి దేవుని పరదైసులో ఉన్న జీవవృక్ష ఫలములు భుజింపనిత్తును. |
| పొందబోవు శ్రమలకు భయపడకుము | మరణము వరకు నమ్మకముగా ఉండుము. | జీవకిరీటమిచ్చుట, రెండవ మరణము వలన ఏ హానియు చెందకుండుట. |
| --- | యుద్ధము చేసెదను. మారుమనస్సు పొందుము. నా మాట వినము. | మన్నాను తెల్లరాతిని రాతి మీద చెక్కబడిన కొత్త పేరు నిచ్చుట. |
| మీపైని భారము పెట్టను. | మారుమనస్సు పొందకుంటే శ్రమల పాలు చేసెదను. | జనులను ఏలుట. |
| చావనున్న వాటిని బలపరచుము | జాగ్రత్తగా యుండుము. బలపరచుము. జ్ఞాపకము చేసికొనుము, గైకొనుము, మారుమనస్సు పొందుము. | జయించువాడు తెల్లని వస్త్రము ధరించుకొనుట. |
| నేను నిన్ను ప్రేమించుచున్నాను. | --- | నిన్ను కాపాడుదును, కొత్తపేరును వ్రాతును. |
| చల్లగానైనను వెచ్చగానైనను ఉండుట. | ఉమ్మి వేయనుద్దేశించుచున్నాను. ఆసక్తి కలిగి మారుమనస్సు పొందుట. | నా సింహాసనమందు కూర్చుండనిచ్చెదను. |

**అన్ని సంఘాలకు పిలుపు:- చెవిగలవాడు ఆత్మ సంఘములతో చెప్పుచున్న మాట వినును గాక.**

# 4.వ. అధ్యాయము (4+3+4=11వ).

అంశము:- తండ్రియైన దేవుని ఆరాధన.

**1-4వ. పరలోకము తెరువబడుట - సింహాసనములపైనున్న తండ్రియైన దేవుడు, పెద్దలు:-** 1వ. ఈ సంగతులు జరిగిన తరువాత నేను చూడగా, అదిగో పరలోకముందు ఒక తలుపు తెరువబడియుండెను. మరియు నేను మొదట వినిన స్వరము బూరధ్వనివలె నాతో మాటలాడగా వింటిని. ఆ మాటలాడినవాడు ఇక్కడికి ఎక్కిరమ్ము --- ఈ సంగతులు జరిగిన తరువాత అనగా సంఘ కాలము జరిగిన తరువాత పరలోకములో నుండి ఇక్కడికి ఎక్కి రమ్మని పిలిచిన స్వరము 1 థెస్స 4:13-18లో సంఘము ఆకాశ మండలమునకు ఎత్తబడుటను చూపుచున్నది. 2-3వ. సింహాసనమునందు ఆసీనుడైనవాడు, దృష్టికి సూర్యకాంత పద్మరాగములను పోలినవాడు; మరకతమువలె ప్రకాశించు ఇంద్రధనస్సు సింహాసనమును ఆవరించియుండెను. ఆలాగే 1 యోహాను 1:5లో దేవుడు వెలుగైయున్నాడు అను వచనమునుబట్టియు, మరియు సింహాసనమును ఆవరించియున్న ఇంద్ర ధనస్సు దేవుని నిబంధనకు గుర్తు కనుక ఈయన తండ్రియైన దేవుడే అని నిశ్చయించుచున్నాము.

4వ. లో తెల్లని వస్త్రము ధరించిన పెద్దలు (ఐదవ అధ్యాయములో నీవు నీ రక్తమిచ్చి విమోచించినావని కీర్తన పాడుచున్నందున యేసురక్తములో తమ వస్త్రములను ఉదుకుకొనిన పెద్దలు) కిరీటము ధరించుకొని యుండుట విశ్వాసులందరు తమ క్రియల చొప్పున తీర్పు తీర్చబడి బహుమానము పొంది ప్రభువుతో కూడా పరలోకములో ఉండుటను సూచించును. కనుక సంఘము శ్రమల కాలములో భూమిపై నుండక ముందే ఆకాశ మండలమునకు ఎత్తబడి విశ్వాసులు బహుమానములు పొంది పరలోకమునకు వెళ్ళి ప్రభువును ఆరాధించుచున్నారని గుర్తింతుము. పెద్దలెవరు? ఈ పెద్దలు కిరీటములు ధరించిన వారు కనుక మానవులే. దూతలకు బహుమానములు వుండవు. ఈ ఇరువది నలుగురు బహుమానములు పొందినవారు. ప్రకటన 21:11-14లో - యెరూషలేము అను పరిశుద్ధ పట్టణము దేవుని మహిమగలదై పరలోకమందున్న దేవుని యొద్దనుండి దిగివచ్చుట నాకు చూపెను. నూతన యెరూషలేములో పాత నిబంధన, క్రొత్త నిబంధన కాల భక్తులు కన్పించుచున్నారు. కనుక ఇరువది నలుగురు పెద్దలలో పండ్రెండు మంది పాత నిబంధన భక్తులకు సాదృశ్యముగాను, మరి పండ్రెండుగురు నూతన నిబంధన కాల భక్తులకు సాదృశ్యముగాను తలంచువారు కలరు. ఆలాగున కాక అందరు క్రొత్త నిబంధన వారేనని తలంచుట సమంజసముగా నుండును.

ప్రకటన 2:10లో - ఇదిగో మీరు శోధింపబడునట్లు అపవాది మీలో కొందరిని చెరలో వేయింపబోవుచున్నాడు; పది దినములు శ్రమ కలుగును; మరణము వరకు నమ్మకముగా

ఉండుము. నేను నీకు జీవకిరీటమిచ్చెదను అన్నాడు. దేవుని తీర్పుల సింహాసనము ముందున్న ఇరువదినాలుగు సింహాసనములపై పెద్దలు కిరీటములను బహుమానముగా పొంది కూర్చున్నందున సంఘ మందలి సహోదరులకే తీర్పు జరిగి పోయినదని గుర్తించాలి. కనుక ఈ ఇరువదినలుగురు పెద్దలు క్రొత్త నిబంధన కాలమునకు చెందిన వారని మనము సంపూర్తిగా అంగీకరించవచ్చును.

**5-7వ. నాలుగు జీవులు:-** సింహాసనము ఎదుట నున్న ప్రజ్వలించు ఏడు దీపములు దేవుని ఏడు ఆత్మలు. కనుక యోహాను 14:14 ప్రకారము ఎల్లప్పుడు సంఘముతో కూడా వుండు పరిశుద్ధాత్మ సంఘముతోపాటి పరలోకమునకు వెళ్ళాడు.

ఆ సింహాసనములో నుండి మెరుపులును ధ్వనులును ఉరుములును బయలుదేరుచున్నవి కనుక ఇది కృపాసింహాసనము కాదని, తీర్పుల సింహాసనమని గుర్తింతము.

సింహాసనము ఎదుట స్ఫటికమును పోలిన గాజువంటి సముద్రము ప్రత్యక్ష గుడారములోని గంగాళముతో సమమైనది. ప్రత్యక్ష గుడారము ఆరాధన స్థలమును సూచించును. కనుక ఈ అధ్యాయములో దేవుని ఆరాధన కలదు. ఆరు రెక్కలు గల ఈ జీవులు సామాన్యమైన దేవదూతలు కాక, ప్రత్యేక తరగతి దూతలుగాను యెషయా 6:4లో నున్న మహాదూతలలో ఒక విభాగముగాను గుర్తించగలము. సామాన్య దూతలకు రెండు రెక్కలుండును. నాలుగు రెక్కలుగల దూతలును కలరు. (దానిలోనుండి నాలుగు జీవుల / కెరూబులు రూపములుగల యొకటి కనబడెను, వాటి రూపము మానవ స్వరూపము వంటిది. ఒక్కొక్క దానికి నాలుగు ముఖములును నాలుగు రెక్కలును గలవు. యెహె. 1:5-6).

**8-11వ. జీవులు, పెద్దలు దేవుని స్తుతించుట:-** జీవులు కలిగిన సింహము, దూడ, మానవుడు, పక్షిరాజు ముఖములు క్రీస్తు రాజరికమును, సేవకత్వమును, మానవత్వమును, దైవత్వమును సూచించును. కనుక మనము కూడా రాజులైన యాజక సమూహముగా, సేవకులముగా, మానవ స్వభావము కలవారముగా, దైవస్వభావము కలవారముగా తండ్రియగు దేవుని స్తుతించాలి. ఆ జీవులు కన్నులతో నిండియుండుల ప్రభువు యొక్క పరిశుద్ధతను చూచి పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు అని ఆరాధించుట, మనము కూడా ఆయన యోగ్యతను చూచినవారమై ముఖ్యముగా అయన పరిశుద్ధతను జ్ఞాపకము చేసికొని ఆరాధించాలి. కనుక ఆరాధనలో సహాయకరమైన వర్తమాన మిచ్చువారు దేవుని యోగ్యతలను చూపాలి. మనమును జీవులవలె రాత్రి, పగలు దేవుని స్తుతించాలి. దేవుడు సమస్తమును సృష్టించినందునను, దేవుని చిత్తమును బట్టియే సృష్టింపబడెను గనుక దేవుడు మహిమ, ఘనత, ప్రభావములు పొందనర్హుడని / యోగ్యుడని జీవులు, సింహాసనము ఎదుట సాగిలపడిన పెద్దలు చెప్పుచున్నారు. కెరూబులగు దూతలు పాపము చేసిన యెడల

వారికి క్షమాపణ లేదు. దేవుడు తమ్మును సమస్తమును సృజించినందుకే వారు దేవుని స్తుతించుచున్నారు. కాని మానవులను సృజించి మానవులు పాపము చేయగా మానవులకు రక్షణ ప్రణాళికను ఏర్పరచిన దేవుని మానవులమైన మనము ఆయన అర్హత/ యోగ్యతలను జ్ఞాపకము చేసికొనుచు ఎంతగానో ఆరాధించాలి.

## 5.వ. అధ్యాయము (4+3+3+4=14వ).

**అంశము:- యేసుక్రీస్తు ఆరాధన-ముద్రలు గల గ్రంథమును విప్పుటకు యోగ్యుడైన క్రీస్తు.**

**1-4వ. తండ్రియైన దేవుని చేతిలో** నున్న ఏడు **ముద్రలు గల గ్రంథము:-** లోపటను వెలుపటను వ్రాతకలిగి, యేడు ముద్రలు గట్టిగా వేసియున్న యొక గ్రంథము. ఏడు ముద్రలు అనగా ఇప్పటివరకు ఆ గ్రంథములో వ్రాయబడిన వివరములు తెలియపరచబడలేదు. సింహాసనమునందు ఆసీనుడైయుండువాని కుడిచేతనున్న అనగా తండ్రియైన దేవుని చేతిలో నున్న గ్రంథము. పరలోకమందు గాని భూమిమీద గాని భూమి క్రింద గాని ఆ గ్రంథము విప్పుటకైనను చూచుటకైనను ఎవనికిని శక్తి లేకపోయెను. ఐదవ అధ్యాయములో క్రీస్తు వధించబడి తన రక్తమిచ్చి ప్రజలను విమోచించాడని వ్రాయబడినందున ఇది విమోచన గ్రంథము. ఆరవ అధ్యాయములో ముద్రలు విప్పునప్పుడు తీర్పులు జరిగినందున ఇది తీర్పుల గ్రంథము. కనుక ఈ గ్రంథము దేవుని నమ్మని వారిని తీర్పులపాలు చేయు తీర్పుల గ్రంథమని, దేవుని నమ్మిన వారికి వారి విమోచనను జ్ఞాపకము చేయు విమోచన గ్రంథమని గుర్తించాలి.

**5-7వ. గ్రంథమును విప్పుటకు యోగ్యుడైన యూదా గోత్రపు సింహము:-** 5-6వ. మరియు సింహాసనమునకును ఆ నాలుగు జీవులకును పెద్దలకును మధ్యను, వధింపబడినట్లుండిన గొఱ్ఱపిల్ల నిలిచియుండుట చూచితిని. యూదా గోత్రపు సింహము వధించబడి రెండు వేల సంవత్సరములైనను ఇప్పుడు కూడా వధించబడిన గొర్రెపిల్లగా కనిపించుట ఆశ్చర్యమే. ప్రకటన ఇరువది రెండవ అధ్యాయము వరకు గొర్రెపిల్లలాగానే ఉన్నాడు. ఆ గొఱ్ఱపిల్లకు 1) ఏడు కొమ్ములును, 2) ఏడు కన్నులునుండెను. ఆ కన్నులు భూమియందంతటికి పంపబడిన దేవుని యేడు ఆత్మలు. ఈ ఏడు కొమ్ములు క్రీస్తు సంపూర్ణముగా జయించినవాడని మనకు జ్ఞాపకము చేయుచున్నది. ఈ ఏడు కన్నులు, గతములో భూమి మీదకు పంపబడిన పరిశుద్ధాత్మ సంపూర్తిగా ఇప్పుడు పరలోకములో నున్నాడని మనకు జ్ఞాపకము చేయుచున్నది.

క్రీస్తు ఒక్కడే ఈ గ్రంథమును విప్పుటకు యోగ్యుడని క్రీస్తు యోగ్యత తెలియపరచబడుచున్నది. యూదా గోత్రీకుడు, దావీదు కుమారుడని ఇక్కడ పిలువబడుచున్నాడు. ఈయన అబ్రహాము కుమారుడు, యూదా గోత్రపు దావీదు కుమారుడు,

మనుష్య కుమారుడు, దేవుని కుమారుడు. అబ్రహాము కుమారుడుగా పాలస్తీనా విమోచకుడు (ఆది 14:15), దావీదు కుమారుడుగా వేయి ఏండ్ల పాలనలోను, నిత్య కాలములోను సింహాసనమునకు వారసుడు (మత్త 1:1), మనుష్య కుమారుడుగా భూమి యొక్క విమోచకుడు (కీర్త 115:16). దేవుని కుమారుడుగా సర్వమునకు వారసుడు (రోమా 8:17). కనుక ఈ గ్రంథమును విప్పుటకు యోగ్యుడు యేసుక్రీస్తు ఒక్కడే. ప్రకటన పదియవ అధ్యాయములో క్రీస్తు దూతలాగా భూమిపై కాలు మోపుట భూమిని స్వాధీనపరచుకొనుటను చూపించును.

**8-10వ. గొర్రెపిల్ల యొక్క యోగ్యతలు:-** 8వ. ఆయన దానిని తీసికొనినప్పుడు ఆ నాలుగు జీవులును, వీణలను, ధూప ద్రవ్యములతో నిండిన సువర్ణపాత్రలను పట్టుకొనియున్న ఆ యిరువది నలుగురు పెద్దలును, ఆ గొఱ్ఱపిల్ల యెదుట సాగిలపడిరి. ఈ పాత్రలు పరిశుద్ధుల ప్రార్థనలు. 9-10వ. హెబ్రీ. 10:4 ప్రకారము ఎడ్ల యొక్కయు మేకల యొక్కయు రక్తము పాపములను తీసివేయుట అసాధ్యము. హెబ్రీ 9:22- ధర్మశాస్త్ర ప్రకారము సమస్త వస్తువులును రక్తముచేత శుద్ధి చేయబడుననియు, రక్తము చిందింపకుండ పాపక్షమాపణ కలుగదనియు సామాన్యముగా చెప్పవచ్చును. యేసుక్రీస్తు మానవులను తన స్వంతరక్తమిచ్చి పాపములనుండి విడిపించి, దేవుని కొరకై వారిని కొని, రాజులుగా, యాజకులుగా, భూలోకమందు ఏలికలుగా చేసాడు. కనుక క్రీస్తు స్తుతులకు యోగ్యుడని జీవులు, పెద్దలు, అనేక దూతలు స్వరమెత్తి కీర్తన పాడుచున్నారు. ఈ విమోచన కేవలము మనుష్యులకే కాని, జీవులకు, దూతలకు కాదు.

**11-14వ. దూతల స్తుతి-సర్వసృష్టి యొక్క స్తుతి:-** వధించబడిన గొర్రెపిల్ల పాపములో పడిన మనుష్యులను విమోచించుట ద్వారా ఎంతటి శక్తిమంతుడో, ఆయన శక్తి, ఐశ్వర్యము, జ్ఞానము, బలమును, ఘనతయు, మహిమయు పొందనర్హుడని గొప్ప స్వరముతోచెప్పి స్తుతించుచున్నారు. వీరే కాక పరలోకము, భూలోకము, భూమి క్రిందనున్న సర్వము, సముద్రములోను ఉన్న ప్రతి సృష్టము సింహాసనాసీనుడైన వానికి, గొర్రెపిల్లకును స్తోత్రమును ఘనతయు, మహిమయు, ప్రభావమును, యుగయుగములు కలుగును గాకని గొప్ప స్వరముతో చెప్పుచున్నారు. వీరితో కలిసి పెద్దలు సాగిలపడి నమస్కరించగా జీవులు ఆమేన్ అని చెప్పుచున్నారు. కనుక మనము కూడా తండ్రిని మాత్రమే కాక క్రీస్తును కూడా ఆరాధించాలి. ఆయన శక్తి, ఐశ్వర్యము, జ్ఞానము, బలమును, ఘనతయు, మహిమయు పొంద ఎంతగా అర్హుడో అని తలంచి ఆరాధించాలి. మనమును ఆరాధనలో 1) పెద్దలవలె గొర్రెపిల్ల ఎదుట సాగిలపడాలి. 8వ. 2) పెద్దలు, అనేక దూతలవలె స్వరమెత్తి కీర్తన పాడాలి 10వ. 3) గొప్ప స్వరముతో ఆయన యోగ్యతలు చెప్పాలి. 12వ. 4) పెద్దలవలె సాగిలపడి నమస్కరించాలి. 14వ. బైబిలు లోని ఇతర లేఖనముల నుండి ఆరాధించవలసిన వివరమును చూతము.

ఆరాధన అను పదము హెబ్రీలో SHACHAH అని, గ్రీకులో PRSKUNEO అని, ఇంగ్లీషులో WORSHIP అని చెప్పబడినది. PROS=TOWARDS= వైపుకు, KUNEO= KISS ముద్దు పెట్టుకొనుట. ప్రభువు వైపు ఆకర్షించబడి ఆయనను ప్రేమించుచు ఆయన పాదములు ముద్దు పెట్టుకొనుట అని భావము. ఈ పదము ఇంగ్లీషులో 200 పర్యాయులు కలదు. ఆది 22:5లో ఇస్సాకును బలి అర్పించు సందర్భమున మొదటిసారిగా కనిపించును. బైబిలు నందలి ఇతర గ్రంథములందును ముఖ్యముగా కీర్తన గ్రంథమందు, చివరి గ్రంథమగు ప్రకటన యందు కూడా కనిపించును. WORSHIP అను పదము ఆరాధన, మ్రొక్కుట, పూజించుట అను పదములుగా తెలుగులో తర్జుమా చేయబడినది. వీటికి అనుబంధమైన ఇతర అనేక పదములు కలవు. ఆది 2:15లో నేలను సేద్యపరచి కాయుమని ఆదాముకు చెప్పాడు. సేద్యపరచుట అను పదము హెబ్రీ భాషలో ABAD అని వున్నది. దీని భావము ఆరాధించుట, ఆరాధించునట్లు చేయుట. అలాగైతే మానవుని సృజించుటలోనే దేవుడు ఈ ఉద్దేశ్యము కలిగియున్నాడు. ఆదాము తన మట్టుకు తాను ఆరాధించాలి, తాను ఫలించి అభివృద్ధి, చెంది తన సంతానముతో దేవునికి ఆరాధన కలుగచేయాలి. దైవత్రిత్వమగు తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలలో తండ్రికి ఆరాధన ప్రకటన నాల్గవ అధ్యాయములోను, కుమారుడైన క్రీస్తుకు ఆరాధన ఐదవ అధ్యాయములోను కలదు. పరిశుద్ధాత్మను ఆరాధించవలెనన్న తలంపు బైబిలులో స్పష్టముగా కన్పించదు. రోమా 8:26 లో ఆత్మ మనకు యుక్తముగా ఎలాగు ప్రార్థన చేయవలెనో... ఉచ్చరింప శక్యముకాని మూల్గులతో ఆత్మ తానే మన పక్షమున విజ్ఞాపన చేయుచున్నాడు. కనుక పరిశుద్ధాత్మ ఆరాధనలో నడిపించువాడు. ప్రక 4:8-10, 5:13, 7:10 ప్రకారము సింహాసనాసీనుడగు దేవుడు మరియు గొర్రెపిల్ల రక్షణ కొరకై స్తోత్రమునకు అర్హులు. ప్రక 5:8-14, 7:9-12, 11:17, 15:3-4, 19:6-7 వచనాలు ఆరాధన వివరములకై చదవండి. ఇంగ్లీషులో WOR-SHIP IS HIS WORTHSHIP అనగా ఆయన యోగ్యత, అర్హత, దీనికి అనుబంధమైన లేఖనములు ఈ క్రింద పొందుపరచబడ్డాయి.

1) పరిశుద్ధతలో మహనీయుడు, స్తుతి కీర్తనను బట్టి పూజ్యుడు. నిర్గ 15:11. 2) ఆ సింహాసనమునందు ఆసీనుడైయుండి యుగయుగములు జీవించుచున్న వానికి మహిమయు ఘనతయు కృతజ్ఞతాస్తుతులు కలుగును గాక. నీవే మహిమ ఘనత ప్రభావములు పొందనర్హుడవని చెప్పిరి. ప్రక 4:9-11. 3) దావీదుకు చిగురైన యూదా గోత్రపు సింహము ఏడు ముద్రలను తీసి ఆ గ్రంథమును విప్పుటకై జయము పొందెనని నాతో చెప్పెను. ఆ పెద్దలు నీవు ఆ గ్రంథమును తీసికొని దాని ముద్రలను విప్పుటకు యోగ్యుడవు, నీవు వధింపబడినవాడవై నీ రక్తమిచ్చి, ప్రతి వంశములోను, ఆయా భాషలు మాటలాడు

వారిలోను, ప్రతి ప్రజలోను, ప్రతి జనములోను, దేవునికొరకు మనుష్యులను కొని, మా దేవునికి వారిని ఒక రాజ్యముగాను యాజకులనుగాను చేసితివి. ప్రక. 5:9-10.

4) పితరులు వీరివారు; శరీరమునుబట్టి క్రీస్తువీరిలో పుట్టెను. ఈయన సర్వాధికారియైన దేవుడైయుండి నిరంతరము స్తోత్రార్హుడై యున్నాడు ఆమేన్. రోమా 9:5. 5) వారు వధింపబడిన గొఱ్ఱెపిల్ల, శక్తియు ఐశ్వర్యమును జ్ఞానమును బలమును ఘనతయు మహిమయు స్తోత్రమును పొందనర్హుడని గొప్ప స్వరముతో చెప్పుచుండిరి. అంతట పరలోకమందును భూలోకమందును భూమిక్రిందను సముద్రములోను ఉన్న ప్రతి సృష్టము, అనగా వాటిలో నున్న సర్వమును సింహాసనాసీనుడైయున్న వానికిని, గొఱ్ఱెపిల్లకును స్తోత్రమని ఆ నాలుగు జీవులు ఆమేన్ అని చెప్పగా పెద్దలు సాగిలపడి నమస్కారము చేసిరి. ప్రక. 5:12-13.

## పై వచనములనుబట్టి ఆయన యోగ్యతలు - అర్హతలు- గుణములు

1) పరిశుద్ధత. 2) ఘనత. 3) మహిమ. 4) ప్రభావము. 5) శక్తి. 6) ఐశ్వర్యము. 7) జ్ఞానము. 8) బలము. 9) ప్రేమ. 10) కృప. 11) కరుణ. 12) దయ. 13) ఆయన నామము. వీటిని బట్టి తండ్రిని, కుమారుని స్తుతించాలి.

**1) పరిశుద్ధత:-** ఆ జీవులు భూతవర్తమాన భవిష్యత్కాలములలో ఉండు సర్వాధికారియు దేవుడునగు ప్రభువు పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు అని మానక రాత్రింబగళ్ళు చెప్పుచుండును. ప్రక 4:8-9.

**2) ఘనత:-** ఇతడెంత ఘనుడో చూడుడి. మూలపురుషుడైన అబ్రాహాము అతనికి కొల్లగొన్న శ్రేష్ఠమైన వస్తువులలో పదియవవంతు ఇచ్చెను. హెబ్రీ. 7:4.

మహాఘనుడును, మహోన్నతుడును, పరిశుద్ధుడును, నిత్యనివాసియునైనవాడు ఈలాగు సెలవిచ్చుచున్నాడు నేను మహోన్నతమైన పరిశుద్ధ స్థలములో నివసించువాడను అయినను వినయముగలవారి ప్రాణమును ఉజ్జీవింప జేయుటకును నలిగినవారి ప్రాణమును ఉజ్జీవింపజేయుటకును వినయముగల వారి యొద్దను దీనమనస్సు గలవారి యొద్దను నివసించుచున్నాను. యెష 57:15.

**3) మహిమ:-** నిర్గ 14:4 అయితే నేను ఫరో హృదయమును కఠినపరచెదను; అతడు వారిని తరుమగా; నేను ఫరోవలనను అతని సమస్త సేనవలనను **మహిమ తెచ్చుకొందును;** నేను యెహోవానని ఐగుప్తీయులందరు తెలిసికొందురు.

**4) ప్రభావము:-** కొలొ 2:12 మీరు బాప్తిస్మమందు ఆయనతో పాతిపెట్టబడినవారై ఆయనను మృతులలోనుండి లేపిన **దేవుని ప్రభావమందు** విశ్వసించుట ద్వారా ఆయనతో కూడ లేచితిరి. మార్కు 5:29-30. ఆమె రక్తధార కట్టెను గనుక తన శరీరములోని ఆ బాధ

నివారణయైనదని గ్రహించుకొనెను. వెంటనే యేసు తనలో నుండి ప్రభావము బయలు వెళ్ళినని తనలోతాను గ్రహించి, నా వస్త్రములు ముటిన దెవరని అడుగగా లూకా 6:19 ప్రభావము ఆయనలోనుండి బయలుదేరి అందరిని స్వస్థపరచుచుండెను గనుక జనసమూహమంతయు ఆయనను ముట్టవలెనని యత్నము చేసెను.

**5) శక్తి:-** ఆది 17:1. అబ్రాము తొంబదితొమ్మిది యేండ్లవాడైనప్పుడు యెహోవా అతనికి ప్రత్యక్షమై **నేను సర్వశక్తిగల దేవుడను;** నా సన్నిధిలో నడుచుచు నిందారహితుడవైయుండుము. ఎఫే 3:20. **మనలో కార్యసాధకమైన తన శక్తి** చొప్పున మనము అడుగువాటన్నిటి కంటెను, ఊహించువాటన్నిటికంటెను అత్యధికముగా చేయ శక్తిగల దేవునికి...

**6) ఐశ్వర్యము:-** ఎఫే 2:6 క్రీస్తుయేసునందు ఆయన మనకు చేసిన ఉపకారము ద్వారా అత్యధికమైన **తన కృపామహదైశ్వర్యమును** రాబోవు యుగములలో కనుపరచు నిమిత్తము, క్రీస్తుయేసునందు మనలను ఆయనతోకూడ, లేపి, పరలోకమందు ఆయనతో కూడ కూర్చుండబెట్టెను.

ఎఫే 6:10 ప్రభువు యొక్క మహాశక్తినిబట్టి ఆయన యందు బలవంతులై యుండుడి.

**7) జ్ఞానము:-** కీర్త. 136:5 **తన జ్ఞానముచేత** ఆయన ఆకాశమును కలుగజేసెను. ఆయన కృప నిరంతరముండును. కీర్త 147:4-5 నక్షత్రముల సంఖ్యను ఆయన నియమించి యున్నాడు వాటికన్నిటికి పేరులు పెట్టుచున్నాడు. మన ప్రభువు గొప్పవాడు ఆయన అధిక శక్తిగలవాడు ఆయన జ్ఞానమునకు మితిలేదు. యెష 40:14 ఆయనకు వివేకము కలుగజేసిన వాడెవడు? న్యాయమార్గమును గూర్చి ఆయనకు నేర్పిన వాడెవడు? ఆయనకు జ్ఞానమును అభ్యసింపజేసిన వాడెవడు? ఆయనకు బుద్ధిమార్గము బోధించినవాడెవడు?

**8) బలము:-** అది 49:24. యాకోబు కొలుచు పరాక్రమశాలియైన **వాని హస్తబలము** వలన అతని విల్లు బలమైనదగును. ఇశ్రాయేలునకు బండయు మేపెడివాడును ఆయనే. నీకు సహాయము చేయు నీ తండ్రి దేవుని దీవెనలతోను... యెష 9:6 ఏలయనగా మనకు శిశువు పుట్టెను మనకు కుమారుడు అనుగ్రహింపబడెను ఆశ్చర్యకరుడు ఆలోచనకర్త బలవంతుడైన దేవుడు నిత్యుడగు తండ్రి అని అతనికి పేరు పెట్టబడును. సామె 18:10. **యెహోవా నామము బలమైన దుర్గము.** నీతిమంతుడు అందులోనికి పరుగెత్తి సురక్షితముగా నుండును.

9) ప్రేమ, కృప, కరుణ, దయను గూర్చిన అనేక లేఖనములను పరిశీలించ వచ్చును..

14) ఆయన నామము:- కీర్త 148:13 అందరును యెహోవా నామమును స్తుతించుదురు గాక **ఆయన నామము మహోన్నతమైన** నామము ఆయన ప్రభావము భూమ్యాకాశములకు పైగా ఉన్నది. అపొ 4:12 మరి ఎవనివలనను రక్షణ కలుగదు; ఈ నామముననే మనము

రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యుల మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను.

15) కృతజ్ఞతాస్తుతి:- దేవుడు మనకు చేసిన మేలేమిటో తలపోసి హృదయములో నింపబడిన కృతజ్ఞతతో దేవుని స్తుతించాలి. కీర్తన గ్రంథమందలి 150 కీర్తనలలో సుమారు 63 స్తుతి కీర్తనలు. ఈ కీర్తనల నుండి స్తుతి, స్తోత్రము, సన్నుతి అను పదములు అన్నియు ధ్యానించుట ఆరాధనకు సహాయకరము. 9,16,18, 21, 26, 29, 30, 33-35, 40, 42,43,45,52,54,56,61,63,65-68,71,72,75,76, 78,84,86, 89,92, 95-96, 100, 102, 103,-104, 111-119, 135-139, 144-150. కీర్తన గ్రంథములో ఎవరిని, ఎవరు, ఎక్కడ, ఎప్పుడు, ఎందుకు, ఏరీతిని, ఏమని స్తుతించాలి? అను విషయములు ధ్యానించుట ఆరాధనకు సహాయకరము. ఆయన ఏమైయున్నాడు, మనకు ఏమి చేసాడు (WHAT HE IS? WHAT HE DID FOR US) అన్నది ఆరాధనలో ప్రాముఖ్య అంశము.

## 6.వ. అధ్యాయము (2+2+2+2+3+6=17వ).

అంశము:- వధించబడిన గొర్రెపిల్ల గ్రంథము యొక్క ఆరు ముద్రలను విప్పుచుండగా భూమిమీదను, ఆకాశములోను జరుగు సంభవములు.

**1-2వ. మొదటి ముద్ర విప్పబడుట:-** వధించబడిన గొర్రెపిల్ల గ్రంథము యొక్క మొదటి ముద్రను విప్పగా ముందుగా దేవుని ఆరాధించిన మొదటి జీవ రమ్ము అని ఉరుమువంటి శబ్దముతో పలుకగా తెల్లని గుఱ్ఱము మీద కూర్చున్నవాడు కనబడెను. తెల్లని గుర్రమైనను కూర్చున్నవాడు క్రీస్తు అని తలంచకూడదు. క్రీస్తు వధించబడిన గొర్రెపిల్లగా నున్నాడు. క్రీస్తు సర్వాధికారి, మరొకరు అనగా ఆరాధించిన జీవులు ఆయనను రమ్మని పిలువనక్కరలేదు. ఆ జీవి ఉరుము వంటి శబ్దముతో పలుకుట దేవుడు తీర్పు తీర్చుటను సూచించును. ప్రకటన 19:11లో తెల్లని గుఱ్ఱము మీద కూర్చున్న నమ్మకమైనవాడు క్రీస్తే కాని ఇక్కడ వున్నవాడు క్రీస్తు కాక క్రీస్తు విరోధి అని గుర్తించాలి. అతనికి ఒక కిరీటమియ్యబడినది. దీనిభావము క్రీస్తే ఆ గుఱ్ఱము పై కూర్చున్న క్రీస్తు విరోధికి రాజ్యాధికారము ఇచ్చుచున్నాడు. విల్లు కలిగి జయించుచు బయలు వెళ్ళుట ప్రపంచములో భయమేమి లేదని మనుష్యులు చెప్పుకొనునప్పుడు భూమిమీద తీర్పుల ద్వారా నాశనము ఆకస్మికముగా సంభవించునని నేర్చుకొందము.

**3-4వ. రెండ ముద్ర విప్పబడుట:-** వధించబడిన గొర్రెపిల్ల గ్రంథము యొక్క రెండవ ముద్రను విప్పగా ముందుగా దేవుని ఆరాధించిన రెండవ జీవి రమ్ము అని పిలచుచున్నాడు.

ఈ సారి ఎఱ్ఱని గుఱ్ఱము మీద కూర్చున్నవాడుగా క్రీస్తు విరోధి మనుష్యులు ఒకరి నొకరు భూలోకములో చంపుకొనునట్లు చేయుట ద్వారా మరణములు సంభవించుటను సూచించును.

**5-6వ. మూడవ ముద్ర విప్పబడుట:-** వధించబడిన గొఱ్ఱెపిల్ల గ్రంథము యొక్క మూడవ ముద్రను విప్పగా నల్లని గుఱ్ఱము మీద కూర్చున్నవాడు త్రాసుచేత పట్టి కనపడెను. నలుపు కరువుకు గుర్తు (విలా. 5:10). ముందుగా జరిగిన యుద్ధములను బట్టి కరువు కలుగగా అనేకులు మరణించిరి.

**7-8వ. నాలుగవ ముద్ర విప్పబడుట:-** వధించబడిన గొఱ్ఱెపిల్ల గ్రంథము యొక్క నాల్గవ ముద్రను విప్పగా ముందుగా దేవుని ఆరాధించిన నాల్గవ జీవి రమ్ము అని పిలుచుచున్నాడు. పాండురవర్ణము గల గుఱ్ఱము మీద కూర్చున్నవాడు కనబడెను. ఇది బలహీనతకు గుర్తు. శ్రమలు, యుద్ధములు, కరువులను బట్టి మనుష్యులకు ఆహారము లేక అనేకులు బలహీనముగా నుందురు.

మత్త 24:4-9 గమనించండి. యేసు వారితో ఇట్లనెను ఎవడును మిమ్మును మోసపరచకుండ చూచుకొనుడి. అనేకులు (క్రీస్తు విరోధులు) నా పేరట వచ్చి నేనే క్రీస్తునని క్రీస్తు విరోధులు (మొదటి ముద్ర విప్పబడుట) చెప్పి పలువురిని మోసపరచెదరు. మరియు మీరు యుద్ధములను గూర్చియు యుద్ధ సమాచారములను గూర్చియు వినబోదురు (రెండవ ముద్ర విప్పబడుట); మీరు కలవరపడకుండ చూచుకొనుడి. ఇవి జరుగవలసియున్నవి గాని అంతము వెంటనే రాదు. జనము మీదికి జనమును రాజ్యము మీదికి రాజ్యమును లేచును. అక్కడక్కడ కరువులును (మూడవ ముద్ర విప్పబడుట) భూకంపములును కలుగును; ఇవన్నియు వేదనలకు ప్రారంభము. అప్పుడు జనులు మిమ్మును శ్రమలపాలుచేసి చంపెదరు (నాలుగవ ముద్ర విప్పబడుట); మీరు నా నామము నిమిత్తము సకల జనములచేత ద్వేషింపబడుదురు. (వీరు శ్రమలకాలపు విశ్వాసులు. వీరిని గూర్చిన వివరముల ఏడవ అధ్యాయములో కలవు.)

**9-11వ. ఐదవ ముద్ర విప్పబడుట:-** ఇక్కడ చెప్పబడిన వారు ఇంకను దేహములను ధరించుకొనలేదు. సంఘమునకు చెందిన వారైతే మహిమ దేహములు ధరించుకొని, బహుమానములు పొంది క్రీస్తుతో కూడా నున్నారు. కనుక శ్రమల కాలములో నమ్మి క్రీస్తు కొరకు తామిచ్చిన సాక్ష్యమునుబట్టి క్రీస్తు విరోధులైన భూనివాసులచే చంపబడిరి. 6:11. తెల్లని వస్త్రము వారిలో ప్రతివానికియ్యబడెను; మరియు -- వారివలనే చంపబడబోవు వారి సహదాసుల యొక్కయు సహోదరుల యొక్కయు లెక్క పూర్తియగు వరకు ఇంక కొంచెము కాలము విశ్రమింపవలెనని వారితో చెప్పబడెను. పెద్దలలో 7:13-14లో ఒకడు తెల్లని వస్త్రములు ధరించుకొనియున్న వీరెవరు? ఎక్కడనుండి వచ్చిరని నన్ను అడిగి అతడు

ఈలాగు నాతో చెప్పెను, వీరు మహాశ్రమలనుండి వచ్చినవారు; గొఱ్ఱెపిల్ల రక్తములో తమ వస్త్రములను ఉదుకుకొని వాటిని తెలుపుచేసికొనిరి. ఈ మాటలను బట్టి తెల్లని వస్త్రము ధరించుకొనిన వారి వివరములు ఏడవ అధ్యాయము ధ్యానించినప్పుడు నేర్చుకొనగలము.

**12-17వ. ఆరవ ముద్ర విప్పబడుట:-** 12-14వ. ఆయన ఆరవ ముద్రను విప్పినప్పుడు నేను చూడగా పెద్ద భూకంపము కలిగెను. సూర్యుడు కంబళివలె నలు పాయెను, చంద్రబింబమంతయు రక్తవర్ణమాయెను. పెద్ద గాలిచేత ఊగులాడు అంజూరపు చెట్టునుండి అకాలపు కాయలు రాలినట్లు ఆకాశ నక్షత్రములు భూమిమీదరాలెను. మరియు ఆకాశ మండలము చుట్టబడిన గ్రంథమువలెనై తొలగిపోయెను. ప్రతికొండయు ప్రతి ద్వీపమును వాటివాటి స్థానములు తప్పెను. మత్త 24:29-30 వచనాలను గమనించండి. ఆ దినముల శ్రమ ముగిసిన వెంటనే చీకటి సూర్యుని కమ్మును, చంద్రుడు కాంతిని ఇయ్యడు, ఆకాశమునుండి నక్షత్రములు రాలును, ఆకాశమందలి శక్తులు కదలింపబడును. అప్పుడు మనుష్యకుమారుని సూచన ఆకాశమందు కనబడును. అప్పుడు మనుష్య కుమారుడు ప్రభావముతోను మహా మహిమతోను ఆకాశ మేఘారూఢుడై వచ్చుటచూచి, భూమిమీదను మరియు ఆయన గొప్ప బూరతో తన దూతలను పంపును, వారు ఆకాశము యొక్క ఈ చివరనుండి ఆ చివరవరకు నలుదిక్కులనుండి ఆయన ఏర్పరచుకొనినవారిని పోగుచేతురు. 15-17వ. భూరాజులును, ఘనులును, సహస్రాధిపతులును, ధనికులును, బలిష్ఠులును, ప్రతి దాసుడును, ప్రతి స్వతంత్రుడును ఈ శ్రమలకు భయపడి కొండ గుహలలోను బండల సందులలోను దాగుకొని గొఱ్ఱెపిల్ల ఉగ్రతకును మమ్మును మరుగుచేయుడి అని పర్వతములతోను బండలతోను చెప్పుదురు.

## 7.వ. అధ్యాయము (8+9=17వ).

అంశము:- శ్రమల కాలములో రక్షించబడిన ఇశ్రాయేలీయులు, అన్యులు.

7వ. అధ్యాయము అటు తరువాత అను మాటతో ప్రారంభమగు చున్నందున ఈ అధ్యాయములోని సంగతులు ముద్రలు విప్పబడు కాలములోని సంగతులని గమనించాలి. 6:11 తెల్లని వస్త్రము వారిలో ప్రతివానికియ్యబడెను అని చెప్పబడినది. తెల్లని వస్త్రము ధరించుకొనిన వారి వివరములు ఈ అధ్యాయములో చెప్పబడినవి. అటు తరువాత అను పదము అధ్యాయ ప్రారంభములోను, మరలా 9వ. వచన ప్రారంభమందున్నందున 9వ వచనము నుండి చివరి వరకు మరొక భాగముగా విభజించి ధ్యానింతము. కనుక 1-8 వచనాలు ఒక భాగముగను, 9-17 వచనాలు మరొక భాగముగను చూతుము. మొదటి భాగమగు 1-8 వచనాలు 4వ ప్రకారమగు ఇశ్రాయేలీయులను గూర్చినది. 6వ.

అధ్యాయములో ఆరు ముద్రల సంభవములు 8:1వలో. ఏడవ ముద్ర విప్పబడినందున ఈ 7అ.లోని సంగతులు ముద్రలు విప్పబడు కాలమునకు చెందినవి. కనుక ఈ అధ్యాయములో ముద్రలు విప్పబడు కాలములో ఇశ్రాయేలుకు, అన్యులకు జరుగు సంగతులు కలవు. రెండవ భాగమగు 9-17 వచనాలు 9వ. ప్రకారము ప్రతి జనము, వంశమగు అన్యులను గూర్చినది.

**1-8వ. శ్రమల కాలములో రక్షించబడిన దేవుని దాసులనబడిన ఇశ్రాయేలీయులు:-**

1-4వ భూమి మీద గాలి వీచకుండునట్లు చేయుట శ్రమల కాలమును సూచించును. భూమికైనను, సముద్రమునకైనను హాని చేయబడక ముందు శ్రమల కాలములో హాని చేయబడకుండా 1,44,000 మంది ఇశ్రాయేలు ముద్రించబడి కాపాడబడుచున్నారు. ఎనిమిదవ అధ్యాయములో భూమి, సముద్రములకు హాని చేయబడుట కలదు. కనుక ఏడవ అధ్యాయములోని సంగతులు ముద్రల కాలమునకు చెందినవి. మత్త 24:35 ప్రకారము "ఆయన గొప్ప బూరతో తన దూతలను పంపును. వారు ఆకాశము యొక్క ఈ చివరనుండి ఆ చివర వరకు నలుదిక్కులనుండి ఆయన ఏర్పరచుకొనిన వారిని పోగుచేతురు. అంజూరపు చెట్టును చూచి ఒక ఉపమానము నేర్చుకొనుడి. అంజూరపు కొమ్మ లేతదై చిగిరించునప్పుడు వసంతకాలము యింక సమీపముగా ఉన్నదని మీకు తెలియును. ఆ ప్రకారమే మీరీ సంగతులన్నియు జరుగుట చూచునప్పుడు ఆయన సమీపముననే, ద్వారము దగ్గరనే యున్నాడని తెలిసికొనుడి. ప్రభువు తన వారిని ముద్రించి ప్రత్యేకించినట్లు ప్రకటన 13:17లో క్రీస్తు విరోధి కూడా తన అనుచరులకు 666 ముద్రను వేయించును. మొదటి రాజులు 19:18లో ఏలియా కాలమందు ఏడు వేల మంది బయలుకు మ్రొక్కకుండ కాపాడబడినట్లు ఈ కాలమందును 1,44,000 మంది కాపాడబడుదురు. సూర్యోదయ దిశనుండి దూత పైకివచ్చుట మలాకి 4:2వ. ప్రకారము "ఆ దినమున" అనగా శ్రమల కాలమందు ఉదయించు నీతి సూర్యుని కొరకు హన్నా, సుమియోనులవలె (లూకా 2:20) ఇశ్రాయేలీయులలోను ఎదురు చూచువారుందురు. వీరు ఎవరో అను వివరములు ప్రకటన 14:1-5లో కలదు.

మరియు నేను చూడగా, ఇదిగో, ఆ గొఱ్ఱపిల్ల సీయోను పర్వతము మీద నిలువబడియుండెను. ఆయన నామమును ఆయన తండ్రి నామమును నొసళ్ల యందు లిఖింపబడియున్న నూట నలువది నాలుగు వేలమంది ఆయనతో కూడ వారు సింహాసనము ఎదుటను, ఆ నాలుగు జీవుల యెదుటను, పెద్దల యెదుటను ఒక క్రొత్త కీర్తన పాడుచున్నారు; భూలోకములోనుండి కొనబడిన ఆ నూట నలువది నాలుగువేలమంది తప్ప మరి ఎవరును ఆ కీర్తన నేర్చుకొనజాలరు. వీరు స్త్రీ సాంగత్యమున అపవిత్రులు కాని వారును, స్త్రీ సాంగత్యము ఎరుగని వారునైయుండి, గొఱ్ఱపిల్ల ఎక్కడికి పోవునో అక్కడికెల్ల ఆయనను

వెంబడింతురు; వీరు దేవుని కొరకును గొఱ్ఱపిల్ల కొరకును ప్రథమఫలముగా ఉండుటకై మనుష్యులలోనుండి కొనబడినవారు. వీరినోట ఏ అబద్ధమును కనబడలేదు; వీరు అనింద్యులు". పై వచనముల ప్రకారము వీరు యేసు నామము, తండ్రియగు దేవుని నామము నొసల్లయందు లిఖించబడిన వారని నేర్చుకొనుచున్నాము. వీరు స్త్రీ సాంగత్యమును ఎరుగనివారు, అపవిత్రులు కానివారు అనగా విగ్రహారాధన ఎరుగనివారు, చేయనివారు.

వీరిప్పుడు పరలోకమందున్నారు.

5-8వ. ఇక్కడ చెప్పబడిన వారిలో దాను గోత్రీకులు, ఎఫ్రాయిూము గోత్రీకులు లేరు. ఎందుకనగా ద్వితీ 29:18-21 ప్రకారము వారు వేరుచేయబడిరి. ("వారి హేయక్రియలను, కఱ్ఱతోను రాతితోను వెండితోను బంగారముతోను చేయబడిన వారి విగ్రహములను మీరు చూచితిరిగదా. ఆ జనముల దేవతలను పూజించుటకు మన దేవుడైన యెహోవాయొద్ద నుండి తొలగు హృదయముగల పురుషుడేగాని స్త్రీయేగాని కుటుంబమేగాని గోత్రమేగాని నేడు మీలో ఉండకుండునట్లును, మరణకరమైన దుష్కృత్యమునకు అట్టి మూలమైనది మీలో ఉండకుండునట్లును, నేడు ఈ నిబంధనను మీతో చేయుచున్నాను... అయితే యెహోవా వానిని క్షమింపనొల్లడు; యెహోవా అతని పేరు ఆకాశము క్రిందనుండకుండ తుడిచివేయును. ఈ ధర్మశాస్త్ర గ్రంథములో వ్రాయబడిన శాపములన్నింటినిబట్టి వానికి కీడు కలుగజేయుటకై యెహోవా ఇశ్రాయేలీయుల గోత్రములన్నిటిలో నుండి వాని వేరుపరచును"). పది గోత్రముల ఇశ్రాయేలీయుల భూ భాగములో యరోబాము రాజు కాలమందు మొదటి రాజులు 12:25-30లో దాను అనగా దాను గోత్ర స్వాస్థ్యములోను, బెతేలు అనగా ఎఫ్రాయిూము గోత్ర స్వాస్థ్యములోను విగ్రహములగు దూడలు ప్రతిష్ఠించబడి పూజించి వారు అపవిత్రులైనందున ఆ రెండు గోత్రముల నుండి ఎవరును ముద్రించబడలేదు. వీరి స్థానములో విగ్రహారాధన చేయని లేవీ గోత్రమునుండి, యోసేపు గోత్రము నుండి ముద్రించబడిరి. కనుక దాను గోత్రీకులు, ఎఫ్రాయిూము గోత్రీకులు భద్రత లేని వారై శ్రమలు, మహా శ్రమల కాలములో గడుపుదురు.

**9-17వ. శ్రమల కాలములో రక్షించబడిన అన్యులు:-** 9-12వ. పైన చెప్పబడిన శ్రమల కాలమందు కూడా గొర్రెపిల్ల రక్తములో వస్త్రములను ఉదుకుకొని అన్యులును రక్షించబడుదురు. సంఘకాలమందు రక్షించబడినవారు ఆకాశ మండలములో బహుమానముగా కిరీటములు పొంది పరలోకములో కూర్చుండి తండ్రిని, కుమారుని ఆరాధించుట 4,5 అధ్యాయములలో చూచితిమి. వీరైతే నిలువబడి ఖర్జూరమట్టలు పట్టుకొని దేవునికి గొర్రెపిల్లకు స్తోత్రము చెప్పుచున్నారు. కనుక వీరు సంఘ కాలమునకు చెందినవారు కారని స్పష్టమగుచున్నది. వీరు శ్రమల కాలమందు రక్షించబడిన వారేనని గమనింతము. వీరు స్తుతించిన అంశములు గమనింతము. 1) మహిమ 2) జ్ఞానము, 3) ఘనత 4) శక్తి

5) బలము, 6) కృతజ్ఞతా స్తుతి. 13-17వ. పెద్దలలో ఒకడు తెల్లని వస్త్రము ధరించుకొనిన వీరెవరు అనగా వీరు మహాశ్రమల నుండి వచ్చిన వారని జవాబు చెప్పబడినది. కనుక వీరు శ్రమల కాలములో రక్షించబడినవారే. శ్రమల నుండి వచ్చిన వారనగా శ్రమల కాలములో రక్షించబడి, శ్రమల కాల మధ్యలో గాని మహాశ్రమలకాల చివరకాని మరణించి పరలోకమందలి ఆలయములో ప్రభువును ఆరాధించుచున్నారు. భూమి మీదనుండు యెరూషలేములోని ఆలయముకు అన్యులు వెళ్ళరు. కనుక ఈ ఆరాధన పరలోకములోనే. ప్రక 7:15లో రాత్రింబగళ్ళు అన్నందున ఈ ఆరాధన శ్రమలకాలమందు, వేయి ఏండ్ల పాలనలోను, నిత్యకాలములోను జరుగుచుండును. వీరు మహిమ దేహము కలిగినందున ఆకలి దప్పులు, భాష్ప బిందువులు వుండవు. గొర్రెపిల్ల వీరికి కాపరి. అనగా వీరు ఆయన కాపుదలకు చెందిన మందయే కాని ఆయన పెండ్లి భార్యయైన సంఘమునకు చెందినవారు కారని మరొకసారి స్పష్టమగుచున్నది.

## 8.వ. అధ్యాయము (5+2+2+2+3=13వ).

**అంశము:- ఏడవ ముద్ర విప్పబడుట - నలుగురు దూతలు బూరలను ఊదుట.**

8:1లో ఏడవ ముద్రను విప్పుటతో సంగతులు సమాప్తము కావాలి. ఐదవ వచనములో ఉరుములు, ధ్వనులు, మెరుపులు, భూకంపము కలుగుటతో సమాప్తము కలిగినది. కాని ముందుగా ఏడుగురు దూతలు బూరలు పట్టుకొని నిలువబడిరి. కనుక ముద్రల తీర్పులోనే బూరల తీర్పులు ఇమిడియున్నవి.

**1-5వ. ఏడవ ముద్రను విప్పుట:-** ఏడవ ముద్రను విప్పుటతో ఒక అరగంటసేపు పరలోకమందు నిశ్శబ్దముగా ఉండెను. ఏడవ ముద్రను విప్పుటతో సంగతులు సమాప్తము కావాలి. కాని ఆ తరువాత జరుగబోవు బూరల తీర్పునుగూర్చి అందరు నిశ్శబ్దమైరి. సంఖ్యా. 10:9-10వ. ప్రకారము సునాదసంవత్సరము, పండుగలలోను ఆరాధించుటకు, బలులు అర్పించుటకు, మరియు యుద్ధ సమయములో సైన్యమును పిలుచుటకు బూరలు ఊదబడును.

ఈ క్రింది లేఖనాలు చదవండి.

సమాజమును కూర్చునప్పుడు బూరలు ఊదవలెను గాని ఆర్భాటము చేయవలదు. అహరోను కుమారులైన యాజకులు ఆ బూరలు ఊదవలెను; నిత్యమైన కట్టడనుబట్టి అవి మీ వంశముల పరంపరగా మీకు ఉండును. మిమ్మును బాధించు శత్రువులకు విరోధముగా మీ దేశములో యుద్ధమునకు వెళ్ళునప్పుడు ఆ బూరలు ఆర్భాటముగా ఊదవలెను. అప్పుడు మీ దేవుడైన యెహోవా సన్నిధిని మీరు జ్ఞాపకమునకు వచ్చి మీ శత్రువులనుండి

రక్షింపబడుదురు. మరియు ఉత్సవ దినమందును నియామక కాలములయందును, నెలల ఆరంభములయందును, మీరు దహనబలులనుగాని, సమాధానబలులనుగాని, అర్పించునప్పుడు ఆ బూరలు ఊదవలెను. (సంఖ్యా 10:7-10). పట్టణమందు బాకానాదము వినబడగా జనులకు భయము పుట్టకుండునా? యెహోవా చేయనిది పట్టణములో ఉపద్రవము కలుగునా? (ఆమోసు 3:6వ). కనుక ఇక్కడ బూరలు ఊదుట కలుగబోవు ఉపద్రవములను సూచించును.

**6-7వ. మొదటి దూత బూరను ఊదుట:-** 7వ వచనములో మొదటి దూత బూర ఊదినప్పుడు రక్తముతో మిళితమైన వడగండ్లను అగ్నియు పుట్టి భూమిపైన పడవేయబడెను; అందువలన భూమిలో మూడవభాగము కాలిపోయెను, చెట్లలో మూడవభాగమును కాలిపోయెను, పచ్చగడ్డియంతయు కాలిపోయెను.

మోషే కాలములో నిర్గ 9:22-26లో అలాగు జరిగినది. యెహోవా నీ చెయ్యి ఆకాశమువైపు చూపుము; ఐగుప్తుదేశమందలి మనుష్యులమీదను జంతువులమీదను పొలముల కూరలన్నిటిమీదను వడగండ్లు ఐగుప్తు దేశమంతట పడునని మోషేతో చెప్పెను. మోషే తనకఱ్ఱను ఆకాశమువైపు ఎత్తినప్పుడు యెహోవా ఉరుములను వడగండ్లను కలుగజేయగా పిడుగులు భూమిమీద పడుచుండెను. యోవేలు గ్రంథము 2:30లో అలాగే యెహోవాయొక్క భయంకరమైన ఆ మహాదినము జరుగునని చెప్పబడినది. మరియు ఆకాశమందును భూమియందును మహత్కార్యములను, అనగా రక్తమును అగ్నిని ధూమ స్తంభములను కనుపరచెదను. కనుక ప్రవచన ప్రకారము అలాగే జరుగును. ఏడుగురు యాజకులు పొట్టేలుకొమ్ము బూరలను ఏడు పట్టుకొని, నిలువక యెహోవా మందసమునకు ముందుగా నడుచుచు బూరలు ఊదుచు వచ్చిరి, యోధులు వారికి ముందుగా నడిచిరి, దండు వెనుకటి భాగము యెహోవా మందసము వెంబడి వచ్చెను, యాజకులు వెళ్ళుచు బూరలు ఊదుచు వచ్చిరి (యెహో 6:13-16వ). ఆ దినమున ప్రాకారములు గల పట్టణముల దగ్గరను, ఎత్తయిన గోపురముల దగ్గరను యుద్ధ ఘోషణయు బాకానాదమును వినబడును. (జెఫ 1:14-16వ).

**8-9వ. రెండవ దూత బూరను ఊదుట:-** రెండవ దూత బూర ఊదినప్పుడు అగ్నిచేత మండుచున్న పెద్ద కొండవంటిది ఒక్కటి సముద్రములో పడవేయబడెను. దీని గూర్చిన ప్రవచనమును యిర్మీ 51:25లో చూతుము. సర్వభూమిని నశింపజేయు నాశన పర్వతమా, నేను నీకు విరోధిని ఇదే యెహోవా వాక్కు నేను నీ మీదికి నా చేయి చాపి శిలలపై నుండి నిన్ను క్రిందికి దొరలించుదును. చిచ్చుపెట్టిన కొండవలె ఉండజేతును. సముద్రములోని ప్రాణము గల జంతువులు, ఓడలు నాశనమగుట జరుగును.

**10-11వ. మూడవ దూత బూరను ఊదుట:-** మూడవ దూత బూర ఊదినప్పుడు దివిటీవలె మండుచున్న యొక పెద్ద నక్షత్రము ఆకాశమునుండి రాలి నదుల మూడవ భాగముమీదను నీటిబుగ్గలమీదను పడెను. ఆ నక్షత్రమునకు మాచిపత్రియని పేరు. అందువలన నీళ్లలో మూడవభాగము మాచిపత్రియాయెను; నీళ్లు చేదైపోయినందున వాటి వలన మనుష్యులలో అనేకులు చచ్చిరి

నిర్గ 7:19లోను ఈలాగు జరిగినది. యెహోవా మోషేతో ఇట్లనెను, నీవు అహరోనుతో నీ కఱ్ఱను పట్టుకొని ఐగుప్తు జలములమీద, అనగా వారి నదుల మీదను వారి కాలువల మీదను, వారి చెరువుల మీదను, వారి నీటిగుంటలన్నిటి మీదను నీ చెయ్యి చాపుము; అవి రక్తమగును; ఐగుప్తు దేశమందంతటను మ్రానుపాత్రలలోను రాతి పాత్రలలోను రక్తము ఉండునని అతనితో చెప్పుమనెను.

**12-13వ. నాల్గవ దూత బూరను ఊదుట:-** నాలుగవ దూత బూర ఊదినప్పుడు సూర్యచంద్ర నక్షత్రములలో మూడవ భాగము చీకటి కమ్మునట్లును, పగటిలో మూడవ భాగమున సూర్యుడు ప్రకాశింపకుండునట్లును, రాత్రిలో మూడవభాగమున చంద్ర నక్షత్రములు ప్రకాశింపకుండునట్లును వాటిలో మూడవ భాగము కొట్టబడెను.

యోవేలు గ్రంథము 2:31లోను ఈలాగు జరిగినది. యెహోవా యొక్క భయంకరమైన ఆ మహాదినము రాకముందు సూర్యుడు తేజోహీనుడగును, చంద్రుడు రక్తవర్ణమగును. కనుక సూర్య చంద్ర నక్షత్రములు చీకటి కమ్ముట ఇప్పుడు కూడా జరుగును. లూకా 21:25. సూర్య చంద్ర నక్షత్రములలో సూచనలును, భూమిమీద సముద్రతరంగముల ఘోషవలన కలవరపడిన జనములకు శ్రమయు కలుగునని ప్రభువైన యేసు చెప్పుటను గమనించగలము.

13వ.లో నేను చూడగా ఆకాశమధ్యమున ఒక పక్షిరాజు ఎగురుచు --బూరలు ఊదబోవుచున్న ముగ్గురు దూతల బూరల శబ్దములనుబట్టి భూనివాసులకు అయ్యో, అయ్యో, అయ్యో,(8అ.లో రెండు శ్రమలు, 11అ. లో ఒక శ్రమను గూర్చి చెప్పబడినది) అని గొప్ప స్వరముతో చెప్పుట వింటిని.

## 9.వ. అధ్యాయము (11+10=21వ).

**అంశము:- మిడతలు, గుర్రపు రౌతుల వలన హాని.**

**1-11వ. ఐదవ దూత బూర ఊదుట, మిడతల వలన హాని:-** ఐదవ దూత బూర ఊదినప్పుడు ఆకాశము నుండి భూమి మీదకు రాలిన ఒక నక్షత్రము కనబడెను. అగాధము యొక్క తాళపు చెవులు అతనికి ఇవ్వబడెను.

1) ఆకాశము నుండి భూమి మీదకు రాలిన ఒక నక్షత్రము:- నక్షత్రములు బైబిలులో దూతలకు, మనుష్యులకు, యేసు ప్రభువుకు సాదృశ్యములు.

దూతలకు సాదృశ్యము:- యోబు 38:7 ఉదయ నక్షత్రములు ఏకముగా కూడి పాడినప్పుడు దేవదూతలందరును ఆనందించి జయధ్వనులు చేసినప్పుడు దాని మూలరాతిని వేసినవాడెవడు? యెషయా 14:12 తేజోనక్షత్రమా, వేకువచుక్కా, నీవెట్లు ఆకాశమునుండి పడితివి? జనములను పడగొట్టిన నీవు నేలమట్టమువరకు ఎట్లు నరకబడితివి? (నక్షత్రము సాతానుకు గురుతు).

మనుష్యులకు సాదృశ్యములు:- ప్రక. 1:20- నా కుడిచేతిలో నీవు చూచిన యేడు నక్షత్రములను గూర్చిన మర్మమును, ఆ యేడు సువర్ణ దీపస్తంభముల సంగతియు వ్రాయుము. ఆ యేడు నక్షత్రములు ఏడు సంఘములకు దూతలగు మనుష్యులు.

యేసుప్రభువుకు సాదృశ్యములు:- ప్రక 22:16 సంఘముల కోసము మీకు సాక్ష్యమిచ్చుటకు యేసు అను నేను నా దూతను పంపియున్నాను. నేను దావీదు వేరుచిగురును సంతానమును, ప్రకాశమానమైన వేకువచుక్కయునైయున్నాను.

ఈ భాగమందు నక్షత్రము ఆకాశమునుండి తాళపుచెవులతో పంపబడిన ఒక దూతను ప్రక 20:1లో పాతాళము తెరచి సాతానును బంధించిన దూతగా తలంచగలము. కనుక దూతలు మంచివారైన చెడినవారైనను దేవుడు వారిని వాడుకొనగలడు.

2) అగాధము:- లూకా 8:31లో యేసు నీపేరేమని వాని నడుగగా, చాల దయ్యములు వానిలో చొచ్చి యుండెను గనుక, వాడు తన పేరు సేన అని చెప్పి, పాతాళము లోనికి పోవుటకు తమకు ఆజ్ఞాపింపవద్దని ఆయనను వేడుకొనెను. కనుక పాపము చేసిన దూతలు పాతాళమునకు వెళ్ళుదురు. కటిక చీకటిగల బిలము, అగాధము, పాతాళము పాపము చేసిన దూతలను బంధించు స్థలములు. కనుక అగాధము నుండి బయటకు వచ్చిన మిడతలు బంధకములో నున్న దురాత్మలని తలంచాలి.

3) ఈ మిడుతలు, తేళ్ళు బలము కలిగి తోకలచేత మనుష్యులకు హాని చేయుట, రూపమునకు గుఱ్ఱమువలె నుండుట, వాటి రెక్కల ధ్వని యుద్ధమునకు పరుగెత్తునట్టి విస్తారమైన గుఱ్ఱపు రథముల ధ్వనివలె ఉండుట, స్త్రీల తలవెండ్రుకల వంటి తలవెండ్రుకలు కలిగియుండుట, వాటి పండ్లు సింహపు కోరలవలె నుండుట మనుష్య ముఖము కలిగినవి అని చెప్పబడినవి. చెట్లకు హాని చేయక మనుష్యులకు మాత్రమే ఐదు నెలల వరకు హాని చేయునవి. బాధ కలుగుట తప్ప, మనుష్యులు మరణమును వెదకినను వారికి మరణము సంభవించదు. దయ్యములు, దురాత్మలు మత్త 12:22లో గ్రుడ్డితనము మూగతనము కలిగించుట, మత్త 13:22లో బాధ కలిగించుట కలదు. అలాగే లూకా 4:35లో

పడద్రోయుట, లూకా 8:26లో బట్టలు తొడుగుకొనకుండా సమాధులలో నివాసము చేయుసట్లు చేయుట, లూకా 9:42లో నురుగు కార్చుకొనునట్లు చేయుట, గాయపరచుకొనునట్లు చేయుట కలదు. కనుక దురాత్మలు దేవుని సెలవుతో శరీరము, మనస్సునకు శ్రమలను కలిగించగలవు.

వీటి పైనున్న రాజుకు నాశనము చేయువాడని అర్థమిచ్చు అపోల్లోయోను అను పేరు కలదు. నాశనము చేయువాడని అర్థమిచ్చు పేరుగల రాజు వీటికి అధిపతి కనుక ఇవి దురాత్మలే. సామెతలు 30:27లో మిడుతలకు రాజు లేదు అయినను అవన్నియు పంక్తులు తీరి సాగిపోవును అని వున్నది. మామూలు మిడతలు గడ్డికి హాని చేయునే గాని మనుష్యులకు హాని చేయవు. కనుక రాజును కలిగి, మనుష్యులకు హానిచేయు ఈ మిడతలు మామూలు మిడతలు కాక దురాత్మల సమూహములేనని దేవుని సెలవుతో మనుష్యులను బాధపరచుచున్నవని తేటపడుచున్నది.

**యోవేలు 2:1-11వ.** గమనించండి:- సీయోను కొండమీద బూరా ఊదుడి నా పరిశుద్ధ పర్వతము మీద హెచ్చరిక నాదము చేయుడి. యెహోవా దినము వచ్చుచున్నదనియు అది సమీపమాయెననియు దేశనివాసులందరు వణకుదురుగాక. పర్వతముల మీద ఉదయకాంతి కనబడునట్లు అవి కనబడుచున్నవి. అవి బలమైన యొక గొప్ప సమూహము ఇంతకుముందు అట్టివి పుట్టలేదు ఇక మీదట తరతరములకు అట్టివి పుట్టవు. వాటిముందర అగ్ని మండుచున్నది వాటివెనుక మంట కాల్చుచున్నది అవి రాకమునుపు భూమి ఏదెను వనమువలె ఉండెను. అవి వచ్చిపోయిన తరువాత తప్పించుకొనినదేదియు విడువబడక భూమి యెడారివలె పాడాయెను. వాటి రూపములు గుఱ్ఱముల రూపముల వంటివి రౌతులవలె అవి పరుగెత్తి వచ్చును. రథములు ధ్వని చేయునట్లు కొయ్యకాలు అగ్నిలో కాలుచు ధ్వని చేయునట్లు యుద్ధమునకు సిద్ధమైన శూరులు ధ్వని చేయునట్లు అవి పర్వతశిఖరములమీద గంతులు వేయుచున్నవి. వాటిని చూచి జనములు వేదననొందును. అందరి ముఖములు తెల్లబారును. బలాఢ్యులు పరుగెత్తునట్లు అవి పరుగెత్తుచున్నవి. శూరులు ప్రాకారములను ఎక్కునట్లు అవి గోడలు దాటుచున్నవి. ఇటు అటు తిరుగకుండ అవన్నియు చక్కగా పోవుచున్నవి. ఒకదానిమీద ఒకటి త్రొక్కులాడక అవన్నియు చక్కగా పోవుచున్నవి. ఆయుధములు మీదపడినను త్రోవవిడువవు. పట్టణములో నఖముఖాల పరుగెత్తుచున్నవి. గోడలమీద ఎక్కి యిండ్లలోనికి చొరబడుచున్నవి. దొంగలు వచ్చినట్లు కిటికీలలోగుండ జొరబడుచున్నవి. వాటి భయముచేత భూమి కంపించుచున్నది. ఆకాశము తత్తరించుచున్నది సూర్య చంద్రులకు తేజోహీనత కలుగుచున్నది. నక్షత్రములకు కాంతి తప్పుచున్నది. యెహోవా తన సైన్యమును నడిపించుచు ఉరుమువలె గర్జించుచున్నాడు. ఆయన దండు బహుగొప్పదైయున్నది. ఆయన ఆజ్ఞను నెరవేర్చునది బలముగలది.

యెహోవా దినము బహు భయంకరము, దానికి తాళగలవాడెవడు?

**12-21వ. ఆరవదూత బూరను వూదుట, గుఱ్రపు రౌతుల వలన హాని:-** ఆరవ దూత బూర ఊదగా యూఫ్రటీస్ నది గట్టున బంధించబడిన నలుగురు దూతలు మనుష్యులలో మూడవ భాగమును చంపు నిమిత్తము విడిచిపెట్టబడిరి. వీరు బంధించబడిన వారు కనుక పాపము చేసినవారే. వీరు విడిచి పెట్టబడగా ఇరువది కోట్ల గుఱ్రపు రౌతులు బయలువెడలిరి. వీరి నోట నుండి అగ్ని, ధూమ, గంధకములు బయలువెడలుచుండెను. అగ్ని, ధూమ, గంధకములు బయలు వెడలుట తుపాకుల కాల్పుల వంటిది కావచ్చును. తోకల ద్వారాను ఈ గుఱ్రపు రౌతులు హాని చేయగలవు. ఈ మూడు దెబ్బలకు భూమి మీద నున్న మూడవ భాగము మనుష్యులు చంపబడిరి. భూమి మీద ప్రస్తుతము ఏడువందలకోట్ల జనాభా కలదు. మూడవ భాగము అనగా రెండు వందలకోట్లు. ఒక్కొక్క గుఱ్రపు రౌతు ఇరువది మంది చొప్పున ఇరువది కోట్ల రౌతులు, రెండు వందల కోట్ల మంది మనుష్యులను సులభముగా చంపగలరు. చనిపోక మిగిలిన వారు విగ్రహారాధన చేయుచు, జార, చోర క్రియలు చేయుచు, మారుమనస్సు పొందక హృదయమును కఠినపరచుకొనిరి. వీరు మహా శ్రమల కాలములోను నిలిచి శ్రమలు పొందుదురు.

## 10.వ. అధ్యాయము (7+4=11వ).

**అంశము:- బలిష్ఠుడైన వేరొక దూత - పుస్తకము తినుట - ప్రవచించుట**

**1-7వ. బలిష్ఠుడైన వేరొక దూత:-** 1వ. బలిష్ఠుడైన వేరొక దూత యెష 9:6 ప్రకారము బలవంతుడైన దేవుడగు యేసు - (ఏలయనగా మనకు శిశువు పుట్టెను మనకు కుమారుడు అనుగ్రహింపబడెను. అయన భుజము మీద రాజ్యభారముండును. ఆశ్చర్యకరుడు ఆలోచనకర్త బలవంతుడైన దేవుడు). నిర్గ 3:2-4 లోనున్న యెహోవా దూత యేసే - (ఒక పొద నడిమిని అగ్నిజ్వాలలో యెహోవా దూత అతనికి ప్రత్యక్షమాయెను. అతడు చూచినప్పుడు అగ్ని వలన ఆ పొద మండుచుండెను. గాని పొద కాలిపోలేదు. అప్పుడు మోషే ఆ పొద యేల కాలిపోలేదో నేను అ తట్టు వెళ్లి యీ గొప్ప వింత చూచెదననుకొనెను. దానిని చూచుటకు అతడు ఆ తట్టు వచ్చుట యెహోవా చూచెను. దేవుడు ఆ పొద నడుమనుండి మోషే మోషే అని అతనిని పిలిచెను. అందుకతడు చిత్తము ప్రభువా అనెను. యోహా 5:37. నన్ను పంపిన తండ్రియే నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నాడు; మీరు ఏ కాలమందైనను ఆయన స్వరము వినలేదు; ఆయన స్వరూపము చూడలేదు- (కనుక వినబడిన స్వరము, కనబడిన స్వరూపము యేసుదే) పరలోకమునుండి దిగివచ్చినవాడు యోహా 6:39 ప్రకారము యేసే - (నా యిష్టమును నెరవేర్చుకొనుటకు నేను రాలేదు; నన్ను పంపిన వాని చిత్తము

నెరవేర్చుటకే పరలోకము నుండి దిగి వచ్చితిని). ఆయన మేఘము ధరించుకొని యుండెను – మేఘము ధరించుకొనినవాడు ప్రక 1:7 ప్రకారము యేసే – ఇదిగో ఆయన మేఘారూఢుడై వచ్చుచున్నాడు; ప్రతి నేత్రము ఆయనను చూచును, ఆయనను పొడిచినవారును చూచెదరు; భూజనులందరు ఆయనను చూచి రొమ్ము కొట్టుకొందరు; అవును ఆమేన్.) ఆయన శిరస్సు మీద ఇంద్రధనస్సుండెను – (యెహె 1:28 ప్రకారము శిరస్సు మీద ఇంద్ర ధనస్సు కలవాడు యేసే – (వర్ష కాలమున కనబడు ఇంద్ర ధనస్సు యొక్క తేజస్సువలె దాని చుట్టునున్న తేజస్సు కనబడెను. ఇది యెహోవా ప్రభావ స్వరూప దర్శనము. నేను చూచి సాగిలపడగా నాతో మాటలాడు ఒకని స్వరము నాకు వినబడెను). ఆయన ముఖము సూర్యబింబమువలెను ఆయన పాదములు అగ్ని స్తంభములవలెను ఉండెను. ప్రక 1:15-16వ. ముఖము సూర్య బింబమువలెను ఆయన పాదములు అగ్ని స్తంభములవలెనున్నవాడు యేసే. (ఆయన పాదములు కొలిమిలో పుటము వేయబడి మెరయుచున్న అపరంజితో సమానమై యుండెను; ఆయన కంఠ స్వరము విస్తార జల ప్రవాహముల ధ్వనివలె ఉండెను. ఆయన తన కుడిచేత ఏడు నక్షత్రములు పట్టుకొని యుండెను; ఆయన నోటినుండి రెండంచులుగలవాడియైన ఖడ్గమొకటి బయలు వెడలుచుండెను; ఆయన ముఖము మహా తేజస్సుతో ప్రకాశించుచున్న సూర్యునివలె ఉండెను.)

2వ. ఆయన చేతిలో విప్పబడియున్న యొక చిన్న పుస్తకముండెను – ప్రక 5:5-6 ప్రకారము పుస్తకము చేతిలోనికి తీసికున్నవాడు యేసే. ఆయన తన కుడిపాదము సముద్రము మీదను ఎడమపాదము భూమి మీదను మోపినవాడు. యెష 66:1. ప్రకారము దేవుడే – (యెహోవా ఈలాగు ఆజ్ఞ ఇచ్చుచున్నాడు. ఆకాశము నా సింహాసనము భూమి నా పాదపీఠము.) భూమి మీద పాదము మోపుట అనగా ఆదాము పాపము చేసినందున, భూమి అపవాది వశమునకు పోగా, ఆదామును భూమిని విమోచించిన క్రీస్తు తన పాదమును భూమిమీద మోపుట ద్వారా భూమిని విమోచించుచున్నాడు, స్వాధీనపరచుకొనుచున్నాడు.

3వ.లో సింహము గర్జించునట్లు గొప్ప శబ్దముతో ఆర్భటించువాడు. ప్రక 5:5-6 ప్రకారము యూదా గోత్రపు సింహమగు యేసే. 4వ.లోనున్న ఏడు ఉరుములు పలికిన సంగతులకు ముద్రవేయబడినందున వాటి వివరములు మనకు తెలియదు.

5వ. మరియు సముద్రముమీదను భూమిమీదను నిలిచియున్న ఆ దూత – వధించబడినవాడై తన రక్తమిచ్చి (భూమిని) విమోచించినవాడు యేసే కనుక స్వాధీనపరచుకున్నవాడుగా భూమిపై పాదములు నిలుపుచున్నాడు. పైన చెప్పబడిన వాటిని బట్టి బలిష్ఠుడైన దూత యేసు అని తలంచగలము. 6వ. పరలోకమును అందులో ఉన్న వాటిని, భూమిని అందులో ఉన్నవాటిని, సముద్రమును అందులో ఉన్నవాటిని సృష్టించి.... – హెబ్రీ 1:8-11 ప్రకారము

సృష్టికర్త క్రీస్తే (తన కుమారుని గూర్చియైతే దేవా, నీ సింహాసనము నిరంతరము నిలుచునది; నీ రాజదండము న్యాయార్థమయినది. నీవు నీతిని ప్రేమించితివి దుర్నీతిని ద్వేషించితివి అందుచేత దేవుడు నీతోడివారికంటె నిన్ను హెచ్చించునట్లుగా ఆనందతైలముతో అభిషేకించెను. మరియు ప్రభువా, నీవు ఆదియందు భూమికి పునాది వేసితివి. ఆకాశములు కూడ నీ చేతిపనులే).

7వ. దేవుని మర్మము సమాప్త మగుట అనగా 11-22వ అధ్యాయము వరకు పాప పరిహారము సృష్టి విమోచన కలుగుచున్నది. దేవుడు మానవులను సృజించుట, మానవుడు పాపములో పడుట, పాప పరిహారము చేయుట, సృష్టిని నూతనపరచుట మొదలగు వాటిని గూర్చిన దేవుని మర్మము సమాప్తమగునని దీని భావము.

**8-11వ. పుస్తకము తినుట - ప్రవచించుట:-** పుస్తకమును తినిన తరువాత 11వ.లో నీవు ప్రజలనుగూర్చియు, జనములనుగూర్చియు, ఆయా భాషలు మాటలాడువారిని గూర్చియు, అనేకమంది రాజులనుగూర్చియు మరల ప్రవచింపమని చెప్పుటనుబట్టి ఆ పుస్తకములోని సంగతులు అనగా 11 నుండి 20వ అధ్యాయము వరకు జరుగబోవు శ్రమల గురించి అని గుర్తించగలము. పుస్తకము నోటికి తీపిగనున్నది. దేవుని వాక్యము ఎల్లప్పుడు తేనెకంటే తీపిగానే యుండును. యూదావాడైన యోహాను ఈ సంగతులు యూదులకు కలుగబోవు శ్రమలని గుర్తించుట చేదైన అనుభవము.

## 11.వ. అధ్యాయము (6+7+6=19వ).

**అంశము:- ఆలయము, ఇద్దరు సాక్షులు - ఏడవ దూత బూర వూదుట.**

42 నెలలని 11:2లోను, 13:5లోను, 1260 దినములని 11:3లోను, 12:6లోను, కాలము కాలములు అర్థకాలమని 12:14లో (దానియేలు 9:25చూడండి) చెప్పబడినది. ఈ కాలము ఏడేండ్ల శ్రమల, మహాశ్రమల కాలములోని రెండవ మూడున్నర ఏండ్ల కాలమును సూచించుచున్నది. ఆరవ బూర చివరలో లేదా ఏడవ బూరలోనే మహా శ్రమలకాలమంతా ఇమిడి యున్నది. అనగా టెలిస్కోపు లాగితే మిగిలిన భాగములు కనిపించునట్లు 12-19అ.లోని సంభవములన్ని ఏడవ బూరకాలములో అనగా ఈ మూడున్నర ఏండ్ల కాలములో జరుగునని గమనింతము.

**1-6వ. దేవాలయమును కొలచుట-ఇద్దరు సాక్షులు:-** 1-2వ. ఆలయమును కొలచుట, లెక్కించుట, అనగా ఇశ్రాయేలు ప్రజలలో కొద్దిమందియే శ్రమలకాలమందు తప్పించబడుదురని దీని భావము (ఏడవ అధ్యాయములో చెప్పబడిన 1,44,000 మంది). హేరోదు ఆలయములో నాలుగు ఆవరణములు ఉండెను. 1) ఇశ్రాయేలీయుల ఆవరణము,

2) యాజకుల ఆవరణము 3) అన్యుల ఆవరణము, 4) స్త్రీల ఆవరణము. కాని ఇప్పుడు ఆలయ ప్రాంగణమంతయు కొలత వేయబడక అన్యులకు ఇవ్వబడినది. అనగా అన్యులు స్వతంత్రతగలవారై ఆధిపత్యము కలిగియుందురు. వీరు పరిశుద్ధ పట్టణమును కాలితో త్రొక్కుదురు. అనగా అందులో నివసించు యూదులను మూడున్నర సంవత్సరములు బాధించుదురు.

3-6వ. ఇద్దరు సాక్షులు దేవునిచే అధికారము పొంది మోషే, ఏలీయాలవలె క్రియలు చేయుచు వారికి హాని చేయనుద్దేసించు వారిని దహించి వేయుదురు. మలాకి 3:1-3, 4:1-6, మత్త 11:10-11,13,14, లూకా 1:17, యోహాను 3:29-30 గమనించండి. మలా 3:1 ఇదిగో నాకు ముందుగా మార్గము సిద్ధపరచుటకై నేను నా దూతను పంపుచున్నాను; మత్త 11:10 ఇదిగో నేను నా దూతను నీకు ముందుగా పంపుచున్నాను, అతడు నీ ముందర నీ మార్గమును సిద్ధపరచును, అని బాప్తిస్మమిచ్చు యోహానును గూర్చి చెప్పబడినది. మత్త 11:14 ఈ సంగతి సంగీకరించుటకు మీకు మనస్సుంటే రాబోవు ఏలియా ఇతడే అని వున్నను, లూకా 1:17 ప్రకారము ఏలియా యొక్క ఆత్మ, శక్తిగలవాడే కాని ఏలియా కాదని స్పష్టమగుచున్నది. (ఇశ్రాయేలీయులలో అనేకులను ప్రభువైన వారి దేవుని వైపునకు త్రిప్పును. మరియు అతడు తండ్రుల హృదయములను పిల్లల తట్టునకును, అవిధేయులను నీతిమంతుల జ్ఞానము ననుసరించుటకును త్రిప్పి, ప్రభువు కొరకు ఆయత్తపడియున్న ప్రజలను సిద్ధపరచుటకై ఏలియా యొక్క ఆత్మయు శక్తియు గలవాడై ఆయనకు ముందుగా వెళ్లును). బాప్తిస్మమిచ్చు యోహాను రాబోవు ఏలియా కాదని గుర్తించాలి. మలా 4:5లో యెహోవా నియమించిన భయంకరమైన ఆ మహాదినము రాకమునుపు నేను ప్రవక్తయగు ఏలియాను మీ యొద్దకు పంపుదును అన్నందున నియమించిన భయంకరమైన ఆ మహాదినమైన శ్రమల మహాశ్రమల కాలములో వచ్చినవాడు పాత నిబంధనకాలమందు చనిపోకుండా పరలోకమునకు వెళ్ళిన ప్రవక్తయగు ఏలియానే అయియుండవచ్చును. మలాకి 4:4లో హోరేబు కొండ మీద ఇశ్రాయేలీయులందరి కొరకై నేను నా సేవకుడైన మోషేకు ఆజ్ఞాపించిన ధర్మశాస్త్రమును దాని కట్టడలను విధులను జ్ఞాపకము చేసికొనుడి అన్నందున ధర్మశాస్త్రమును దాని కట్టడలను విధులను జ్ఞాపకము చేయుటకై మోషే వచ్చునని తలంచవచ్చును. వీరు ఒలీవ చెట్లకు పోల్చబడుట, చెట్లు దాని 4:22 ప్రకారము మానవులకు సాదృశ్యమైనందున వీరు మానవులే. వీరు మోషే, ఏలియాలే అనుటకు ఈ రీతిగా ఆస్కారమున్నను అలాగు ప్రకటన గ్రంథములో చెప్పబడనందున వారే అని ఖచ్చితముగా చెప్పవల్లపడదు. వీరు గోనెపట్ట అనగా భూమిలో మొలిచిన దానిని ధరించుకొనినందున వీరు భూసంబంధమైన మానవులే అని

నిశ్చయించవచ్చును. వారు సాక్ష్యము చెప్పు అధికారము గలవారు. సాక్ష్యము ముగియు వరకు ఎవరు వారికి హానిచేయలేరు.

**7-13వ. సాక్షుల మరణము, పునరుత్థానము, ఆరోహణము:-** సాక్షము ముగించిన తరువాత అనగా మహాశ్రమల కాలము చివరలో క్రూర మృగము వీరిని చంపెను. కనుక టెలిస్కోపు లాగితే మిగిలిన భాగములు కనిపించునట్లు 12-19 అధ్యాయములలోని సంభవములన్ని అనగా ఈ మూడున్నర ఏండ్ల కాలములో జరుగునవి ఆరవ బూర చివర, ఏడవ బూరకాలములోనే జరుగునని గమనింతము.

మూడున్నర దినముల చివర వీరు పునరుత్థానులై ఆరోహణమైరి.

భూనివాసులందరు వీరి మరణము పునరుత్థానము, ఆరోహణమును చూతురు. (ఈలాగు చూచుట టి.వి. లోనే సాధ్యము. ఇది టివి. గూర్చిన ప్రవచనము).

**14-19వ. ఏడవ దూత బూర ఊదుట:-** 15-17వ. ఏడవ దూత బూర ఊదుటతో గొప్ప శబ్దము కలిగి ఈ లోక రాజ్యము, ప్రభువు రాజ్యము, క్రీస్తు రాజ్యము ఒకటై తరువాత దేవునిచే యుగయుగములు ఏలుట జరుగును, కనుక ఏడవ దూత బూర ఊదుటతో మహా శ్రమల కాలము ముగించబడును. పెద్దలు ఎడతెగక దేవుని స్తుతించుచున్నారు. 18వ. మృతులు తీర్పు పొందుటకును, అనగా 1) నీ దాసులగు నీ నామమునకు భయపడువారికిని తగిన ఫలమునిచ్చుటకును, సమయము వచ్చియున్నదని చెప్పిరి. ఈ ప్రవక్తలు, పరిశుద్ధులు, నీ నామమునకు భయపడి ఫలము పొందువారెవరు. 2) గొప్ప వారేమి కొద్దివారేమి భూమిని నశింపజేయువారు నశింపజేయబడుట అనగా ఏమి? 1థెస్స. 4:13-17లో అదే ప్రకారము యేసునందు నిద్రించినవారిని దేవుడాయనతో కూడ వెంటబెట్టుకొని వచ్చును. మేము ప్రభువు మాటనుబట్టి మీతో చెప్పునదేమనగా, ప్రభువు రాకడవరకు సజీవులమై నిలిచియుండు మనము నిద్రించినవారికంటె ముందుగా ఆయన సన్నిధి చేరము. ఆర్భాటముతోను, ప్రధాన దూతశబ్దముతోను, దేవుని బూరతోను పరలోకము నుండి ప్రభువు దిగివచ్చును; క్రీస్తునందుండి మృతులైన వారు మొదట లేతురు. ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము వారితో కూడ ఏకముగా ప్రభువును కలిసికొనుటకు ఆకాశమండలమునకు మేఘములమీద కొనిపోబడుదుము. పై వచనాలను బట్టి సంఘము అనగా నూతన నిబంధన కాల పరిశుద్ధులు దేహములు మార్పుచెంది నాల్గవ అధ్యాయ ప్రారంభములో ప్రభువుతోనున్నారు. వీరు క్రీస్తునందుండి మృతులైనవారు కనుక వీరిలో పాత నిబందన భక్తులు లేరు. మత్త 11:13 యోహాను కాలము వరకు ప్రవక్తలందరును ప్రవచించుచు వచ్చిరి; అనగా యోహాను పాత నిబంధన కాల చివరి ప్రవక్త. కనుక 18వ.లో నున్న ప్రవక్తలు, పరిశుద్ధులు ఆదాము మొదలు బాప్తిస్మమిచ్చు యోహాను వరకు వున్న పాతనిబంధన భక్తులే. పాత నిబంధన భక్తుల తీర్పు, బహుమానములు పొందుట శ్రమల

కాలము తరువాత నుండును. యోహా 3:29 ప్రకారము యోహాను గొర్రెపిల్ల పెండ్లిలో భార్యగా కాక స్నేహితుడుగా నున్నందున పాతనిబంధన భక్తులు గొర్రెపిల్ల వివాహ సమయములో పరదైసులోనున్న శరీరముతో పాల్గొనెదరు. (పెండ్లికుమార్తె గలవాడు పెండ్లి కుమారుడు; అయితే నిలువబడి పెండ్లి కుమారుని స్వరము వినెడి స్నేహితుడు ఆ పెండ్లి కుమారుని స్వరము విని మిక్కిలి సంతోషించును; ఈ నా సంతోషము పరిపూర్ణమై యున్నది). అలాగే దేవుని యందు లేని పాత నిబంధన వారు వేయి ఏండ్ల కాల చివరలో ప్రక 20:14-15 ప్రకారము నరక పాత్రులగుదురు. యోబు 19:25-27లో నా విమోచకుడు సజీవుడనియు, ఆయన భూమి మీద నిలుచునని నేను ఎరుగుదును. ఈలాగు నా శరీరము చీకిపోయిన తరువాత శరీరముతో నామట్టుకు నేనే కన్నులారా ఆయనను చూతును. కనుక పాతనిబంధనకాల భక్తుల పునరుత్థానము, బహుమానములు పొందుట క్రీస్తు భూమి మీదకు వచ్చిన తరువాత భూమిమీదనే జరుగును.

## 12.వ. అధ్యాయము (6+6+5=17వ).

**అంశము:- ఐదు రూపముల ద్వారా వర్తమానము**

**1-6వ. మూడు రూపములు:-** 1-2వ 1) మొదటి రూపమగు సూర్యుని ధరించుకొనిన యొక స్త్రీ:- సూర్యుని ధరించుకొనిన యొక స్త్రీ ఆమె పాదముల క్రింద చంద్రుడును శిరస్సు మీద నక్షత్రముల కిరీటమున్నది. ఆది 37:9 ప్రకారము సూర్యుని ధరించుకొని నక్షత్రముల కిరీటమున్న స్త్రీ యాకోబు సంతతియైన ఇశ్రాయేలు జనాంగమునకు సాదృశ్యము. ఆది 37:9- యాకోబు ఇంకొక కలకని తన సహోదరులకు తెలియచేసి ఇదిగో నేను మరియొక కలకంటిని; అందులో సూర్య చంద్రులును పదకొండు నక్షత్రములును నాకు సాష్టాంగపడెనని చెప్పెను. ఇశ్రాయేలు జనాంగము వివాహమైన దేవుని భార్యగా యిర్మీయా గ్రంథములో 2:2-3లో పోల్చబడినది. (యోహాను సెలవిచ్చునదేమనగా నీవు అరణ్యములోను, విత్తనములు వేయదగని దేశములోను, నన్ను వెంబడించుచు నీ యవనకాలములో చూపిన వైవాహిక ప్రేమను నేను జ్ఞాపకము చేసికొనుచున్నాను. అప్పుడు ఇశ్రాయేలు యెహోవాకు ప్రతిష్ఠిత జనమును, ఆయన రాబడికి ప్రథమ ఫలమును ఆయెను). కొందరు ఈమె సంఘము అనుచున్నారు. కాని ప్రక 12:2 వచన ప్రకారము ఆమె గర్భిణియై ప్రసవ వేదనపడుచు ఆ నొప్పులకు కేకలు వేయుచుండెను గనుక ఈ స్త్రీ వివాహిత. సంఘము 1 కొరింథీ 11:2 చెప్పబడినట్లు ప్రధానము చేయబడిన కన్యకయే కాని ఇంకను వివాహము కాలేదు. ప్రక 19వ అ.లో సంఘమునకు గొర్రెపిల్లయైన క్రీస్తుతో వివాహము

చేయబడును. కనుక వివాహమైన ఈమె ఇశ్రాయేలు జనాంగమునకు సాదృశ్యమే కాని సంఘమునకు సాదృశ్యము కాదు.

3-4వ. 2) రెండవ రూపమగు మహా ఘటసర్పము:- ప్రకటన 12:9 - కాగా సర్వలోకమును మోసపుచ్చుచు, అపవాదియనియు సాతాననియు పేరుగల ఆదిసర్పమైన ఆ మహాఘటసర్పము పడద్రోయబడెను. అది భూమి మీద పడద్రోయబడెను. దాని దూతలు దానితోకూడ పడద్రోయబడిరి. ప్రక 20:2- అతడు ఆదిసర్పమును, అపవాది, సాతానను ఆ ఘటసర్పమును... పై వచనాలలో అపవాది అని, సాతానని పేరుగల ఆదిసర్పమైన ఆ మహా ఘటసర్పము అన్నందున మహాఘటసర్పము సాతానే.

5వ. 3) మూడవ రూపమగు మగ శిశువు:- సమస్త జనములను ఇనుపదండముతో ఏలనైయున్న యొక మగ శిశువును ఆమె కనగా, ఆమె శిశువు దేవుని యొద్దకును ఆయన సింహాసనము నొద్దకును కొనిపోబడెను. ప్రభువైన యేసు పునరుత్థానుడై తండ్రియైన దేవుని యొద్దకు వెళ్ళాడు. ప్రక 19:15వ.లో జనములను కొట్టుటకై ఆయన (యేసు) నోటనుండి వాడిగల ఖడ్గము బయలు వెడలుచున్నది. ఆయన యినుప దండముతో వారిని ఏలును, వేయి ఏండ్ల కాలములో ఇనుప దండముతో ఏలువాడును యేసు ప్రభువేకాని మరెవరు కాదు.

6వ. ఆ స్త్రీ అరణ్యమునకు పారిపోయెను; అచ్చట వారు వెయ్యిన్ని రెండువందల అరువది దినములు ఆమెను పోషింపవలెనని దేవుడామెకు ఒక స్థలము సిద్ధపరచియుంచెను. దీని వివరములు 13-17 వచనాల ధ్యానములో చూడగలము.

**7-12వ. నాల్గవ రూపమగు మిఖాయేలుకు అపవాదికి జరిగిన యుద్ధము:-** మిఖాయేలుతో దూతలున్నారు కనుక మిఖాయేలు ప్రధాన దూతయే. అలాగే అపవాదితో దూతలున్నారు. అపవాదియు ప్రధాన దూతయే. శ్రమల మహాశ్రమల మధ్య కాలములో వీరిద్దరిమధ్య పరలోకములో యుద్ధము జరిగినది. వీరిద్దరే కాక గాబ్రియేలు కూడా మరొక ప్రధాన దూతయే. ముగ్గురికి దూతలున్నందున అపవాది మరియు తనతోనున్న మూడవ భాగము దూతలు కూడా క్రింద పడిరి. అప్రమాన గ్రంథములగు అపొక్రిపలో 1) రఫాయేలు, 2) ఉరీయేలు అను మరి ఇద్దరు ప్రధాన దూతులున్నారని చెప్పబడినది. అపవాదిని గూర్చి చెప్పబడిన పది అంశములు చూతము. యెహె 28:13615...1) దేవుని తోటయగు ఏదెనులో నీవుంటివి. 2) అమూల్య రత్నములతోను బంగారముతోను నీవు అలంకరింపబడియున్నావు. 3) నీవు సృజించబడిన దినమున (మూలభాషలో)/ నియమింపబడిన దినమున పిల్లన గ్రోవులు వాయించువారును నీకు సిద్ధమైరి. అభిషేకము నొందిన కెరూబువై యొక ఆశ్రయముగా నీవుంటివి; అందుకే నేను నిన్ను నియమించితిని. దేవునికి ప్రతిష్ఠింపబడిన పర్వతము మీద నీవుంటివి. కాలుచున్న రాళ్ళ మధ్యను నీవు

సంచరించుచుంటివి. నీవు సృజించబడిన దినము / నియమింపబడిన దినము మొదలుకొని 4) పాపము నీయందు కనబడు వరకు ప్రవర్తన విషయములో నీవు యథార్థవంతుడవుగా ఉంటివి. యెష 14:12-14-- తేజోనక్షత్రమా, వేకువచుక్కా, నీవెట్లు ఆకాశము నుండి పడితివి? జనములను పడగొట్టిన నీవు నేలమట్టమువరకు ఎట్లు నరకబడితివి? నేను ఆకాశమున కెక్కిపోయెదను దేవుని నక్షత్రములకుపైగా నా సింహాసనమును హెచ్చింతును, ఉత్తర దిక్కున నున్న సభాపర్వతముమీద కూర్చుందును, మేఘమండలము మీది కెక్కుదును, 5) మహోన్నతునితో నన్ను సమానునిగా చేసికొందును అని నీవు మనస్సులో అనుకొంటివి గదా? నీవు పాతాళమునకు నరకములో ఒక మూలకు త్రోయబడితివే అని వ్రాయబడినది. ఈ తీర్పు మానవ సృష్టి ముందు అపవాదిలో పాపము కన్పించినప్పుడు దేవుడు తీర్చిన తీర్పు. కాని 6) యోబు 1:6,2:1లో అపవాది దేవదూతలతో కూడా పరలోకములోనున్న ప్రభువు యొద్దకు వెళ్ళుచున్నాడు. కనుక నరకమునకు ఇంకను వెళ్ళలేదని, ఎఫే 2:2-3వ. ప్రకారము 7) వాయుమండల అధిపతిగానుండి అప్పుడప్పుడు పరలోకమునకు వెళ్ళు స్వతంత్రత కలిగియున్నాడని తలంచాలి. కాని 8) ఇప్పుడు జరుగు యుద్ధమునుబట్టి పరలోకమునకు వెళ్ళు స్వతంత్రత కోల్పోయి భూమి మీదకు పడవేయబడుచున్నాడు. 9) ప్రక 20:1-4వ. ప్రకారము వేయి ఏండ్ల కాలములో అగాధములో వేయబడి 10) చివరగా ప్రక 20:10లో నరకములో వేయబడును.

**13-17వ. ఐదవ రూపమగు శేషించిన ఆమె సంతానము:-** 13-14వ. రోమా 9:7-- అబ్రాహాము సంతానమైనంత మాత్రముచేత అందరును పిల్లలు కారు గాని ఇస్సాకువల్లనైనది నీ సంతానము అనబడును, జకర్యా 13:9-- ఆ మూడవ భాగమును నేను అగ్నిలో నుండి వెండిని బంగారమును శోధించినట్లు వారిని శోధింతును; వారు నా నామమునుబట్టి మొఱ్ఱపెట్టగానేను వారి మొఱ్ఱను ఆలకింతును. వీరు నా జనులని నేను చెప్పుదును, యెహోవా మా దేవుడని వారు చెప్పుదురు. కనుక ఈ స్త్రీ ఇశ్రాయేలు జనాంగమే. ద్వితీ. 32:11 -- పక్షిరాజు తన గూడురేపి తన పిల్లలపైని అల్లాడుచు రెక్కలు చాపుకొని వాటిని పట్టుకొని తన రెక్కలమీద వాటిని మోయునట్లు యెహోవా వానిని నడిపించెను. కనుక దేవుడు వీరిని రహస్య స్థలములో కాపాడును. గద్ద రెక్కలతో మోసికొని పోవుట విమానములపై పోవుట కాబోలు. కాలము, కాలములు, అర్థకాలము ఆరవ వచనములో చూచిన 1260 దినములకు అనగా మూడున్నర సంవత్సరములకు సమానము. 15-16వ. కావున ఆ స్త్రీ, ప్రవాహమునకు కొట్టుకొని పోవలెనని ఆ సర్పము తన నోటినుండి నీళ్ళు నదీప్రవాహముగా ఆమె వెనుక వెళ్లగ్రక్కెనుగాని భూమి ఆ స్త్రీకి సహకారియై తన నోరు తెరచి ఆ ఘటసర్పము,

గ్రక్కిన ప్రవాహమును మింగివేసెను. సర్పము తన నోటినుండి నదీ ప్రవాహముగా ఆమె వెనుక వెళ్లగ్రక్కిన నీరు దుర్బోధయే. భూమి ఆ స్త్రీకి సహకారియై తన నోరు తెరచి ఆ ఘటసర్పము, తన నోటనుండి గ్రక్కిన ప్రవాహమును మింగివేయుట అనగా భూమిపై వారు గతములో నేర్చుకొనిన సత్యమైన బోధనుబట్టి దుర్బోధను లక్ష్యపెట్టరు.

17వ. 5) ఆమె సంతానములో శేషించిన వారు అనగా వీరు శ్రమల కాలమందు రక్షించబడిన యూదులు, మరియు ధర్మశాస్త్ర ప్రకారము నిష్టగా జీవించిన యూదులు. ప్రక 7:15లో సింహాసనాసీనుడైనవాడు తానే తన గుడారము వారిమీద కప్పును. అపవాది మహాశ్రమల కాల చివరలో జరుగు హార్ మేగిద్దోను యుద్ధము వీరితో చేయబయటకు వెళ్ళును.

## 13.వ. అధ్యాయము (10+8=18వ).

**అంశము:- ఆరు, ఏడవ రూపములగు క్రూర మృగములు.**

**1-10వ. ఆరవ రూపమగు సముద్రము నుండి పైకి వచ్చిన క్రూర మృగము:-**

1-2వ. పది కొమ్ములు, కొమ్ములమీద పది కిరీటములు మరియు ఏడు తలలు తలలమీద దేవదూషణకరమైన పేళ్లను గల యొక క్రూర మృగము సముద్రములో నుండి పైకి వచ్చెను. కిరీటము రాజరికమును అనగా అధికారమును సూచించును. ఏడు తలలు ప్రపంచమును పాలించిన ఏడు సామ్రాజ్యములు. 1) ఐగుప్తు (క్రీ.పూ. 2500-1400), 2) అశ్శూరు (క్రీ.పూ. 900-606), 3) బబులోను (క్రీ.పూ 606-536), 4) మాదీయ-పారసీక (క్రీ.పూ 536-330), 5) గ్రీకు (క్రీ.పూ 330-31), 6) రోమా (క్రీ.పూ. 31- క్రీ.శ. 395), పోలియుండెను. దాని పాదములు ఎలుగుబంటి పాదముల వంటివి, దాని నోరు సింహపు (బబులోను) నోరు వంటిది. చిరుతపులి (గ్రీకు), ఎలుగుబంటి (మాదీయ-పారసీక), క్రూర మృగము (రోమా రాజ్యము). ఈ పోలికలు దానియేలు గ్రంథము 7:4-6వ. లో దానియేలు కలలో చూచిన జంతువులను జ్ఞాపకము చేయును. అవి ప్రపంచమును పాలించిన బబులోను, మాదీయ పారశీక, గ్రీకు, రోమా సామ్రాజ్యములను సూచించునని దానియేలు గ్రంథ ధ్యానమందు చూతుము. కనుక ఈ మృగము ఒక ప్రపంచ అధికారియైన మనుష్యుడై పైన చెప్పబడిన అన్ని రాజ్యముల లక్షణములు అనగా నెబుకద్నెజరు, అలెక్సాండరు మొదలగు వారి వంటి లక్షణములు కలిగియుండును. సముద్రములో నుండి పైకి వచ్చినందున యెష 57:20 ప్రకారము బురదను, మైలను పైకి తేలజేయు సముద్ర జలములు పాపముతో నిండి అల్లకల్లోలముగా నున్న జనములను సూచించును. కనుక

ఈ ప్రపంచ అధికారి పాపముతో నిండి అల్లకల్లోలముగా నున్న జనములలో నుండి వచ్చువాడు. దానికి ఆ ఘటసర్పము తన బలమును తన సింహాసనమును గొప్ప అధికారమును ఇచ్చెను. ఎఫే 2:2లో (మీరు వాటిని చేయుచు, వాయుమండల సంబంధమైన అధిపతిని, అనగా అవిధేయులైన వారిని ఇప్పుడు ప్రేరేపించు శక్తికి అధిపతిని అనుసరించి, యీ ప్రపంచ ధర్మముచొప్పున మునుపు నడుచుకొంటిరి), సాతాను అధిపతి అని చెప్పబడ్డాడు. అలాగే లూకా 4:6లో (అప్పుడు అపవాది ఆయనను తీసికొనిపోయి, భూలోక రాజ్యములన్నిటిని ఒక నిమిషములో ఆయనకు చూపించి ఈ అధికారమంతయు, ఈ రాజ్యముల మహిమయు నీకిత్తును; అది నాకప్పగింపబడియున్నది, అదెవనికి నేను ఇయ్యగోరుదునో వానికిత్తును) సాతాను అధిపతి అని చెప్పబడ్డాడు. ఈ అధికారమంతయును ఇప్పుడు క్రూర మృగమునకు ఇచ్చుచున్నాడు. తలల మీద దేవ దూషణకరమైన పేరులు కలిగి, ఘట సర్పమైన అపవాదిచే అధికారము పొందినందున ఘటసర్పము anti god గాను, ఈ వ్యక్తిని anti christ, క్రీస్తు విరోధిగాను, 11-18వచనాలలో భూమిలోనుండిపైకి వచ్చిన క్రూర మృగమును anti spirit గాను చూతుము. పది కొమ్ములు, కొమ్ములమీద పది కిరీటములు అంత్యకాలములో వుండబోవు పది రాజ్యముల కూటమితో ఐక్యమైనవాడుగా చూతుము.

3-6వ. భూజనులందరూ ఈ మృగమునకు సాటియైనవాడు లేడని చెప్పుకొనుచు, దాని వెంటవెళ్ళి ఘటసర్పమును నమస్కరించిరి. డంబపు మాటలను దేవదూషణలను పలుకు ఒక నోరు కలిగి, దేవుని దూషించుటకును, ఆయన నామమును, ఆయన గుడారమును, పరలోక నివాసులను దూషించుటకును, నలువదిరెండు నెలలు తన కార్యము జరుపనధికారము కలిగి అది తన నోరుతెరచెను.

7వ. మరియు పరిశుద్ధులతో యుద్ధము చేయను వారిని జయింపను, ప్రతి వంశము మీదను ప్రతి ప్రజమీదను ఆ యా భాషలు మాటలాడు వారిమీదను ప్రతి జనముమీదను అధికారము దానికియ్యబడెను. ఈ విషయము దాని 7:19-21లో ముందుగా చెప్పబడినది. (ఇనుప దంతములును ఇత్తడి గోళ్లను గల ఆ నాలుగవ జంతువు సంగతి దాని బలముకలిగిన ఆ కొమ్ము సంగతియు విచారించితిని. ఈ కొమ్ము పరిశుద్ధులతో యుద్ధము చేయుచు వారిని గెలుచుచుండాయెను). కనుక క్రీస్తు విరోధి పరిశుద్ధులను కూడా జయించును. ఇవి శ్రమల కాల పరిశుద్ధుల ఓర్పు పరీక్షించ బడు దినములు.

8-10వ. భూనివాసులందరును, అనగా జగదుత్పత్తి మొదలుకొని వధింపబడియున్న గొఱ్ఱెపిల్లయొక్క జీవగ్రంథమందు ఎవరి పేరు వ్రాయబడలేదో వారు, ఆ మృగమునకు నమస్కారము చేయుదురు. ఎవడైనను చెరపట్టవలెనని యున్నయెడల వాడు చెరలోనికి

పోవును, ఎవడైనను ఖడ్గముచేత చంపినయెడల వాడు ఖడ్గముచేత చంపబడవలెను; ఈ విషయములో శ్రమల కాల పరిశుద్ధుల ఓర్పును విశ్వాసమును కనబడును.

**11-18వ. ఏడవ రూపమగు భూమిలో నుండి పైకి వచ్చిన క్రూర మృగము:-** 11-12వ. ఈ క్రూర మృగము 16:13,19:20, 20:10లో అబద్ధ ప్రవక్త అని పిలువబడుచున్నాడు. anti spirit గా చూతుము. భూమిలో నుండి పైకి వచ్చిన క్రూర మృగము కనుక పునరుత్థానుడైన వ్యక్తిగా తలంచగలము. 11వ అధ్యాయములో మోషే వంటి కార్యములు చేయువారున్నందున ఈ మృగము మృతులలో నుండి లేచిన వ్యక్తిని పోలియుండును.

13వ. 1) అది ఆకాశము నుండి భూమికి మనుష్యులయెదుట అగ్ని దిగివచ్చునట్టుగా గొప్ప సూచనలు చేయుచున్నది. అగ్ని నాలుకలు విభాగించబడుట పరిశుద్ధాత్ముడు భూమి పైకి వచ్చినప్పుడు అపొ 2వ అధ్యాయములో జరిగినది. 2) ఆ మృగము ఎదుట చేయుటకు తన కియ్యబడిన సూచనల వలన భూనివాసులను మోసపుచ్చుచున్నది. యోహాను 16:13-14లో ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును; ఆయన తనంతట తానే యేమియు బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి ఆయన నా వాటిలోనివి తీసికొని మీకు తెలియజేయును గనుక నన్ను మహిమపరచును. ఈ రెండవ మృగము తనను మహిమపరచుకొనక మొదటి మృగమును మహిమపరచుచున్నందున పైన చెప్పబడిన రెండు కారణముల బట్టి ఈ మృగమును anti spirit అబద్ధ ప్రవక్తగా తలంచుచున్నాము. క్రీస్తు విరోధి ఐరోపా నుండి, అబద్ధ ప్రవక్త ఇశ్రాయేలు దేశము నుండి వత్తురని అనేకులు తలంచుచున్నారు. ఇశ్రాయేలు దేశము నుండి వచ్చినందున మెస్సియా అని ప్రజలు సులభముగా మోసపోగలరు.

14-15వ. కత్తి దెబ్బ తినియు బ్రదికిన యీ క్రూర మృగమునకు ప్రతిమను చేయవలెనని అది భూనివాసులతో చెప్పుచు, ఆ మృగము ఎదుట చేయుటకు తనకియ్యబడిన సూచనల వలన భూనివాసులను మోసపుచ్చుచున్నది. ఇద్దరు సాక్ష్యుల వలె సూచక క్రియలు చేయుచున్నందున భూనివాసులు ఎవరిని నమ్మవలెనో ఎవరిని నమ్మకూడదో అని గలిబిలిలో నుందురు. ప్రతిమకు ప్రాణమిచ్చినందున మానవులు వీరే దేవుడని సులభముగా మోసపోగలరు. ప్రతిమను పూజింప ఆలోచింతురు. 16-18వ. కొద్దివారు గాని గొప్పవారు గాని, ధనికులు గాని దరిద్రులు గాని, స్వతంత్రులు గాని దాసులు గాని, అందరును తమ కుడిచేతి మీదనైనను తమ నొసటియందైనను 666 ముద్ర వేయించుకొనునట్లును, ఆ ముద్ర, అనగా ఆ మృగము పేరైనను దాని పేరిటి సంఖ్యయైనను గలవాడు తప్ప, క్రయ విక్రయములు చేయుటకు మరి యెవనికి అధికారము లేకుండునట్లును అది వారిని బలవంతము చేయుచున్నందున అందరు మోసపోయి పూజింప తీర్మానింతురు.

# 14.వ. అధ్యాయము (5+7+1+3+4=20వ).

అంశము:- దూతల పరిచర్య.

**1-5వ. ముద్రింపబడిన 144 వేలమంది:-** 1-2వ. మరియు నేను చూడగా, ఇదిగో, ఆ గొఱ్ఱెపిల్ల సీయోను పర్వతముమీద నిలువబడియుండెను - ఆ గొఱ్ఱెపిల్ల ఐదవ అధ్యాయ ప్రకారము క్రీస్తు యేసే. ఆయన నామమును ఆయన తండ్రి నామమును నొసళ్లయందు లిఖింపబడియున్న ఈ నూటనలువది నాలుగు వేలమంది ప్రక 7:3-4లో ఇశ్రాయేలు 12 గోత్రములకు చెందినవారని, దేవుని దాసులని చెప్పబడినది. దేవుని దాసులనగా దేవుని సేవ చేయువారు, మహా శ్రమల కాలములో రాజ్య సువార్తను ప్రకటించినవారు. వీరు ఆయనతో కూడ ఉండిరి. మరియు విస్తారమైన జలముల ధ్వనితోను గొప్ప ఉరుము ధ్వనితోను సమానమైన యొక శబ్దము పరలోకములోనుండి రాగా వింటిని. నేను వినిన ఆ శబ్దము వీణలు వాయించుచున్న వైణికుల నాదమును పోలినది. 3-4వ. వారు సింహాసనము ఎదుటను, ఆ నాలుగు జీవుల యెదుటను, పెద్దల యెదుటను ఒక క్రొత్త కీర్తన పాడుచు పరలోకములో ప్రభువుతో నున్నారని తలంచవచ్చును. భూలోకములో నుండి కొనబడిన ఆ నూట నలువది నాలుగు వేలమంది తప్ప మరి ఎవరును ఆ కీర్తన నేర్చుకొనజాలరు. వీరు స్త్రీ సాంగత్యమున అపవిత్రులు కానివారును, స్త్రీ సాంగత్యము ఎరుగని వారు అనగా విగ్రహారాధన, ముఖ్యముగా క్రూర మృగము యొక్క ప్రతిమ అనగా 13 అధ్యాయములో చెప్పబడిన 666 విగ్రహమును మ్రొక్కనివారు. గొఱ్ఱెపిల్ల ఎక్కడికి పోవునో అక్కడికెల్ల పోవుచు ఆయనను వెంబడింతురు; దేవుని ఆజ్ఞలను గైకొనుచు దేవుని కొరకు సాక్షమిచ్చువారు. వీరు దేవుని కొరకును గొఱ్ఱెపిల్లకొరకును ప్రథమ ఫలముగా ఉండుటకై మనుష్యులలోనుండి కొనబడినవారు. 5వ. వీరి నోట ఏ అబద్ధమును కనబడలేదు; వీరు అనింద్యులు. మహా శ్రమల కాలముగించబడి వీరు ప్రభువును పరలోకములో కలసికొని ప్రభువుతో నున్నారని తలంచవచ్చును. స్త్రీ సాంగత్యము ఎరుగని వారు. వీరు కీర్తన పాడుటకు వీణలు వీరికి ఇవ్వబడినవి.

కనుక ఈ అధ్యాయములో మహాశ్రమల కాలములో 15-19,20-22 అధ్యాయములలో జరుగబోవు సంఘటనలు క్లుప్తముగా చెప్పబడినవి. 8వ వచనములో 18 అధ్యాయములో నున్న మహాబబులోను కూలిపోవు విషయము. 9వ వచనములో 13, 17 అధ్యాయములలోని విషయాలు, 10వ వచనములో 15-16 అధ్యాయములోని విషయాలు తెగుళ్ళ విషయాలు, 14-22 వచనాలలో 19వ అధ్యాయములోని హార్ మేగిద్దోను యుద్ధ విషయాలు ప్రస్తావించబడ్డాయి. కనుక ఈ 14వ అధ్యాయము మహాశ్రమల

కాలమగు రెండవ మూడున్నర యేండ్ల కాలములో జరుగబోవు వాటి సారాంశము చెప్పబడినదని గమనించాలి.

**6-12వ. ముగ్గురు దూతలందించిన వర్తమానములు:-** 6-7వ.లో మొదటి దూత భూనివాసులకు, అనగా ప్రతి జనమునకును ప్రతి వంశమునకును ఆయా భాషలు మాటలాడువారికిని ప్రతి ప్రజకును ప్రకటించునట్లు నిత్యసువార్త తీసుకొని ఆకాశము మధ్య ఎగురుచుండెను. ఆయన తీర్పు తీర్చు గడియ వచ్చెను గనుక ఆకాశమును భూమిని సముద్రమును జలధారలను కలుగజేసిన వానికే నమస్కారము చేయుడి అని చెప్పెను. మత్త 24:14లో మరియు ఈ రాజ్య సువార్త సకల జనములకు సాక్షార్థమై లోకమందంతటను ప్రకటింపబడును; అటు తరువాత అంతము వచ్చును అను వచన నెరవేర్పుగా దూతలు సువార్తను ప్రకటించిరి.

మత్త 24:31లో ఆయన గొప్ప బూరతో తన దూతలను పంపును. వారు ఆకాశము యొక్క నలుదిక్కులనుండి ఆయన ఏర్పరచుకొనినవారిని పోగుచేతురు అను మాటనుబట్టి శ్రమలు మహాశ్రమల కాలములోను ఆ తరువాతను దూతలకు బూరతో పరిచర్య ఉండుట గమనించాలి. క్రూర మృగము, ఘట సర్పము, ప్రతిమ ప్రజలందరిచే నమస్కరించబడుచుండగా, సృష్టికర్తయగు దేవునికి మాత్రమే నమస్కరించాలని ఈ దూత చెప్పుటను బట్టి భూలోకములో మహా గొప్ప గందరగోళము ఏర్పడును.

8వ.లో రెండవ దూత ప్రకటించిన మహాబబులోను కూలిపోవు వివరములు 18 అధ్యాయములో ధ్యానించెదము.

9-12వ.లో మూడవ దూత చెప్పుట 9వ లో చెప్పబడిన క్రూరమృగము విషయము 17వ అధ్యాయములో వివరముగా ధ్యానించెదము. 10 వచనములో చెప్పబడిన తెగుళ్ళ విషయములో 15-16 అధ్యాయములలో ధ్యానించెదము.

**13వ. క్రీస్తునందుండి మృతులైనవారి ధన్యత:-** ఇప్పటినుండి అను మాటనుబట్టి మహాశ్రమల కాలములో మృతిచెందువారు ధన్యులు అని గమనించాలి. వారు శ్రమలు, మహాశ్రమల కాలములోని ప్రయాసల నుండి విముక్తి పొందిరి.

**14-16వ. భూమి మీద పైరు కోయబడుట:-** భూమిపై అంతట నున్నవారు అన్యులైనందున ఈ పైరు అన్యులను సూచించుచున్నది. మత్త 25:31-41లో చెప్పబడిన జనాంగముల తీర్పు ఇదియే. యోవేలు 3:12-14లో నలుదిక్కులనున్న అన్యజనులకు తీర్పు తీర్చుటకై నేను యెహోషాపాతు లోయలో ఆసీనుడనగుదును; అన్యజనులు లేచి అచ్చటికి రావలెను పైరు ముదిరినది, కొడవలిపెట్టి కోయుడి; గానుగ నిండియున్నది; తొట్లు పొర్లి పారుచున్నవి, జనుల దోషము అత్యధికమాయెను, మీరు దిగి రండి. తీర్పు తీర్చు లోయలో రావలసిన

యెహోవా దినము వచ్చేయున్నది; తీర్పుకై జనులు గుంపులు గుంపులుగా కూడియున్నారు అని చెప్పబడిన మాటలు ఈ తీర్పును సూచించుచున్నవి. ప్రకటన 16:14-15లో సర్వాధికారియైన దేవుని మహాదినమున జరుగు యుద్ధమునకు లోకమంతట ఉన్న రాజులను పోగుచేయవలెనని వారియొద్దకు బయలువెళ్ళి హెబ్రీ భాషలో హార్ మెగిద్దోనను చోటుకు వారిని పోగుచేసెను. 16వ. లో చెప్పబడినట్లు మేఘము మీద ఆసీనుడైయున్నవాడు తన కొడవలి భూమిమీద వేయగా భూమి పైరు కోయబడెను. ఈ మేగిద్దో లోయ ఇశ్రాయేలు దేశము యొక్క మధ్య భాగనుందు కర్మేలు పర్వతమునకు తూర్పు వైపున నున్నది. ఇది యెజ్రయేలు లోయ అని, హార్ మెగిద్దోనని, యెహోషాపాతు లోయ అని పిలువబడుచున్నది. ప్రకటన 19:11-20లో చెప్పబడిన హార్ మేగిద్దోను యుద్ధము ఇదియే.

17-19వ. ద్రాక్షా పండ్ల కోత:- భూమిపై నున్న ద్రాక్షా పండ్లు కోయబడుట - యెషయా 5:1-7వ ప్రకారము ద్రాక్షావల్లి ఇశ్రాయేలు జనాంగమును సూచించుచున్నది. కనుక ఈ ద్రాక్షా పండ్ల కోత దేవునికి అవిధేయులై క్రీస్తు విరోధిని వెంబడించు ఇశ్రాయేలీయులు హార్ మేగిద్దోను యుద్ధములో సంహరించబడుటను సూచించుచున్నది. 20వ. ఆ ద్రాక్షల తొట్టి పట్టణమునకు వెలుపల త్రొక్కబడెను; నూరు కోసుల దూరము గుఱ్ఱముల కళ్ళెము మట్టుకు ద్రాక్షల తొట్టిలో నుండి రక్తము ప్రవహించెను. పట్టణమనగా యెరూషలేము పట్టణము. నూరు కోసులనగా 200 మైళ్ళు. ఇశ్రాయేలు దేశమంతయు అనగా క్రిందనున్న ఎదోమునుండి పైనున్న తూరు, సీదోనులవరకు 200 మైళ్ళు. కనుక దేశమంత రక్తపాతముండును. ఈ హార్ మేగిద్దోను యుద్ధము చెందిన వివరములను 19 అ. చివరలో గమనించండి.

## 15.వ. అధ్యాయము (4+4=8వ).

**అంశము:- ఏడు తెగుళ్ళ పాత్రలు - స్తుతికి పాత్రుడైన ప్రభువు**

ఈ అధ్యాయములో పరలోకములో కనిపించిన గొప్ప సూచనలోని రెండు భాగములలో 1-4వ. లో మొదటి భాగము సంతోషకరమైనది. 5-8వ.లో రెండవ భాగము శ్రమలతో కూడినది.

**1-4వ. ఏడు తెగుళ్ళ పాత్రలు - స్ఫటిక సముద్రము:-** 1వ. ఆశ్చర్యమైన మరియొక గొప్ప సూచన పరలోకమందు చూచితిని. అదేమనగా, ఏడు తెగుళ్లు చేత పట్టుకొనియున్న యేడుగురు దూతలు. ఇవే కడవరి తెగుళ్లు; వీటితో దేవుని కోపము సమాప్తమాయెను. 15-19అ.లలో నున్న తెగుళ్లు తీర్పులు, ఏడు నాశనములు అన్నియు కలిసి దేవుని కోపము సమాప్తము చేయుటలో ఇమిడియున్నవి.

2-3వ. మరియు అగ్నితో కలిసియున్న స్ఫటికపు సముద్రము వంటిది ఒకటి నేను చూచితిని. ఆ క్రూర మృగమునకును దాని ప్రతిమకును దాని పేరుగల సంఖ్యకును లోబడక వాటిని జయించినవారు దేవుని వీణలుగలవారై, ఆ స్ఫటికపు సముద్రము నొద్ద నిలిచి యుండుట చూచితిని. ముందుగా నాల్గవ అధ్యాయములో గాజు వంటి సముద్రమును చూచితిని. అది ఇక్కడ అగ్నితో కలిసిన స్ఫటికపు సముద్రముగా నున్నది. అగ్నివంటి మహాశ్రమ అని పేతురులో నున్నది (1పేతు 4:12వ. గమనించండి. ప్రియులారా, మిమ్మును శోధించుటకు మీకు కలుగుచున్న అగ్నివంటి మహాశ్రమను గూర్చి మీకేదో యొక వింత సంభవించినట్లు ఆశ్చర్యపడకుడి). కనుక ఇది మహాశ్రమల కాలమును చూపుచున్నది. (గతములో 6:9-10; 7:14,13:15, వచనాలను ధ్యానించితిమి).

స్ఫటికపు సముద్రమునొద్ద నిలిచియున్నవారు:- క్రూరమృగమునకు దాని ప్రతిమకును దాని పేరు గల సంఖ్యకును లోబడక వాటిని జయించినవారు. జయించుట అనగా క్రూరమృగమునకును దాని ప్రతిమకును దాని పేరుగల సంఖ్యకును లోబడనివారు. వీరు బహుషా శ్రమల కాలములో హతసాక్షులయినవారు కావచ్చును. దేవుని వీణలు గలవారు. ఒకవేళ దేవుడు వీరికి వీణలను బహుకరించియుండవచ్చును. గలతీ 4:19-- నా పిల్లలారా, క్రీస్తు స్వరూపము మీయందేర్పడు వరకు మీ విషయమై మరల నాకు ప్రసవవేదన కలుగుచున్నది. 4వ. వారు ప్రభువా, దేవా, సర్వాధికారీ, అనుచున్నారు. రోమా 9:5 ప్రకారము పితరులు వీరివారు; శరీరమునుబట్టి క్రీస్తు వీరిలో పుట్టెను. ఈయన సర్వాధికారియైన దేవుడైయుండి నిరంతరము స్తోత్రార్హుడైయున్నాడు. ఆమేన్. కనుక ఈ స్తుతి ప్రభువైన యేసుకే. నీ <u>క్రియలు</u> ఘనమైనవి, ఆశ్చర్యమైనవి; యుగములకు రాజా, నీ <u>మార్గములు</u> న్యాయములును, సత్యములునై యున్నవి; ప్రభువా, నీవు మాత్రము పవిత్రుడవు, నీకు భయపడని వాడెవడు? నీ నామమును మహిమపరచని వాడెవడు? నీ <u>న్యాయవిధులు</u> ప్రత్యక్షపరచబడినవి గనుక జనములందరువచ్చి నీ సన్నిధిని నమస్కారము చేసెదరనిచెప్పుచు, దేవుని దాసుడగు మోషే కీర్తనయు, గొఱ్ఱెపిల్ల కీర్తనయు, పాడుచున్నారు. ప్రభువు క్రియలు, మార్గములు, పవిత్రతను న్యాయవిధులు జ్ఞాపకము చేయుచు, 1) ఆయనకు భయపడాలి (భయ భక్తులు కలిగియుండాలి), 2) ఆయన నామమును మహిమపరచాలి (స్తుతి చెల్లించాలి), 3) జనములందరు ఆయన సన్నిధికి వచ్చి ఆయనకు నమస్కారము చేయాలి (ఆరాధించాలి) అని చెప్పబడుచున్నది.

1) క్రియలు:- కీర్తన 139:14 నీవు నన్ను కలుగజేసిన విధము/ క్రియ చూడగా భయమును ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి అందుచునుబట్టి నేను నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. నీ కార్యములు/క్రియలు ఆశ్చర్యకరములు. నాకు బాగుగా తెలిసియున్నది.

2) మార్గములు:- రోమా 11:33 ఆహా, దేవుని బుద్ధి జ్ఞానముల బాహుళ్యము ఎంతో

గంభీరము; ఆయన తీర్పులు శోధింపనెంతో అశక్యములు. ఆయన మార్గములెంతో అగమ్యములు. కీర్తన 145:17 యెహోవా తన మార్గములన్నిటిలో నీతిగలవాడు తన క్రియలన్నిటిలో కృప చూపువాడు.

యెష 40:3-4వ. గమనించండి -- ఆలకించండి. అడవిలో ఒకడు ప్రకటించుచున్నాడు, ఎట్లనగా అరణ్యములో యెహోవాకు మార్గము సిద్ధపరచుడి ఎడారిలో మా దేవుని రాజమార్గము సరాళము చేయుడి. ప్రతి లోయను ఎత్తు చేయవలెను ప్రతి పర్వతమును ప్రతి కొండను అణచవలెను వంకరవి చక్కగాను కరుకైనవి సమముగాను ఉండవలెను.

3) పవిత్రతను:- లేవీ 11:44 -- నేను మీ దేవుడనైన యెహోవాను; నేను పరిశుద్ధుడను గనుక మీరు పరిశుద్ధులై యుండునట్లు మిమ్మును మీరు పరిశుద్ధపరచుకొనవలెను. నేలమీద ప్రాకు జీవరాసులలో దేనివలనను మిమ్మును మీరు అపవిత్రపరచుకొనకూడదు.

నిర్గ 15:11 - యెహోవా, వేల్పులలో నీవంటివాడెవడు పరిశుద్ధతనుబట్టి మహానీయుడవు స్తుతి కీర్తనలనుబట్టి పూజ్యుడవు. అద్భుతములు చేయువాడవు నీవంటి వాడెవడు?

4) నీ న్యాయవిధులు:- కీర్తన 19:9-11 --- యెహోవాయందైన భయము పవిత్రమైనది, అది నిత్యము నిలుచును. యెహోవా న్యాయవిధులు సత్యమైనవి. అవి కేవలము న్యాయమైనవి. అవి బంగారుకంటెను విస్తారమైన మేలిమి బంగారుకంటెను కోరదగినవి. తేనెకంటెను జుంటితేనెధారల కంటెను మధురమైనవి. వాటివలన నీ సేవకుడు హెచ్చరిక నొందును. వాటిని గైకొనుటవలన గొప్ప లాభము కలుగును.

మోషే కీర్తన:- వీరు ఇశ్రాయేలీయులు కనుక మోషే కీర్తన పాడుచున్నారు. ఒకవేళ ఇశ్రాయేలీయులు ఎఱ్ఱసముద్రమును దాటినప్పుడు పాడిన పాటకాబోలు (నిర్గ 15అ). అందులో దేవుని పరిశుద్ధత, నడిపించిన విధానము, అనగా మార్గము/మార్గ మధ్యములో ఆహారము, నీరు, వస్త్రములు, చెప్పులు, ఆరోగ్య విషయములో జరిగించిన క్రియలు కలవు. ఈ క్రింది లేఖనములనుబట్టి ఆ పాట ద్వితీ 32వ అధ్యాయము అనవచ్చును.

ద్వితీ. 31:19- కాబట్టి మీరు కీర్తన వ్రాసి ఇశ్రాయేలీయులకు నేర్పుడి. ఈ కీర్తన ఇశ్రాయేలీయుల మీద నాకు సాక్ష్యార్థముగా నుండునట్లు దానిని వారిచేత కంఠపాఠముగా చేయించుము.

ద్వితీ 31:22 - కాబట్టి మోషే ఆ దినమందే యీ కీర్తన వ్రాసి ఇశ్రాయేలీయులకు నేర్పెను.

ద్వితీ 31:30లో అప్పుడు మోషే ఇశ్రాయేలీయుల సర్వ సమాజముయొక్క వినికిడిలో ఈ కీర్తన మాటలు (ద్వితీ 32అ.) సాంతముగా పలికెను.

కనుక ఇక్కడ చెప్పబడిన మోషే కీర్తన ఏదియో చెప్పజాలము.

గొర్రెపిల్ల కీర్తన:- వీరు గొర్రెపిల్ల రక్తములో తమ వస్త్రములను ఉదుకుకొనిరని 7:14లో కలదు. కనుక వీరు గొర్రెపిల్ల కీర్తన అనగా విమోచించబడిన వివరము కృతజ్ఞులై కీర్తనగా పాడుచున్నారు.

**5-8వ. సాక్షపు గుడారము నుండి వచ్చిన దూతలు:-** 6వ. ఏడు తెగుళ్లు చేత పట్టుకొని యున్న ఆ యేడుగురు దూతలు, నిర్మలమును ప్రకాశమానమునైన నార బట్టలు ధరించుకొని, రొమ్ములమీద బంగారు దట్టీలు కట్టుకొనినవారై ఆ ఆలయములో నుండి వెలుపలికి వచ్చిరి. నిర్గ 39:27-28వ. యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు వారు అహరోనుకును అతని కుమారులకును (యాజకులకు) నేతపనియైన సన్ననార చొక్కాయిలను సన్ననార పాగాను అందమైన సన్ననార కుళ్లాయిలను పేనిన సన్ననార లాగులను నీల ధూమ్ర రక్తవర్ణములుగల పేనిన సన్ననారతో బుటాపనియైన నడికట్టును చేసిరి. ఈ వచన ప్రకారము ఏడుగురు దూతలు యాజక వస్త్రములు ధరించుకొనినందున వీరు యాజకులైన మానవులే అని అంగీకరించాలి. దూతలలో యాజకులు వుండరు. ఇక్కడ గొర్రెపిల్ల కీర్తన, మోషే కీర్తన పాడుచున్నందున వీరును ఇశ్రాయేలీయులు కావచ్చును. జకర్యా 12:3- ఆ దినమందు నేను యెరూషలేమును సమస్తమైన జనులకు బరువైన రాయిగా చేతును, దానిని ఎత్తి మోయువారందరు మిక్కిలి గాయపడుదురు, భూజనులందరును దానికి విరోధులై కూడుదురు. ఇశ్రాయేలీయులు క్రూర మృగము, దాని ప్రతిమను నమస్కరింపక అనేక శ్రమలు పొందినందున దేవుని కోపము క్రూర మృగము, దాని ప్రతిమకు నమస్కరించిన వారిపై దేవుని ఉగ్రత కుమ్మరించబడుట యాజకులుగా నున్న ఇశ్రాయేలీయులే ఇక్కడ చెప్పబడుచున్న ఏడు తెగుళ్లు చేత పట్టుకొని యున్న ఆ యేడుగురు దూతలు అని తలంచవచ్చును. అందుకే యెరూషలేము సమస్త జనులకు బరువైన రాయి అని చెప్పబడుచున్నది.

7-8వ. అప్పుడా నాలుగు జీవులలో ఒక జీవి. యుగయుగములు జీవించు దేవుని కోపముతో నిండియున్న యేడు బంగారు పాత్రలను ఆ యేడుగురు దూతలకిచ్చెను. సాక్షపు గుడారము మోషే నిర్మించిన కాలములో మహిమతో నిండినది. కాని ఇప్పుడు దేవుని మహిమకు బదులు పొగతో ఆలయము నింపబడినది. మహిమ గల మేఘము ఆయన కృపకు గురుతు. పొగ దేవుని ఉగ్రతను క్రుమ్మరించబడుటను ధృడపరచుచున్నది. ఈ జీవి దూత. కనుక ఈ కార్యము మానవులు, దూతలు కలిసి చేయుచున్నారు. ఆ యేడుగురు దూతల యొద్ద ఉన్న యేడు తెగుళ్లు సమాప్తియగు వరకు ఆలయమందు ఎవడును ప్రవేశింపజాలకపోయెను.

# 16.వ. అధ్యాయము (1+1+1+4+2+2+5+5=21వ).

**దేవుని కోపముతో నిండిన ఆ యేడు పాత్రలను భూమి మీద కుమ్మరించుట.**

1వ. మరియు మీరు పోయి దేవుని కోపముతో నిండిన ఆ యేడు పాత్రలను భూమిమీద కుమ్మరించుడని ఆలయములో నుండి గొప్ప స్వరము ఆ యేడుగురు దేవదూతలతో చెప్పగా వింటిని.

**2వ. మొదటి దూత పాత్ర భూమిపై కుమ్మరించుట:-** బాధకరమైన చెడ్డ పుండ్లు పుట్టుట సంభవించినది. ఈలాగు నిర్గమ. 9:8-11 వచనాలలో ఐగుప్తులో జరిగినది. నిర్గమ 9:9-- అప్పుడు అది ఐగుప్త దేశమంతట సన్నపు ధూళియై ఐగుప్త దేశమంతట మనుష్యుల మీదను జంతువులమీదను పొక్కులు పొక్కు దద్దురులగునని మోషే అహరోనులతో చెప్పెను. ప్రకటన 8:7వ.లో -- మొదటి దూత బూర ఊదినప్పుడు రక్తముతో మిళితమైన వడగండ్లును అగ్నియు పుట్టి భూమిపైన పడవేయబడెను; అందువలన భూమిలో మూడవ భాగము కాలిపోయెను. చెట్లలో మూడవ భాగమును, పచ్చగడ్డి యంతయు కాలిపోయెను. కాని ఇప్పుడు క్రూరమృగము యొక్క ముద్రగల వారందరికిని దాని ప్రతిమకు నమస్కారము చేయు వారందరికిని బాధకరమైన చెడ్డ పుండ్లు పుట్టెను.

**3వ. రెండవ దూత పాత్రను సముద్రముపై కుమ్మరించుట:-** ప్రకటన 8:8-9వ. -- రెండవ దూత బూర ఊదినప్పుడు అగ్నిచేత మండుచున్న పెద్ద కొండవంటిది ఒక్కటి సముద్రములో పడవేయబడెను. అందువలన సముద్రములో మూడవ భాగము రక్తమాయెను. సముద్రములోని ప్రాణముగల జంతువులలో మూడవ భాగము చచ్చెను. ఓడలలో మూడవ భాగము నాశనమాయెను. నిర్గమ 7:20-21లో మోషే ఫరో యెదుటను అతని సేవకుల యెదుటను తన కఱ్ఱను పైకెత్తి ఏటినీళ్ళను కొట్టగా ఏటి నీళ్లన్నియు రక్తముగా మార్చబడెను. ఏటిలోని చేపలు చచ్చెను. ఏరు కంపుకొట్టెను, ఐగుప్తీయులు ఏటినీళ్లు త్రాగలేక పోయిరి. ఐగుప్త దేశమందంతట రక్తము ఉండెను. కాని ఇప్పుడు సముద్రము పీనుగ రక్తము వంటిదాయెను. అందువలన సముద్రములో ఉన్న జీవజంతువులన్నియు చచ్చెను.

**4-7వ. మూడవ దూత పాత్రను నదులు, జలధారాలపై కుమ్మరించుట:-** ప్రక 8:10-11వ. -- నదులలో మూడవ భాగము మాత్రమే రక్తమయమాయెను. కాని ఇప్పుడు నదులలోను జలధారలలోను పాత్ర కుమ్మరింపగా అవి రక్తమాయెను. అప్పుడు వర్తమాన భూతకాలములలో ఉండు పవిత్రుడా, పరిశుద్ధుల రక్తమును ప్రవక్తల రక్తమును వారు కార్చినందుకు తీర్పు తీర్చి వారికి రక్తము త్రాగనిచ్చితివి; దీనికి వారు పాత్రులే. నీవు ఈలాగు తీర్పు తీర్చితివి గనుక నీవు న్యాయవంతుడవని జలముల దేవదూత చెప్పాడు.

**8-9వ. నాల్గవ దూత పాత్రను సూర్యునిపై కుమ్మరించుట:-** ప్రకటన 8:12 నాలుగవ

దూత బూర ఊదినప్పుడు సూర్య చంద్ర నక్షత్రములలో మూడవ భాగము చీకటి కమ్మునట్లును, పగటిలో మూడవ భాగమున సూర్యుడు ప్రకాశింపకుండునట్లును, రాత్రిలో మూడవ భాగమున చంద్ర నక్షత్రములు ప్రకాశింపకుండునట్లును వాటిలో మూడవ భాగము కొట్టబడెను. కాని ఇప్పుడు నాలుగవ దూత తన పాత్రను సూర్యుని మీద కుమ్మరింపగా మనుష్యులను అగ్నితో కాల్చుటకు సూర్యునికి అధికారము ఇయ్యబడెను. కాగా మనుష్యులు తీవ్రమైన వేడిమితో కాల్చుటకు సూర్యునికి అధికారము ఇయ్యబడెను. కాగా మనుష్యులు తీవ్రమైన వేడిమితో కాలిపోయి, యీ తెగుళ్ల మీద అధికారము గల దేవుని నామమును దూషించిరి గాని, ఆయనను మహిమపరచునట్లు వారు మారుమనస్సు పొందలేదు. ఇప్పుడైనను మారుమనస్సును పొందుటకు మానవులకు అవకాశమున్నదని గమనింతుము. కాని వారు మారు మనస్సును పొందుట లేదు.

**10-11వ. ఐదవ దూత పాత్రను క్రూరమృగము యొక్క సింహాసనము మీద కుమ్మరించుట:-** ప్రకటన 9వ. అధ్యాయములో ఐదవ దూత బూర ఊదగా పొగచేత సూర్యునిని వాయుమండలమున చీకటి కమ్మెను. ఇక్కడ అయిదవ దూత తన పాత్రను ఆ క్రూరమృగము యొక్క సింహాసనముమీద కుమ్మరింపగా, దాని రాజ్యము చీకటి కమ్మెను; మనుష్యులు తమకు కలిగిన వేదనసుబట్టి తమ నాలుకలు కరచుకొనుచు తమకు కలిగిన వేదనలనుబట్టియు పుండ్లనుబట్టియు పరలోకమందున్న దేవుని దూషించిరి గాని తమ క్రియలను మాని మారుమనస్సు పొందినవారు కారు. మారుమనస్సు పొందుటకు మానవులకు అవకాశమున్నది, కాని వారు మారుమనస్సు పొందుట లేదు.

**12-16వ. ఆరవ దూత పాత్రను యూఫ్రటీసు అను మహానదిమీద కుమ్మరించుట:-** ఆరవ దూత తన పాత్రను యూఫ్రటీసు అను మహానదిమీద కుమ్మరింపగా హెబ్రీ భాషలో హార్ మెగిద్దోనను స్థలములో యుద్ధమునకు తూర్పు నుండి వచ్చు రాజులకు మార్గము సిద్ధపరచబడునట్లు దాని నీళ్లు యెండిపోయెను. మరియు ఆ ఘటసర్పము నోట నుండియు క్రూరమృగము నోటనుండియు అబద్ధ ప్రవక్త నోట నుండియు కప్పల వంటి మూడు అపవిత్రాత్మలు బయలు వెడలినవి. అవి సూచనలు చేయునట్టి దయ్యముల ఆత్మలే అవి దుర్బోధ చేయునవి. సర్వాధికారియైన దేవుని మహా దినమున జరుగు యుద్ధమునకు లోకమంతట ఉన్న రాజులను పోగుచేయవలెనని వారియొద్దకు బయలువెళ్ళి అవి దుర్బోధ చేయుచు హెబ్రీభాషలో హార్ మెగిద్దోనను చోటకు వారిని పోగుచేసెను.

మార్కు 13:22లో ఆ కాలమందు అబద్ధపు క్రీస్తులును అబద్ధపు ప్రవక్తలును వచ్చి, సాధ్యమైన యెడల ఏర్పరచబడిన వారిని మోసపుచ్చుటకై సూచక క్రియలను మహాత్కార్యములను అగుపరచెదరని చెప్పబడినది. యోవేలు 3:11-12లో చుట్టుపట్ల నున్న అన్యజనులారా, త్వరపడిరండి; సమకూడిరండి, నలుదిక్కులనున్న అన్యజనులకు తీర్పు తీర్చుటకై నేను

యెహోషాపాతు లోయలో ఆసీనుడనగుదును. అన్యజనులు లేచి అచ్చటికి రావలెను అని ముందుగా ప్రవచనము చెప్పబడినది. అటు తరువాత ప్రక 19:11-21వ.లో చెప్పబడిన హార్ మెగిద్దోను యుద్ధము జరుగును.

**17-21వ. ఏడవ దూత పాత్రను వాయుమండలము మీద కుమ్మరించుట:-** ఏడవ దూత తన పాత్రను వాయుమండలము మీద కుమ్మరింపగా సమాప్తమైనదని చెప్పుచున్న యొక గొప్ప స్వరము గర్భాలయములో ఉన్న సింహాసనము నుండి వచ్చెను. మహా శ్రమల కాలము సమాప్తగుచున్నదని దీని భావము. అదిగో ప్రసిద్ధమైన మహాపట్టణము మూడు భాగములాయెను, అన్యజనుల పట్టణములు కూలిపోయెను, తన తీక్షణమైన ఉగ్రతయను మద్యముగల పాత్రను మహా బబులోనునకు ఇయ్యవలెనని దానిని దేవుని సముఖమందు జ్ఞాపకము చేసిరి. ఆ ప్రకారమే 17,18 అధ్యాయములలో మతపరమైన బబులోను, బబులోను పట్టణము నాశనమగుచున్నవి.

### ముద్రలు, బూరలు, తెగుళ్ల భాగముల ముగింపు.

ముద్రు, బూరలు, తెగుళ్ల భాగముల ముగింపులో ఈ క్రింది వచనములలో ఒకే రకముగా చెప్పబడినవి.

ఎ) ముద్రల భాగము చివరలో:- ప్రక 8:5 ఆ దూత ధూపార్తిని ..... భూమి మీద పడవేయగా 1) ఉరుములు 2) ధ్వనులు 3) మెరుపులు 4) భూకంపములు కలిగెను.

బి) బూరల భాగము చివరలో:- ప్రక 11:19 అప్పుడు 1) మెరుపులును 2) ధ్వనులును 3) ఉరుములును 4) భూకంపమును గొప్ప వడగండ్లును పుట్టెను.

సి) తెగుళ్ల భాగము చివరలో:- ప్రక 16:18 అప్పుడు 1) మెరుపులును 2) ధ్వనులును 3) ఉరుములును పుట్టెను 4) పెద్ద భూకంపమును కలిగెను.

-----

## 17-22అ. నాశనములు - నిత్యకాల నూతనములు

### వేశ్య సంఘ నాశనము (17-20) - గొర్రెపిల్ల సంఘ ఔన్నత్యము (19-22).

ఏడు నాశనములు **17-20అ.**

1) మతపరమైన వ్యవస్థ నాశనము 17అ. 2) బబులోను పట్టణ నాశనము 18అ. 3) క్రీస్తు విరోధి, అబద్ధ ప్రవక్తల నాశనము 19:20వ. 4) కడమ వారి నాశనము 19:21వ. 5) గోగు, మాగోగుల నాశనము 20:9వ 6) అపవాది నాశనము 20:10వ. 7) పాపుల నాశనము 20:15వ.

**21-22అ. లో ఏడు నూతనములు.**

1) నూతన ఆకాశము 21:1వ. 2) నూతన భూమి 21:1వ. 3) నూతన యెరూషలేము 21:2వ. 4) నూతన జనములు 21:24వ. 5) నూతన సింహాసనము 2:1వ. 6) నూతన జీవజలనది 22:1వ. 7) నూతన జీవవృక్షము 22:2వ.

**గొఱ్ఱెపిల్ల సంఘ ఔన్నత్యము 19-22అ.**

1) గొఱ్ఱెపిల్ల వివాహము19అ. 2) గొఱ్ఱెపిల్ల రాజ్య పాలన 20అ. 3) గొఱ్ఱెపిల్ల నూతన యెరూషలేముతో భూమి పైకి దిగివచ్చుట 21అ. 4) దేవునితో ఐక్యమగుట 22 అ.

## 17వ. అధ్యాయము (7+7+4=18వ).

అంశము:- క్రూర మృగము - దాని మీద కూర్చున్న వేశ్య - వారి నాశనము.

**1-7వ. వేశ్యయైన మహా బబులోను అను స్త్రీని గూర్చిన మర్మము:-** 1వ. ఆ స్త్రీ పరిశుద్ధుల రక్తముచేతను, యేసుయొక్క హతసాక్షుల రక్తముచేతను మత్తిల్లియుండుట వలన ఈమెను క్రీస్తు సంఘమునకు వ్యతిరేకమైన వేశ్య వ్యవస్థగా తలంచగలము. యాకో 4:4 -- వ్యభిచారిణులారా, యీ లోక స్నేహము దేవునితో వైరమని మీరెరుగరా? కాబట్టి యెవడు ఈ లోకముతో స్నేహము చేయగోరునో వాడు దేవునికి శత్రువగును. మత్త 15:8-- ఈ ప్రజలు తమ పెదవులతో నన్ను ఘనపరచుదురు గాని వారి హృదయము నాకు దూరముగా ఉన్నది. కనుక లోకస్నేహము, శరీరేచ్ఛలు నెరవేర్చుట వేశ్య జీవితమే. క్రీస్తును ఆరాధించి పూజించువారు నిజ జీవితములో శరీర ఇచ్ఛలతో జీవించుట వ్యభిచారమే. గలతీ 5:19-24 చదవండి. శరీరకార్యములు స్పష్టమైయున్నవి; అవేవనగా, జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనవి. వీటిని గూర్చి నేను మునుపు చెప్పిన ప్రకారము ఇట్టి వాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను... క్రీస్తుయేసు సంబంధులు శరీరమును దాని యిచ్ఛలతోను దురాశలతోను సిలువవేసి యున్నారు. 15వ.లో వేశ్య కూర్చున్నచోట జలములు ప్రజలను, జనసమూహములను, జనములను, ఆ యా భాషలు మాటలాడువారిని సూచించును అని చెప్పబడినది. కనుక ఈ వ్యవస్థ నానాజాతి కలయికగా నున్నదే కాని నిజమైన విశ్వాసుల సమాజముగా లేదు. మత్త 23:15 అయ్యో, వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా, ఒకని మీ మతములో కలుపుకొనుటకు మీరు సముద్రమును భూమిని చుట్టివచ్చెదరు; అతడు కలిసినప్పుడు అతని మీకంటె రెండంతల నరక పాత్రులుగా చేయుదురు. కనుక విశ్వాసులు కాక మతములో వున్నవారు గాని, ఇట్టి మతమును ప్రచారము చేయువారు గాని నరకపాత్రులే. 2-3వ. భూరాజులు ఆమెతో

వ్యభిచరించిరి, భూనివాసులు ఆమె వ్యభిచార మద్యములో మత్తులైరి. మతము రాజ్య వ్యవస్థల కలయికను చూడగలము. ప్రస్తుతము కాతోలిక్ వారిలో మతము రాజ్య వ్యవస్థల కలయికను చూడగలము. ఆలాగే మహాశ్రమల కాలములో కూడా మత వ్యవస్థ క్రీస్తు విరోధి రాజ్యము ఐక్యముగా నుండును. చివరకు ఈ మతవ్యవస్థ 17అ.లోను, క్రీస్తు విరోధి 19అ.లోను ఇరువును నాశనమగుదురు.

4వ. ఆ స్త్రీ ధూమ్రరక్తవర్ణముగల (రాజరికము+ మతమునకు గుర్తు) వస్త్రము ధరించుకొని, బంగారముతోను రత్నములతోను, ముత్యములతోను అలంకరింపబడినదైయున్నది. ఏహ్యమైన కార్యములతోను తాను చేయుచున్న వ్యభిచార సంబంధమైన అపవిత్ర కార్యములతోను నిండిన యొక సువర్ణపాత్రను తనచేత పట్టుకొనియుండెను. ఈ దినములలో కూడా నామకార్థ క్రైస్తవ్యములోని వారు వ్యపారులవలె భక్తిలో ధనార్జన కలిగి అలంకారములతోను, ఏహ్యమైన కార్యములతోను నిండియున్నారు.

5-7వ. ఆ స్త్రీ భూరాజులనేలు ఆ మహాపట్టణమే అన్నందున ఈ మతపరమైన వ్యవస్థ మహాబబులోను ఒక పట్టణములో నుండి తన కార్యములను జరుపును. 6వ. మరియు ఆ స్త్రీ పరిశుద్ధుల రక్తముచేతను, యేసుయొక్క హతసాక్షుల రక్తముచేతను మత్తిల్లి యుండుట చూచి బహుగా ఆశ్చర్యపడితిని. క్రీ.శ. 1000-1550 మధ్య కాథలిక్కులు అనేక సంస్కరణ కర్తలను చంపిరి. కనుక ఈ పట్టణము మహాబబులోను అని పిలువబడు రోము అని తలంచువారు కలరు. కాని మర్మము అన్నందున ఖచ్చితముగా చెప్పలేము.

**8-14వ. మృగము యొక్క వర్ణన- నాశనము:-** 7-8వ. ఈ మృగము క్రీస్తు విరోధి అని ముందుగా చూచితిమి. ఆ మృగముండెను గాని యిప్పుడు లేదు అయితే ముందుకు వచ్చునన్న సంగతి తెలిసికొని ఆశ్చర్యపడుదురు. క్రీస్తు విరోధులు అనేకులు గతకాలములోను వుండిరి. మహా శ్రమల కాలములో ఉండబోవు క్రీస్తు విరోధి యోహాను కాలములో లేడని దీని భావము.

9-10వ. మరియు ఏడుగురు రాజులు కలరు, అనగా ప్రపంచమును పాలించిన ఏడుగురు రాజులు. యోహాను కాలమునకు ఐదుగురు 1) ఐగుప్తు 2) అష్షూరు 3) బబులోను, 4) మాదీయ-పారశీక 5) గ్రీకులు, కూలిపోయిరి. అయిదుగురు కూలిపోయినవారు వీరే. ఒకడున్నాడు అనగా రోమీయులు యోహాను దినములలో పాలించుట, కడమవాడు ఇంకను రాలేదు అనగా మతపరమైన రాజ్యము యోహాను కాలమునకు రాలేదు. వచ్చినప్పుడు అతడు కొంచెము కాలముండవలెను అనగా మతపరమైన రాజ్యము మహాశ్రమల కాలములో కూడా ఉండును.

11వ. ఉండినదియు ఇప్పుడు లేనిదియునైన యీ క్రూరమృగము ఆ యేడుగురితో పాటు ఒకడునైయుండి, తానే యెనిమిదవ రాజగుచు నాశనమునకు పోవును, అనగా క్రీస్తు విరోధి

మహాశ్రమల కాలము చివరలో అగ్ని గుండములో ప్రాణముతోనే వేయబడుట ప్రకటన 19:20వ.లో చూతుము. ప్రకటన 19:20-- అప్పుడా మృగమును, దాని యెదుట సూచక క్రియలు చేసి దాని ముద్రను వేయించుకొనిన వారిని ఆ మృగపు ప్రతిమకు నమస్కరించిన వారిని మోసపరచిన ఆ అబద్ధ ప్రవక్తయు, పట్టబడి వారిద్దరు గంధకముతో మండు అగ్ని గుండములో ప్రాణముతోనే వేయబడిరి.

12-13వ. నీవు చూచిన ఆ పది కొమ్ములు పదిమంది రాజులు, వారిది వరకు రాజ్యమును పొందలేదు గాని యొక గడియ క్రూరమృగముతో కూడ రాజులవలె అధికారము పొందుదురు. వీరు ఏకాభిప్రాయముగలవారై తమ బలమును అధికారమును ఆ మృగమునకు అప్పగింతురు. ఈ వచన భావము యుగాంతమందుండ బోవు పది రాజ్యముల కూటమి క్రీస్తువిరోధితో ఏకముగా నుండును. ఈ రాజ్యములు ఏవి అని ఖచ్చితముగా చెప్పలేము. 14వ. వీరు గొఱ్ఱపిల్లతో యుద్ధము చేతురు గాని, గొఱ్ఱపిల్ల ప్రభువులకు ప్రభువును రాజులకు రాజునైయున్నందునను, తనతోకూడ ఉండినవారు పిలువబడినవారై, యేర్పరచబడినవారై నమ్మకమైనవారై యున్నందునను, ఆయన ఆ రాజులను జయించును. దీని భావము హార్ మేగిద్దోను యుద్ధములో క్రీస్తు వీరిని జయించును.

**15-18వ. వేశ్యయైన స్త్రీ నాశనము:-** 15వ. ఆ వేశ్య మతపరమైన వ్యవస్థ అని ఒక పట్టణములో నుండి తన కార్యములను జరుపును అని చూచితిమి గదా. ఆ వేశ్య కూర్చున్నచోట వున్న జలములు ప్రజలను, జనసమూహములను, సూచించును. ఆ పది కొమ్ములుగల ఆ మృగమును జలముల నుండి వచ్చెను. 16-17వ. కనుక క్రీస్తు విరోధి, మరియు పది రాజ్యముల కూటమి జనములలో నుండియే వచ్చును. అలాగే ఆ వేశ్య కూడా జనములతో ఏర్పడు ఒక మతపరమైన వ్యవస్థ, ప్రజలు ఆ వేశ్యను ద్వేషించి, దానిని దిక్కులేనిదానిగా చేసి, కాల్చివేసినట్లు మతపరమైన వ్యవస్థయు ప్రజలచే నాశనమగును. 18వ. మతపరమైన వ్యవస్థ వున్న ఆ మహాపట్టణము కూడా నాశనమగును.

## 18వ. అధ్యాయము (3+4+3+3+3+4+1=24వ).

అంశము:- బబులోను పట్టణ నాశనము

**1-3వ. బబులోను పట్టణపు స్థితి:-** ఈ క్రింది ప్రవచనములను గమనించండి.

1-2వ. అటుతరువాత మహాధికారముగల వేరొక దూత పరలోకమునుండి దిగివచ్చెను. అతని మహిమచేత భూమి ప్రకాశించెను. గొప్ప స్వరముతో ఆర్భటించి యిట్లనెను, మహాబబులోను కూలిపోయెను కూలిపోయెను. అటు తరువాత అన్నందున మతపరమైన బబులోను కూలిపోయాక అని అర్థము. మహిమచేత భూమి ప్రకాశించిన దూత యేసు

బబులోను కూలిపోయాక అని అర్థము. మహిమ చేత భూమి ప్రకాశించిన దూత యేసుక్రీస్తే. ప్రక 16:19లో ప్రసిద్ధమైన మహాపట్టణము మూడు భాగములాయెను, అన్యజనుల పట్టణములు కూలిపోయెను. కనుక ఇక్కడ ఒక పట్టణమును గూర్చి చెప్పబడుచున్నదని గుర్తించాలి. 3వ. ఏలయనగా సమస్తమైన జనములు మోహోద్రేకముతో కూడిన దాని వ్యభిచార మద్యమును త్రాగి పడిపోయిరి. భూరాజులు దానితో వ్యభిచరించిరి, భూలోకమందలి రాజులు, వర్తకులు దాని సుఖభోగములవలన ధనవంతులైరి. యిర్మీయా 51:1-4లో ఇదిగో నేను బబులోను మీదికిని దానిలో కాపురము చేసి నాకు విరోధముగా లేచిన వారి మీదకిని ప్రచండమైన వాయువును రప్పించెదను. అన్యదేశస్థులను బబులోనునకు పంపుచున్నాను. వారు ఆ దేశమును తూర్పార పట్టి దాని వట్టిదిగా చేయుదురు. దాని సర్వసైన్యమును బొత్తిగా నిర్మూలము చేయుడి. నెబుకద్నేజరు కాలమునాటి బబులోను ఇప్పుడు లేదు, కాని ఎప్పుడైనను అలాటిది కట్టబడగలదు. ముందుగా చెప్పబడిన ప్రవచన ప్రకారము ఈ మహా పట్టణము నాశనమగుచున్నది. భూరాజులు (8-10వ.). వర్తకులు (11-16వ). నావికులు (17-19వ.) తమ ధనార్జన పోయినందుకు పట్టణ నాశనమును గూర్చి ఏడ్చుచున్నారు.

**4-7వ. బబులోను పాపము వివరము:-** దాని పాపములు ఆకాశము నంటుచున్నవి. దాని నేరములను దేవుడ జ్ఞాపకము చేసికొనియున్నాడు. అది నేను రాణినిగా కూర్చుండుదానను, నేను విధవరాలను కాను, దుఃఖము చూడనే చూడనని తన మనస్సులో అనుకొనెను గనుక, అది తన్నుతాను ఎంతగానో గొప్పచేసికొని సుఖభోగాలను అనుభవించెను. (యెష 47:7-9 చదవండి). ముందుగా చెప్పబడిన కట్టబడు ఈ మహా పట్టణము తనకు నష్టము కలుగదని ఆకాశమును అంటునంతటి పాపము చేసెను. ఇది పాపము చేయు మతపరమైన వ్యవస్థగల ఒక పట్టణము కావచ్చును. దానికి తీర్పు తీర్చుచున్న దేవుడైన ప్రభువు బలిష్ఠుడు, దానిని అగ్నిచేత బొత్తిగా కాల్చివేయును.

7వ. బబులోనని ఇక్కడ చెప్పబడిన పట్టణము యూఫ్రటీస్ నది గట్టు మీద కట్టబడు పట్టణము కావచ్చును. ప్రస్తుతము అక్కడ పట్టణము లేదు, కాని ఎప్పుడైన అట్టిది కట్టబడవచ్చును. మతమునకు, వర్తకమునకు రోమా పట్టణము ముఖ్య కేంద్రము. దాని క్రయ విక్రయములనుబట్టి అనేకులు ధనవంతులైరి. కనుక ఈ బబులోను క్రైస్తవ వ్యవస్థకు కేంద్రమైన రోమా పట్టణము కావచ్చును, లేదా మరేదైనా పట్టణము కావచ్చును.

**8-10వ. దాని శ్రమను బట్టి భూరాజులు అంగలార్చుట:-** దానితో వ్యభిచారముచేసి సుఖభోగములను అనుభవించిన భూరాజులు దాని బాధ చూచి భయాక్రాంతులై దూరమున నిలువబడి దాని దహన ధూమమును చూచునప్పుడు దాని విషయమై రొమ్ము కొట్టుకొనుచు

ఏడ్చుచు --- అయ్యో, అయ్యో, బబులోను మహాపట్టణమా, బలమైన పట్టణమా, ఒక్క గడియలోనే నీకు తీర్పు వచ్చెను గదా అని చెప్పుకొందురు

**11-13వ. దాని శ్రమనుబట్టి వర్తకులు, అంగలార్చుట:-** లోకములోని వర్తకులును, ఆ పట్టణమును చూచి యేడ్చుచు, తమ సరుకులను బట్టలు, ప్రతివిధమైన దంతపు వస్తువులను, మిక్కిలి విలువగల రాళ్లు మొదలైన వాటిని, ఇకమీదట ఎవడును కొనడు. నీ ప్రాణమునకు ఇష్టమైన ఫలములు నిన్ను విడిచిపోయెను. రుచ్యమైనవన్నియు దివ్యమైనవన్నియు నీకు దొరకకుండ నశించిపోయినవి. అవి యికమీదట కనబడనే కనబడవని చెప్పుకొనుచు, దాని గూర్చి దుఃఖపడుదురు.

**14-16వ. ధనవంతులగు వర్తకులు, దాని శ్రమనుబట్టి అంగలార్చుట:-** ఆ పట్టణముచేత ధనవంతులైన యీ సరకుల వర్తకులు ఏడ్చుచు, దుఃఖపడుచు **అయ్యో, అయ్యో,** సన్నపు నారబట్టలను, ధూమ్ర రక్తవర్ణపు వస్త్రములను ధరించుకొని, ముత్యములతోను అలంకరింపబడిన పట్టణమా, యింత ఐశ్వర్యము ఒక్క ఘడియలోనే పాడైపోయెనని అంగలార్చిరి.

**17-19వ. దాని శ్రమనుబట్టి నావికులు అంగలార్చుట:-** సముద్రము మీద ఓడలుగల వారందరు, దానియందలి అధిక వ్యయముచేత ధనవంతులైరి. ప్రతి నావికుడును,సముద్రము మీద పనిచేసి జీవనము చేయు వారందరును దూరముగా నిలిచి దాని దహన ధూపమును చూచి కేకలువేసి తమ తలలమీద దుమ్ముపోసికొని యేడ్చుచు దుఃఖించుచు అయ్యో, అయ్యో, ఆ మహాపట్టణము, ఒక్క గడియలోనే పాడైపోయెనే అని చెప్పుకొనుచు కేకలు వేయుచు అంగలార్చిరి.

**20-23వ తరువాత బలిష్ఠుడైన యొక దూత గొప్ప తిరుగటి రాతివంటి రాయి యెత్తి సముద్రములో పడవేయుట:-** ఈలాగు మహాపట్టణమైన బబులోను వేగముగా పడద్రోయబడి ఇక ఎన్నటికిని కనబడక పోవును. నీ వర్తకులు భూమిమీద గొప్ప ప్రభువులై యుండిరి. జనములన్నియు నీ మాయమంత్రములచేత మోసపోయిరి; దీపపు వెలుగు నీలో ఇకను ప్రకాశింపనే ప్రకాశింపదు. పెండ్లి వారి స్వరమును నీలో ఇక ఎన్నడును వినబడవు అని చెప్పినట్లు పట్టణము నాశనమగును. యిర్మి 51:63-64లో ఈ గ్రంథమును చదివి చాలించిన తరువాత నీవు దానికి రాయి కట్టి యూఫ్రటీసు నదిలో దాని వేసి నేను దాని మీదికి రప్పింపబోవుచున్న అపాయములచేత బబులోను మరల పైకి రాలేక ఆలాగే మునిగిపోవును అని చెప్పినట్లు పట్టణము సమూలముగా నాశనమగును.

**24వ. పరిశుద్ధుల యొక్క రక్తము చిందించిన పట్టణము:-** రోమా పట్టణము ప్రవక్తల యొక్కయు, పరిశుద్ధుల యొక్కయు రక్తము చిందించుట సంఘ చరిత్రలో చూతుము. కనుక ఈ పట్టణము రోమా పట్టణము కావచ్చును.

ఇంతటి గొప్ప నాశనమునకు కారణమగు వారి పాపములు:- 1) రాజులు విగ్రహారాధనలో మునిగిపోవుట, 3వ 2) వర్తకుల, నావికుల ధనార్జన 3,15వ. 3) సృష్టికర్తను విడిచి తమ్మును తాము బహుగా హెచ్చించుకొనుట. 4వ. 4) జనులందరు దాని మాయమంత్రములచే మోసపోవుట 23వ. 5) ప్రవక్తల యొక్కయు, పరిశుద్ధుల యొక్కయు రక్తము చిందించుట. 24వ.

## 19వ. అధ్యాయము (6+4+6+5=21వ).

**అంశము:- పరలోకములో గొర్రెపిల్ల వివాహము - ప్రభువు భూమి పైకి దిగి వచ్చుట- శత్రువులను సంహరించుట.**

**1-6వ. ప్రభువును స్తుతించుట:-** 1వ. రక్షణ కొరకు: పరలోకమందు ప్రభువును స్తుతించుడి, రక్షణ, మహిమ, ప్రభావములు మన దేవునికే చెల్లును; ఆయన తీర్పులు సత్యములును న్యాయములునైయున్నవి అని చెప్పబడినది. కనుక ఆయన రక్షణ, మహిమ, ప్రభావములను బట్టి, న్యాయమైన తీర్పులు, సత్యమును బట్టి ప్రభువును స్తుతించాలి. రెండవదిగా ఆయన 17అ.లో వేశ్యకు చేసిన తీర్పునుబట్టి ప్రభువును స్తుతించాలి.

2-4వ. ప్రతిదండన కొరకు:- మూడవదిగా 18అ.లో బబులోను పట్టణమును నాశనము చేయుటనుబట్టి ప్రభువును స్తుతించాలి. 5-6వ. నాల్గవదిగా మన దేవుని దాసులారా, ఆయనకు భయపడువారలారా, మీరందరు ఆయనను స్తుతించుడి అని చెప్పుచున్న యొక స్వరము సింహాసనము నొద్దనుండి వచ్చెను. ఐదవదిగా సర్వాధికారియు, ప్రభువునగు మన దేవుడు ఏలుచున్నాడు గనుక ఆయనను స్తుతించాలి. మూలభాషలో హల్లెలూయా అను ఈ పదము క్రొత్త నిబంధనలో 4 పర్యాయములు కలదు. క్రొత్త నిబంధనలోనున్న 102234 పదములలో హల్లెలూయా అను పదము నాలుగుసార్లు కలదు. మనము కూడా ఈ పదమును అనవసరముగా అనేక పర్యాయములు వాడకుండుట మంచిది.

7-10వ. గొర్రెపిల్ల వివాహోత్సవము:- ఆయనను స్తుతించుడి, గొఱ్ఱపిల్ల వివాహోత్సవ సమయము వచ్చినది, ఆయన భార్య తన్నుతాను సిద్ధపరుచుకొని యున్నది; ఆమె ధరించుకొనుటకు ప్రకాశములును, నిర్మలములునైన సన్నపు నారబట్టలు ఆమెకియ్యబడెను; అవి పరిశుద్ధుల నీతిక్రియలు గనుక మనము సంతోషపడి ఉత్సహించి ఆయనను మహిమపరచెదమని చెప్పగా వింటిని.

గొర్రెప్లిల ఎవరో, ఆయన భార్య ఎవరో, వివాహ వివరములు చూతము.

**1) పెండ్లి కుమారుడు7వ:-** ప్రక 5:8-10వ.లో ఆ గొఱ్ఱపిల్ల యెదుట పెద్దలు సాగిలపడిరి. ఆ పెద్దలు , నీవు వధింపబడినవాడవై నీ రక్తమిచ్చి, దేవుని కొరకు మనుష్యులను కొని,

మా దేవునికి వారిని ఒక రాజ్యముగాను యాజకులనుగాను చేసితివి అని అన్నారు కనుక పెండ్లి కుమారుడు వధించబడిన గొర్రెపిల్లయైన ప్రభువైన యేసుక్రీస్తే.

**2) పెండ్లికుమార్తె 7వ.:-** 2కొరి 11:2వ.లో -- పవిత్రురాలైన కన్యకనుగా ఒక్కడే పురుషునికి, అనగా క్రీస్తుకు సమర్పింపవలెనని, మిమ్మును (సంఘమును) ప్రధానము చేసితిని అని అన్నందున పెండ్లి కుమార్తె సంఘమే. ఎఫె 1:6- మనము తన యెదుట పరిశుద్ధులమును నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడకమునుపే, క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను.

**3) పెండ్లి జరుగు సమయము7వ:-** ఇవి కడవరి తెగుళ్లు అని ప్రకటన 15-16 అధ్యాయములో చెప్పబడిన తరువాత 19:7-10 వచనాలలో గొర్రెపిల్ల పెండ్లి కనుక మహాశ్రమలకాలము తరువాత గొర్రెపిల్ల పెండ్లి జరుగును. ఈ వివాహము తరువాతనే క్రీస్తు పరిశుద్ధులతో భూమిపైకి 19:11-16 వచనాలలో దిగివచ్చును.

**4) పెండ్లి జరుగు స్థలము 7వ:-** మత్త 22:2లో -- పరలోకరాజ్యము, తన కుమారునికి పెండ్లి విందు చేసిన యొక రాజును పోలియున్నది అన్నందున ఈ పెండ్లి పరలోకములోనే. మరియు నాల్గవ అధ్యాయములో ఇరువది నలుగురు పెద్దలు శ్రమల కాలమునకు ముందే పరలోకములో వున్నారు. ఆకాశమండలములో నుండి శ్రమలకాలమునకు ముందే పరలోకమునకు వెళ్ళిరి. కనుక పెండ్లి పరలోకములోనే. (జగత్తు పునాది వేయక మునుపే పెండ్లి నిర్ణయించబడినది. రెండువేల సంవత్సరాల ముందే ప్రధానము జరిగినది. కాని పెండ్లి జరుగు సమయము ఇంకా రాలేదు, పెండ్లి కుమార్తె పెండ్లి జరుగు స్థలమునకు ఇంకను కొనిపోబడలేదు).

**5) పెండ్లికి పిలువబడినవారు 9వ. :-** యోహాను 3:29లో పెండ్లి కుమార్తెగలవాడు పెండ్లి కుమారుడు; అయితే నిలువబడి పెండ్లి కుమారుని స్వరము వినెడి స్నేహితుడు ఆ పెండ్లి కుమారుని స్వరము విని సంతోషించును; ఈ నా సంతోషము పరిపూర్ణమై యున్నది అని బాప్తిస్మమిచ్చు యోహాను అన్నందున ఆదాము మొదలు పాతనిబంధన భక్తులందరూ పునరుత్థానులు కాకపోయినను పరదైసులో కలిగిన దేహముతో ఈ పెండ్లికి అతిథులుగా పిలువబడినవారే అని స్పష్టమగుచున్నది. పరిశుద్ధులు ప్రభువుతో ఆనందిచుటయే విందులో పాల్గొనుట. దూతలు సాక్ష సమూహముగా వుందురు. నూతన నిబంధన కాల సంఘ భక్తులు పెండ్లి కుమార్తె కనుక వారి ఆధిక్యత ఎంతో గొప్పది.

**6) పెండ్లి కుమార్తె సిద్ధపాటు7వ:-** ఆయన భార్య తన్ను తాను సిద్ధపరచుకొనియున్నది. 1 పేతురు 3:15 నిర్మలమైన మనస్సాక్షి కలిగినవారై... ఎల్లప్పుడు సిద్ధముగా ఉండి, మీ హృదయములయందు క్రీస్తును ప్రభువుగా ప్రతిష్ఠించుకొని జీవించుటయే సిద్ధపరచుకొనుట.

7) పెండ్లి కుమార్తె వస్త్రములు 8వ.:- మరియు ఆమె ధరించుకొనుటకు ప్రకాశమును నిర్మలములునైన సన్నపునారబట్టలు ఆమెకియ్యబడెను; అవి పరిశుద్ధుల నీతిక్రియలు.

**11-16వ. పెండ్లి కుమార్తె క్రీస్తుతో పరలోకమునుండి భూమిపైకి వచ్చుట:-** ఈ వివాహము క్రీస్తుతో ఐక్యమగుటయే వివాహము తదుపరి పెండ్లి కుమార్తె నివసించిన భూమిపైకి సంఘము ప్రభువుతో కూడా వచ్చును. మార్కు 13:26-27వ. అప్పుడు మనుష్య కుమారుడు మహా ప్రభావముతోను మహిమతోను మేఘారూఢుడై వచ్చుట చూచెదరు. అప్పుడాయన తన దూతలను పంపి, భూమ్యంతము మొదలుకొని తాను ఏర్పరచుకొనిన వారిని పోగు చేయించును. 2 థెస్స. 1:6-10 ప్రకారము ప్రభువు పరలోకము నుండి దిగి వచ్చును. ప్రభువైన యేసు దూతలతో కూడ పరలోకమునుండి అగ్నిజ్వాలలలో భూమిపై ప్రత్యక్షమై, దేవుని నెరుగని వారికిని, మన ప్రభువైన యేసు సువార్తకు లోబడనివారికిని ప్రతిదండన చేయునప్పుడు మిమ్మును శ్రమపరచు వారికి శ్రమయు, శ్రమపొందుచున్న మీకు మాతో కూడ విశ్రాంతియు అనుగ్రహించుట దేవునికి న్యాయమే. అపో. 1:9-11లో ఈ మాటలు చెప్పి, వారు చూచుచుండగా ఆయన ఒలీవల కొండపై నుండి ఆరోహణమాయెను, అప్పుడు వారి కన్నులను కనబడకుండ ఒక మేఘము ఆయనను కొనిపోయెను... గలిలయ మనుష్యులారా, మీరెందుకు నిలిచి ఆకాశమువైపు చూచుచున్నారు? మీయొద్దనుండి పరలోకమునకు చేర్చుకొనబడిన యీ యేసే. ఏ రీతిగా పరలోకమునకు వెళ్లుట మీరు చూచితిరో ఆ రీతిగానే భూమిపైకి వచ్చును అని చెప్పబడినది. కనుక మేఘములపై పరలోకమునకు వెళ్లిన యేసు మేఘముల మీదనే ఒలీవల కొండపైకి పరిశుద్ధులు, పరలోక సైన్యసమూహములతో దిగివచ్చును. ఇది మహాశ్రమల అంతములో, గొర్రెపిల్ల వివాహము తరువాత జరగును. 11-13వ. అప్పుడిదిగో, తెల్లని గుఱ్ఱమొకటి కనబడెను. దానిమీద కూర్చుండియున్నవాడు 1) రాజులకు రాజును ప్రభువులకు ప్రభువును అను నామము గలవాడు 16వ. 2) నమ్మకమైనవాడును సత్యవంతుడును అను నామము గలవాడు. 3) దేవుని వాక్యము అను నామము ఆయనకు పెట్టబడియున్నది. 4) వ్రాయబడిన యొక నామము ఆయనకు కలదు, అది ఆయనకేగాని మరి ఎవనికిని తెలియదు; ఆయన నీతినిబట్టి విమర్శ చేయుచు యుద్ధము జరిగించుచున్నాడు. ఆయన శిరస్సు మీద అనేక కిరీటములు ఉండెను. రక్తములో ముంచబడిన వస్త్రము ఆయన ధరించుకొని యుండెను. 14-15వ. పరలోకమందున్న సేనలు శుభ్రమైన తెల్లని నారబట్టలు ధరించుకొని తెల్లని గుఱ్ఱము లెక్కి ఆయన వెనుక భూమి మీదికి వచ్చుచుండిరి. జనములను కొట్టుటకై ఆయన నోటనుండి వాడిగల ఖడ్గము బయలువెడలుచున్నది. ఆయన యినుప దండముతో వారిని ఏలును.

**17-21.వ. క్రీస్తు శత్రువుల నాశనము - విందును పక్షులు భుజించుట:-**

17-18వ. దేవుని విందుకు పక్షులను పిలుచుట- రాజుల మాంసమును సహస్రాధిపతుల మాంసమును బలిష్ఠుల మాంసమును గుఱ్ఱముల మాంసమును వాటిమీద కూర్చుండువారి మాంసమును, తినుటకు రండని ఆకాశ పక్షులు ఆహ్వానించబడినవి. తదుపరి వచనాలలో క్రీస్తు శత్రువులు చంపబడగా వారి మాంసము తినుటయే దేవుని విందుగా పక్షులు భుజించిరి.

19-21వ. క్రీస్తు శత్రువుల నాశనము - జనములను కొట్టుటకై ఆయన నోటనుండి వాడిగల ఖడ్గము బయలు వెడలుచున్నదని 15వ.లో చెప్పబడినది. ఇదియే హర్ మేగిద్దోను యుద్ధము. మరియు ఆ గుఱ్ఱము మీద కూర్చున్నవానితోను ఆయన సేనతోను యుద్ధము చేయుటకై ఆ క్రూర మృగమును భూరాజులును వారి సేనలును కూడియుండగా చూచితిని. అప్పుడా మృగమును, దాని యెదుట సూచక క్రియలు చేసి దాని ముద్రను వేయించుకొనిన వారిని, ఆ మృగపు ప్రతిమకు నమస్కరించిన వారిని మోసపరచిన ఆ అబద్ధ ప్రవక్తయు, పట్టబడి వారిద్దరు గంధకముతో మండు అగ్ని గుండములో ప్రాణముతోనే వేయబడిరి. **ఇది మూడవ నాశనము.** కడమ వారు గుఱ్ఱముమీద కూర్చున్న వాని నోటనుండి వచ్చిన ఖడ్గముచేత వధింపబడిరి; **ఇది నాల్గవ నాశనము.** వారి మాంసమును 17-18 వచనాలలో ఆహ్వానించబడిన పక్షులన్నియు కడుపార తినెను.

ఈ హర్ మెగిద్దోను యుద్ధమును గూర్చిన క్రింది వచనాలను గమనించండి.

యెషయా 63:1-4 గమనించండి. -రక్తవర్ణ వస్త్రములు ధరించి ఎదోమునుండి వచ్చుచున్న యితడెవడు? నీతినిబట్టి మాటలాడుచున్న నేనే రక్షించుటకు బలాఢ్యుడనైన నేనే. నీ వస్త్రము ఎఱ్ఱగా ఉన్నదేమి? నీ బట్టలు ద్రాక్షగానుగను త్రొక్కుచుండువాని బట్టలవలె ఉన్నవేమి? ఒంటరిగా ద్రాక్షగానుగను త్రొక్కితిని. కోపగించుకొని వారిని త్రొక్కితిని రౌద్రముచేత వారిన అణగ ద్రొక్కితిని వారి రక్తము నా వస్త్రముల మీద చిందినది, నా బట్టలన్నియు డాగులే. పగతీర్చుకొను దినము నా మనస్సునకు వచ్చెను. యెష 34:5-6 గమనించండి. నిజముగా ఆకాశమందు నా ఖడ్గము మత్తిల్లును ఎదోము మీద తీర్పు తీర్చుటకు నేను శపించిన జనము మీద తీర్పు తీర్చుటకు అది దిగును. యెహోవా ఖడ్గము రక్తమయ మగును. అది క్రొవ్వుచేత కప్పబడును. గొఱ్ఱపిల్లల యొక్కయు మేకలయొక్కయు రక్తము చేతను పొట్టేళ్ళ మూత్రగ్రంథుల మీద క్రొవ్వు చేతను కప్పబడును. ఎదోము దేశములో ఆయన మహా సంహారము చేయును.

2థెస్స 2:8లో అప్పుడా ధర్మవిరోధి బయలుపరచబడును. ప్రభువైన యేసు తన నోటి యూపిరి చేత వానిని సంహరించి తన ఆగమన ప్రకాశము చేత నాశనము చేయును అని చెప్పబడుట గమనింతుము గాక.

యెషయా 11:4లో కంటి చూపునుబట్టి అతడు తీర్పు తీర్చడు తాను వినుదానినిబట్టి

విమర్శ చేయడు నీతినిబట్టి బీదలకు తీర్పు తీర్చును భూనివాసులలో దీనులైనవారికి యథార్థముగా విమర్శచేయును తన వాగ్దండము చేత లోకమును కొట్టును తన పెదవుల ఊపిరిచేత దుష్టులను చంపును అను మాటలు గమనింతము.

ప్రక 16:13-16 మరియు ఆ ఘట సర్పము నోట నుండియు క్రూరమృగము నోట నుండియు అబద్ధ ప్రవక్త నోటనుండియు మూడు అపవిత్రాత్మలు బయలువెడలగా చూచితిని. అవి సర్వాధికారియైన దేవుని మహాదినమున జరుగు యుద్ధమునకు లోకమంతట ఉన్న రాజులను పోగుచేయవలెనని వారి యొద్దకు బయలు వెళ్ళి హెబ్రీ భాషలో హార్‌మెగిద్దోనను చోటుకు వారిని పోగుచేసెను.

జకర్యా 14:1-3వ- ఇదిగో యెహోవా దినము వచ్చుచున్నది. ఏలయనగా యెరూషలేము మీద యుద్ధము చేయుటకు నేను అన్యజనులందరిని సమకూర్చబోవుచున్నాను; పట్టణము పట్టబడును, పట్టణములో నగముమంది చెరపట్టబడి పోవుదురు అయితే శేషించువారు నిర్మూలము కాకుండ పట్టణములో నిలుతురు. అప్పుడు యెహోవా బయలుదేరి తాను యుద్ధకాలమున యుద్ధము చేయు రీతిగా ఆ అన్యజనులతో యుద్ధము చేయును. ఆ దినమున యెరూషలేము ఎదుట తూర్పుతట్టున నున్న ఒలీవకొండమీద ఆయన పాదములుంచగా ఒలీవకొండ తూర్పు తట్టునకును పడమటి తట్టునకును నడిమికి విడిపోయి సగము కొండ ఉత్తరపు తట్టునకును సగము కొండ దక్షిణపు తట్టునకును జరుగును గనుక విశాలమైన లోయ యొకటి యేర్పడును. కొండల మధ్య కనబడులోయ ఆజీలు వరకు సాగగా మీరు ఆ కొండలోయ లోనికి పారిపోవుదురు.

జకర్యా 14:12-13వ. - మరియు యెహోవా తెగుళ్లు పుట్టించి యెరూషలేము మీద యుద్ధము చేసిన జనములనందరిని ఈ ాగున మొత్తును; వారు నిలిచి యున్నపాటుననే వారి దేశములు కుళ్ళిపోవును, వారి కన్నులు కనుతొఱ్ఱలలో ఉండియే కుళ్లి పోవును వారి నాలుకలు నోళ్ళలో ఉండియే కుళ్ళిపోవును. ఆ దినమున యెహోవా వారిలో గొప్ప కల్లోలము పుట్టింపగా వారందరు ఒకరి కొరకు విరోధులై ఒకరి మీద ఒకరు పడుదురు.

ప్రక. 14:20వ. ఆ ద్రాక్షలతొట్టి పట్టణమునకు వెలుపట త్రొక్కబడెను; నూరు కోసుల దూరము అనగా 200 మైళ్ళు వరకు గుఱ్ఱముల కళ్ళము మట్టుకు ద్రాక్షల తొట్టిలో నుండి రక్తము ప్రవహించెను. పట్టణమనగా యెరూషలేము పట్టణమునకు వెలుపల అనగా మేగిద్దో అను స్థలములో నూరు కోసుల మట్టుకు అనగా 200 మైళ్ళు వరకు ఇశ్రాయేలు దేశమంతయు క్రింద నున్న ఎదోము నుండి పైనున్న తూరు, సీదోనులవరకు రక్తపాతముండును.

# 20వ. అధ్యాయము (3+3+4+5=15వ).

**అంశము:-** క్రీస్తు వేయి యేండ్ల పాలన.

**1-3వ. సాతాను బంధించబడుట:-** క్రీస్తు వేయి యేండ్ల పాలనలో సాతాను ఉండకుండ బంధించబడును. పెద్దసంకెళ్ళను చేత పట్టుకొని అగాధము యొక్క తాళపుచెవిగల యొక దేవదూత పరలోకమునుండి దిగివచ్చెను. ఈ దూత తొమ్మిదవ అధ్యాయములో అగాధపు తాళపు చెవులు గల దూతయే అని అంగీకరించవచ్చును. ఆ దూత ఆది సర్పమును, అనగా అపవాదియు సాతాను అను ఆ ఘటసర్పమును పట్టుకొని వెయ్యి సంవత్సరములు వానిని బంధించి అగాధములో పడవేసెను. ఆ వెయ్యి సంవత్సరములు గడచు వరకు ఇక జనములను మోసపరచకుండునట్లు అగాధమును మూసి దానికి ముద్ర వేసెను. అటుపిమ్మట అపవాది కొంచెము కాలము విడిచిపెట్టబడును.

**4-6వ. క్రీస్తు పరిశుద్ధులు కలిసి వేయి యేండ్ల పాలించుట:-** 4వ. అంతట సింహాసనములను చూచితిని; వాటిమీద ఆసీనులైయుండువారికి విమర్శచేయుటకు అధికారము ఇయ్యబడెను. ఈ అధ్యాయములో వెయ్యి సంవత్సరముల రాజ్యముగూర్చి ఆరు పర్యాయములు ప్రస్తావించబడినది. (2వ, 3వ, 4వ, 5వ, 6వ, 7వ). మత్త 19:28లో ప్రపంచపునర్జన్మమందు మనుష్యకుమారుడు తన మహిమగల సింహాసనముమీద ఆసీనుడైయుండునప్పుడు ప్రభువును వెంబడించిన శిష్యులు పండ్రెండు సింహాసనముల మీద ఆసీనులై ఇశ్రాయేలు పండ్రెండు గోత్రములవారికి తీర్పు తీర్చుదురని ప్రభువు చెప్పాడు. పాతనిబంధన కాల భక్తుల పునరుత్థానము, తీర్పు తీర్చబడుట, బలము పొందుట, వాటి వివరములు 6వ పేజిలో చూడండి. క్రూరమృగమునకైనను దాని ప్రతిమకైనను నమస్కారము చేయక శిరచ్ఛేదనము చేయబడిన వారి ఆత్మలు బ్రతికి వెయ్యి సంవత్సరములు క్రీస్తుతో కూడా రాజ్యము చేసిరి. ఇదియే మొదటి పునరుత్థానము. 1) శ్రమల కాలమునకు ముందు విశ్వాసులు బ్రతికించబడుట మొదటి పునరుత్థానమే (1 థెస్స. 4:16). 2) శ్రమల కాలమధ్య బ్రతికిన ఇద్దరు సాక్షులు కూడా మొదటి పునరుత్థానములో బ్రతుకుటయే. 3) ఏడేండ్ల శ్రమల కాలము తరువాత పాతనిబంధనకాల భక్తులు బ్రతుకుట శ్రమలకాల హతసాక్షులు బ్రతుకుట కూడా మొదటి పునరుత్థానమే.

5వ. ఆ వెయ్యి సంవత్సరములు గడచువరకు కడమమృతులు బ్రదుక లేదు. కడమ మృతులనగా మృతులైనపాపులు. వీరు 11-15 వచనాలలో బ్రతుకుట చూడగలము.
6వ. ఈ మొదటి పునరుత్థానములో పాలుగలవారు ధన్యులును పరిశుద్ధులునై యుందురు. ఇట్టివారిమీద రెండవ మరణమునకు అధికారము లేదు. రెండవ మరణమనగా 21:8వ.

మృతులైన పాపులు అగ్ని గుండములో పాలు పొందుటయే. మొదటి పునరుత్థానములో పాలుపొందు పరిశుద్ధులు దేవునికిని క్రీస్తుకును యాజకులై క్రీస్తుతో కూడ వెయ్యి సంవత్సరములు యాజకత్వము చేయుచు రాజ్యము చేయుదురు.

**వెయ్యి సంవత్సరముల పాలన:-** ముందుగా ప్రవచనము చెప్పబడిన కొన్ని లేఖనములు, హోషే 3:5 తరువాత ఇశ్రాయేలీయులు తిరిగివచ్చి తమ దేవుడైన యెహోవా యొద్దను తమ రాజైన దావీదునొద్దను విచారణ చేయుదురు. ఈ దినముల అంతమందు వారు భయభక్తులు కలిగి యెహోవా అనుగ్రహము నొందుటకై ఆయన యొద్దకు వత్తురు.

యిర్మియా 30:9 వారు తమ దేవుడైన యెహోవానగు నేను వారి మీద రాజుగా నియమించు దావీదును సేవించుదురు. యెహెజ్కేలు 34:24 యెహోవానైన నేను వారికి దేవుడనై యుందును, నా సేవకుడైన దావీదు వారిమధ్య అధిపతిగా ఉండును. యెషయా 35 అధ్యాయములో దేశ, దేహ ప్రకృతిలోని మార్పులు గమనించండి.

యెహె 37:25 మీ పితరులు నివసించునట్లు నా సేవకుడైన యాకోబునకు నేనిచ్చిన దేశములో వారు నివసింతురు. వారి పిల్లలును వారి పిల్లల పిల్లలును అక్కడ నిత్యము నివసింతురు. నా సేవకుడైన దావీదు ఎల్లకాలము వారికి అధిపతియై యుండును

రాజ్య పాలనలోని వివరములను క్రింది వచనాలలో చూడగలము.

**1) మందిర మహిమ:-** యెషయా 2:2-4 అంత్య దినములలో పర్వతములపైన యెహోవా మందిర పర్వతము పర్వత శిఖరమున స్థిరపరచబడి కొండల కంటె ఎత్తుగా ఎత్తబడును ప్రవాహము వచ్చినట్లు సమస్త జనులు దానిలోనికి వచ్చెదరు. ఆ కాలమున సీయోనులో నుండి ధర్మశాస్త్రము యెరూషలేములోనుండి యెహోవావాక్కు బయలు వెళ్ళును. జనములు గుంపులు గుంపులుగా వచ్చి యాకోబు దేవుని మందిరమునకు వచ్చెదరు (వేయి ఏండ్ల కాలములో వుండు ఈ మందిర వివరములు ఆరాధన వివరములు యెహె 41-48 అ. లో చెప్పబడినవి).

**2) ప్రజల ప్రవర్తన:-** యెహోవా పర్వతమునకు మనము వెళ్లుదము రండి. ఆయన తన మార్గముల విషయమై మనకు బోధించును. మనము ఆయన త్రోవలలో నడుతము అని చెప్పుకొందురు. ఆయన మధ్యవర్తియై అన్యజనులకు న్యాయము తీర్చును, అనేక జనములకు తీర్పు తీర్చును. వారు తమ ఖడ్గములను నాగటి నక్కులుగాను తమ యీటెలను మచ్చుకత్తులుగాను సాగగొట్టుదురు. జనము మీదికి జనము ఖడ్గమెత్తక యుండును. యుద్ధము చేయ నేర్చుకొనుట ఇక మానివేయును. ఆ కాలమున సీయోనులో నుండి ధర్మశాస్త్రము యెరూషలేములోనుండి యెహోవా వాక్కు బయలువెళ్లును కనుక యెరూషలేము కేంద్రముగా ఈ పాలన జరుగునని గమనించాలి. (యెషయా 2:3-4వ).

**3) జంతువులలో మార్పు:-** యెషయా 11:6-9వ. గమనించండి. తోడేలు గొఱ్ఱెపిల్ల యొద్ద వాసము చేయును. చిరుతపులి మేకపిల్ల యొద్ద పండుకొనును. దూడయు కొదమ సింహమును పెంచబడిన కోడెయు కూడుకొనగా బాలుడు వాటిని తోలును. ఆవులు ఎలుగులు కూడి మేయును. వాటి పిల్లలు ఒక్క చోటనే పండుకొనును. ఎద్దు మేయునట్లు సింహము గడ్డి మేయును. పాలుకుడుచు పిల్ల నాగుపాము పుట్టయొద్ద ఆట్లాడును. మిడినాగు పుట్టమీద పాలు విడిచిన పిల్ల తన చెయ్యి చాచును. నా పరిశుద్ధ పర్వతమందంతటను ఏ మృగమును హాని చేయదు, నాశనము చేయదు. సముద్రము జలముతో నిండియున్నట్లు లోకము యెహోవాను గూర్చిన జ్ఞానముతో నిండియుండును. యెష 65:23-25వ. గమనించండి. తోడేళ్లును గొఱ్ఱెపిల్లలును కలిసి మేయును. సింహము ఎద్దువలె గడ్డి తినును. సర్పమునకు మన్ను ఆహారమగును. నా పరిశుద్ధ పర్వతములో అవి హానియైనను చేయకుండును అని యెహోవా సెలవిచ్చుచున్నాడు.

**4) ఆయుష్కాలము పెరుగుట:-** యెషయా 65:20 గమనించండి. అక్కడ ఇకను కొద్దిదినములే బ్రదుకు శిశువులుండరు కాలము నిండని ముసలివారుండరు. బాలురు నూరు సంవత్సరముల వయస్సుగలవారై చనిపోవుదురు. పాపాత్ముడై శాపగ్రస్తుడగువాడు సహితము నూరు సంవత్సరములు బ్రదుకును అని చెప్పబడినది...

యెషయా 65:23-25వ. వారు వృథాగా ప్రయాసపడరు ఆకస్మికముగా కలుగు అపాయము నొందుటకై పిల్లలను కనరు. వారు ఆశీర్వదింపబడిన వారగుదురు. వారి సంతానపువారు వారి యొద్దనే యుందురు. వారు వేడుకొనక మునుపు నేను ఉత్తరమిచ్చెదను.

**5) రాజ్య పాలన చేయు వారెవరు? :-** వీరు వెయ్యి సంవత్సరములు రాజ్యము చేయుదురు (6వ) విశ్వాసులు తాము చేసిన పనిని బట్టి ఈ రాజ్య పాలనలో అధికారము గలవారై యుందురు. ఈ క్రింది లేఖనములను గమనించండి.

అతని యజమానుడు భళా, నమ్మకమైన మంచి దాసుడా, నీవు ఈ కొంచెములో నమ్మకముగా ఉంటివి. నిన్ను అనేకమైన వాటి మీద నియమించెదను (మత్త 25:21).

అతడు భళా, మంచి దాసుడా, నీవు ఈ కొంచెములో నమ్మకముగా ఉంటివి గనుక పది పట్టణముల మీద అధికారివై యుండుమని వానితో చెప్పెను. (లూకా 19:17).

**7-10వ. గోగు మాగోగుల తీర్పు, సాతాను తీర్పు:-** 7-8వ. వెయ్యి సంవత్సరములు గడచిన తరువాత సాతాను తానున్న చెరలోనుండి విడిపింపబడును. భూమి నలు దిశల యందుండు జనములను, రక్షణ లేక లెక్కకు సముద్రపు ఇసుకవలె ఉన్న గోగు మాగోగు అనువారిని సాతాను ప్రోగు చేయును (వీరు ఏ ప్రాంతము వారో ఖచ్చితముగా చెప్పలేము). మత్త 24:34-40 గమనించండి. అప్పుడు రాజు తన కుడివైపున ఉన్నవారిని చూచి నా

తండ్రిచేత ఆశీర్వదించబడినవారలారా, రండి; లోకము పుట్టినది మొదలుకొని మీకొరకు సిద్ధపరచబడిన (వేయి ఏండ్ల) రాజ్యమును స్వతంత్రించుకొనుడి. నేను ఆకలిగొంటిని, మీరు నాకు భోజనము పెట్టితిరి, దప్పి గొంటిని, నాకు దాహమిచ్చితిరి. పరదేశినై యుంటిని, నన్ను చేర్చుకొంటిరి; దిగంబరినై యుంటిని, నాకు బట్ట లిచ్చితిరి; రోగినై యుంటిని, నన్ను చూడవచ్చితిరి; చెరసాలలో ఉంటిని నా యొద్దకు వచ్చితిరని చెప్పును. అందుకు నీతిమంతులు ప్రభువా, యెప్పుడు నీవు ఆకలిగొని యుండుట చూచి నీకాహారమిచ్చితిమి? నీవు దప్పిగొనియుండుట చూచి యెప్పుడు దాహమిచ్చితిమి? ఎప్పుడు పరదేశివై యుండుట చూచి నిన్ను చేర్చుకొంటిమి? దిగంబరివై యుండుట చూచి బట్టలిచ్చితిమి? ఎప్పుడు రోగివై యుండుటయైనను, చెరసాలలో ఉండుటయైనను, చూచి నీ యొద్దకు వచ్చితిమని ఆయనను అడిగెదరు. అందుకు రాజు మిక్కిలి అల్పులైన యీ నా సహోదరులలో ఒకనికి మీరు చేసితిరి గనుక నాకు చేసితిరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానని వారితో అనును. వీరు రక్షింపబడక పోయినను శ్రమల కాలములో యూదులకు సహాయము చేసినవారు, కనుక వేయి ఏండ్ల రాజ్యములో ప్రవేశించిరి.

9వ. వీరు మత్త 25:32-40లో చెప్పబడిన జనాంగముల తీర్పులో వేయి ఏండ్ల పాలనలో ప్రవేశించిన వారే. వీరు శరీరమందున్నందున పాపపు ఇచ్ఛలు కలవారే కనుక వేయి ఏండ్ల పాలనలో కూడా రక్షణను నిరాకరించిరి. సాతాను వేయి సంవత్సరముల తరువాత విడుదల పొందినందున ఇట్టి వారిని మోసపరచి యుద్ధమునకు పోగుచేయుటకై బయలుదేరును. వారు భూమియందంతట వ్యాపించి, పరిశుద్ధుల శిబిరమును పట్టణమును ముట్టడివేయగా పరలోకములో నుండి అగ్ని దిగివచ్చి అగ్ని గంధకములు గల గుండములో ఐదవ నాశనము. 10వ. వారిని మోసపరచిన అపవాది అగ్ని గంధకములు గల గుండములో పడవేయబడెను. ఈ అపవాది నాశనము ఆరవది. అచ్చట ఆ క్రూర మృగమును అబద్ధ ప్రవక్తయు ఉన్నారు; వారు యుగయుగములు రాత్రింబగళ్లు బాధింపబడుదురు.

కొరి 15:25 ప్రకారము తన శత్రువులనందరిని తన పాదముల క్రింద ఉంచువరకు ఆయన రాజ్యపరిపాలన చేయుచుండవలెను. శత్రువులైన సాతాను, క్రీస్తు విరోధి, అబద్ధ ప్రవక్త నరకములో వేయబడిరి. కనుక వేయి ఏండ్ల పాలన ఇంతటితో ముగియును.

1 కొరింథీ 15:24 అటుతరువాత ఆయన సమస్తమైన ఆధిపత్యమును, అధికారమును, బలమును కొట్టివేసి తండ్రియైన దేవునికి రాజ్యము అప్పగించును; అప్పుడు అంతము వచ్చును. కనుక తరువాత అధ్యాయములో ఇప్పుడున్న భూమి, ఆకాశములు గతించిపోవును. 1కొరి. 15:26 ప్రకారము కడపట నశింజేయబడు శత్రువు మరణము. కనుక 21:4లో మరణము, దుఃఖము, ఏడ్పు వేదన ఇక ఉండదు.

**11-15వ. పాపాత్ముల తీర్పు:-** 11వ. వెయ్యి సంవత్సరములు గడచువరకు కడమ మృతులు అనగా పాపులైన మృతులు బ్రదుక లేదు. వెయ్యి సంవత్సరములు గడచిన తరువాత ధవళమైన మహా సింహాసనమునందు ఆసీనుడైయున్న యేసు ఈ తీర్పు తీర్చును. యోహా 5:22-23 తండ్రి యెవనికిని తీర్పు తీర్చడు గాని తండ్రిని ఘనపరచునట్లుగా అందరును కుమారుని ఘనపరచవలెనని తీర్పుతీర్చుటకు సర్వాధికారము కుమారునికి అప్పగించియున్నాడు; 2 తిమో 4:1. దేవుని యెదుటను సజీవులకును మృతులకును తీర్పు తీర్చు క్రీస్తుయేసు... భూమ్యాకాశములు ఆయన సముఖము నుండి పారిపోయెను; గొప్పవారేమి కొద్దివారేమి మృతులైన వారందరు ఆ సింహాసనము ఎదుట నిలువబడి యుండిరి. విశ్వాసుల పునరుత్థానము ముగిసెను కనుక మిగిలిన పాపులందరు ఇప్పుడు పునరుత్థానులైరి.

12-13వ. అప్పుడు గ్రంథములు విప్పబడెను. మరియు జీవగ్రంథమును వేరొక గ్రంథము విప్పబడెను. ఆ గ్రంథములయందు వ్రాయబడియున్న వాటినిబట్టి తమ క్రియల చొప్పున మృతులు తీర్పు పొందిరి. సముద్రము తనలో ఉన్న మృతులను అప్పగించెను. మరణమును పాతాళలోకమును వాటి వశమునున్న మృతులనప్పగించెను. ప్రతివాడు తన క్రియల చొప్పున తీర్పు పొందెను. రోమా 2:12-16వ గమనించండి. ధర్మశాస్త్రము కలిగినవారై పాపము చేసినవారందరు ధర్మశాస్త్రానుసారముగా తీర్పు నొందుదురు. ధర్మశాస్త్రము వినువారు దేవుని దృష్టికి నీతిమంతులు కారు, గాని ధర్మశాస్త్రమును అనుసరించి ప్రవర్తించువారే నీతిమంతులుగా ఎంచబడుదురు. ధర్మశాస్త్రము లేని అన్యజనులు స్వాభావికముగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలను చేసిన యెడల వారు ధర్మశాస్త్రము లేనివారైనను, తమకు తామే ధర్మశాస్త్రమైనట్టున్నారు. అట్టివారు మనస్సాక్షి కూడ సాక్ష్యమిచ్చుచుండగను, వారి తలంపులు ఒక దాని మీద ఒకటి తప్పు మోపుచు లేక తప్పులేదని చెప్పుచుండగను, ధర్మశాస్త్రసారము తమ హృదయముల యందు దేవుడు నా సువార్త ప్రకారము యేసుక్రీస్తుద్వారా మనుష్యుల రహస్యములను విమర్శించు దినమందు ఈలాగు జరుగును.

ప్రతివాడు అనగా 1) ధర్మ శాస్త్రమునకు ముందున్నవారు మనస్సాక్షిని బట్టి రోమా 2:14-15 ప్రకారము తీర్పుపొందిరి. 2) ధర్మశాస్త్ర కాలమందు నివసించినవారు ధర్మశాస్త్రమునుబట్టి తీర్పు పొందిరి. 3) క్రీస్తు సిలువ వేయబడిన తరువాత కృపాకాలమునకు చెందినవారు సువార్తను బట్టి నూతన నిబంధనను బట్టి తీర్పు పొందిరి. 14-15వ. మరణమును మృతులలోకమును అగ్ని గుండములో పడవేయబడెను. ఈ అగ్ని గుండము రెండవ మరణము. ఎవని పేరైనను జీవగ్రంథమందు వ్రాయబడినట్లు కనబడనియెడల వాడు

అగ్నిగుండములో పడవేయబడెను. జీవమైన క్రీస్తే జీవగ్రంథము యొక్క ప్రాముఖ్య అంశము. ఆయనను నమ్మి వారందరికి రక్షణ. కనుక పాపములనుబట్టి కాక జీవగ్రంథమందు పేరు వ్రాయించుకొనని వారే నరకములో వేయబడుదురు. ప్రక 21:8 పిరికివారును, అవిశ్వాసులును, అసహ్యులును, నరహంతకులును, వ్యభిచారులును, మాంత్రికులును, విగ్రహారాధకులును, అబద్ధికులందరును అగ్ని గంధకములతో మండు గుండములో పాలుపొందుదురు; ఇది రెండవ మరణము. ఇది ఏడవ నాశనము.

## 21వ. అధ్యాయము (8+8+7+4=27వ).

**అంశము:-** నాలుగు నూతనములు 1) నూతన ఆకాశము, 2) నూతన భూమి, 3) నూతన యెరూషలేము, 4) నూతన జనములు.

**1-8వ. నూతన ఆకాశము, నూతన భూమి, నూతన యెరూషలేము:** 1-2వ. 1) క్రొత్త ఆకాశమును 2) క్రొత్త భూమిని యోహాను చూచెను. 2పేతు 3:11-13; మొదటి ఆకాశమును మొదటి భూమియు గతించిపోయెను. భూమియు దానిమీదనున్న కృత్యములు కాలిపోవును. ఇవన్నియు ఇట్లు లయమైపోవునవి గనుక, ఆకాశములు రవులుకొని లయమై పోవునట్టియు, పంచభూతములు మహావేంద్రముతో కరిగి పోవునట్టియు, దేవుని దినపు రాకడకొరకు కనిపెట్టుచు, దానిని ఆశతో అపేక్షించుచు, మీరు పరిశుద్ధమైన ప్రవర్తనతోను భక్తితోను ఎంతో జాగ్రత్తగలవారై యుండవలెను. అయినను మనమాయన వాగ్దానమునుబట్టి క్రొత్త ఆకాశముల కొరకును క్రొత్త భూమి కొరకును కనిపెట్టుచున్నాము; వాటియందు నీతి నివసించును. 3) నూతనమైన యెరూషలేము అను ఆ పరిశుద్ధ పట్టణ వివరములు 9-23వ.లో చూతుము. నూతనమైన యెరూషలేము లేనివి, 1) సముద్రము లేదు, 2) మరణము లేదు, 3) దుఃఖము లేదు, 4) సూర్యుడు లేదు, 5) చంద్రుడు లేదు, 6) రాత్రి లేదు, 7) శాపగ్రస్తమైనది లేదు. మీకా 7:19లో పాపములన్నిటిని సముద్రపు అగాధములలో పడవేయబడినవి, కనుక సముద్రము లేకపోవుట ద్వారా పాపము బొత్తిగా లేకుండాపోవును. 8వ. ముందు అధ్యాయములో చూచితిమి. 4-7వ. అప్పుడు సింహాసనాసీనుడై యున్నవాడు ఇదిగో సమస్తమును నూతనమైనవిగా చేయుచున్నానని చెప్పెను. ముఖ్యమైన ఏడు నూతనములను 21-22 అధ్యాయములలో చూతుము.

**9-16వ. నూతన యెరూషలేము పట్టణము:-** 9-11వ. పెండ్లి కుమార్తెను, అనగా గొఱ్ఱెపిల్ల యొక్క భార్యను నీకు చూపెదనని, యెరూషలేము అను పరిశుద్ధ పట్టణము దేవుని మహిమగలదై పరలోకమందున్న దేవుని యొద్దనుండి దిగివచ్చుట నాకు చూపెను.

ఇది ఒకవేళ శాటిలైట్ వలె భూమి చుట్టూ తిరుగునది కావచ్చును. యెరూషలేము అను పరిశుద్ధ పట్టణము పెండ్లి కుమార్తెయగు సంఘమును సూచించుచున్నది. ఈ సంగతులు దూత యొక్క వివరములు 22:8,9లో చూడండి.

12-13వ. ఇది రెండు వేల సంవత్సరములుగా కట్టబడు గొప్ప పట్టణము. పండ్రెండు గుమ్మములు, పండ్రెండు పునాదులు గలది. పండ్రెండు ముత్యములతో కట్టబడి పండ్రెండు రత్నములతో అలంకరించబడినది. 14వ. పునాదులపైన గొఱ్ఱపిల్లయొక్క పన్నిద్దరు అపొస్తలుల పండ్రెండు పేర్లు కనబడుచున్నవి. కనుక భవనముల సముదాయములో మనకివ్వబడిన దానిపై మన పేరు ఉండవచ్చును.

15-16వ. 750 క్రోసులు అనగా 1500 మైళ్ళు అనగా సుమారు 2500 కిలో మీటరులు పొడవు వెడల్పు, ఎత్తు గలది. భవనముల సముదాయములలో ఒక అంతస్తు 8 అడుగులు లేదా 2.5. మీటర్లకు ఉండును. ఒక కిలోమీటరు ఎత్తుకు 400 అంతస్తులు ఉండును. 2500 కిలో మీటర్లకు పదిలక్షల అంతస్తులుండును. పట్టణపు రాజవీధి శుద్ధసువర్ణమయమై స్వచ్ఛమైన స్ఫటికమును పోలియున్నది. వీధులు అలాగున్న పట్టణము ఎంత రమ్యముగా నుండునో.

**17-23వ. యెరూషలేము పట్టణ అలంకరణ:-** 17-18వ. ఈ పట్టణము సంఘమునకు, సంఘమందున్న విశ్వాసుల సమూహమునకు సాదృశ్యము. కనుక విశ్వాసులు ఈ గుణములన్ని కలిగి యుండాలి. పట్టణపు ప్రాకారము సూర్యకాంతములతో కట్టబడెను; పట్టణము స్ఫటికముతో సమమైన శుద్ధ సువర్ణముగా ఉన్నది. సూర్యకాంతి పరిశుద్ధతను శుద్ధసువర్ణము దైవత్వమును సూచించుచున్నది. విశ్వాసులు అలాగే జీవించాలి.

19-20వ. ప్రాకార పునాదుల అలంకరణ నుండి పాటములను నేర్చుకొందము.

మొదటి పునాది సూర్యకాంతపురాయి:- సూర్య కాంతి మనము స్వచ్ఛతను మరియు పరిశుద్ధతను కలిగి వుండాలని తెలుపుచున్నది.

**రెండవది నీలము:-** నీలము ఆకాశమును, పరలోకమును చూపును. మనము పరలోక సంబంధులుగా ఉండాలి.

**మూడవది యమునరాయి:-** ఇది బూడిద లేదా తెలుపు రంగు. బూడిద కాలిన తరువాత మిగులునది. దేవుని బిడ్డలు వెలుగు బిడ్డలుగా, కాలిపోవు జ్యోతులుగా నుండాలి.

**నాలుగవది పచ్చ:** జీవము, సమాధానము చూపును. మనము సమాధానము కలిగి మృతులుగా కాక సజీవులుగా నుండవలెనని భావము.

**అయిదవది వైఢూర్యము:-** ఎరుపు మరియు ఆకుపచ్చ రంగు. మండుచున్న దీపము ఎరుపురంగు కలిగియుండును. మంట తీవ్రత ఎక్కువైనప్పుడు పై భాగమందు ఆకుపచ్చ

రంగు కలిగి ఉండును. విశ్వాసులు ఆత్మలో తీవ్రత కలిగి యుండవలెనని నేర్చుకొందము.

**ఆరవది కెంపు:-** కెంపు యేసు రక్తమును, సిలువ శ్రమలను చూపును. యేసుక్రీస్తు పడిన శ్రమలను, గుణములను మనము కలిగి జీవించుటకు చూపును.

**ఏడవది సువర్ణ రత్నము:-** బంగారు విశ్వాసమును, వాక్యమును చూపును. విశ్వాసముతో వాక్యమును ప్రేమించుచు మనము జీవించుటను చూపును.

**ఎనిమిదవది గోమేధికము:-** పచ్చ, నీలము కలిసిన రంగు, పచ్చదనము జీవమును చూపును. నీలము పైనున్న పరలోకమును చూపును. సజీవులముగా పరలోక పౌరసత్వము కలవారమని గుర్తించి పైనున్న వాటి మీద మనసుంచాలి.

**తొమ్మిదవది పుష్యరాగము:-** పసుపు, ఆకుపచ్చల మిళితము. పసుపు జ్ఞానమును ఆకుపచ్చ జీవమును చూపును. మనము సజీవులుగా జ్ఞానము కలిగియుండుటను చూపును.

**పదియవది సువర్ణల శునీయము:-** తెల్లరాతిపై బంగారు చుక్కలు కలది. పరిశుద్ధతను దైవత్వమును కలిగి మనము జీవించుటను చూపును.

**పదకొండవది పద్మరాగము:-** ఊదా నీలిరంగుల మిశ్రమము. ఊదారంగు రాజరికమును చూపును. నీలిరంగు పరసంబంధమైన జీవితమును చూపును. మనము పరలోకసంబంధులముగాను రాజులైన యాజక సమూహముగాను జీవించాలని నేర్చుకొందము.

**పండ్రెండవది సుగంధము:-** ఊదా ఎరుపు రంగుల మిశ్రమము. ఊదా రాజరికమును ఎరుపు క్రీస్తు శ్రమలను జ్ఞాపకము చేయును. మనము రాజులైన యాజక సమూహముగా సిలువ శ్రమలకు సహించుచూ జీవించాలని నేర్చుకొందము.

**21-23వ. నూతన దేవాలయము, నూతన వెలుగు:-** దానిలో ఏ దేవాలయమును నాకు కనబడలేదు. దేవుడు హస్తకృతమైన ఆలయములలో నివసించడు. సర్వాధికారియైన దేవుడు, గొఱ్ఱపిల్లయు దానికి దేవాలయమైయున్నారు, కనుక అక్కడ ఏ దేవాలయము లేదు. దేవుని మహిమయే ప్రకాశించుచున్నది. గొఱ్ఱపిల్లయే దానికి దీపము గనుక సూర్యచంద్రుల వెలుగు అవసరము లేదు.

**24-27వ. నూతన జనములు:-** జనములు దాని వెలుగునందు సంచరింతురు; భూరాజులు తమ మహిమను దానిలోనికి తీసికొనివత్తురు. కీర్త 105:8-9లో దేవుడు ఇశ్రాయేలుతో వేయి తరముల వరకు వాగ్దానము చేసినందున భూమిమీద ఉండబోవు జనము ఇశ్రాయేలీయులే కావచ్చును. అబ్రాహామునుండి క్రీస్తు వరకు సుమారు యాభై తరములు. క్రీస్తునుండి నేటివరకు సుమారు వంద తరములు. గనుక వెయ్యి తరముల వాగ్దాన కాలములో ఇంకా సుమారు ఎనిమిది వందల యాభై తరములు ఉన్నవి. ఈ వాగ్దానము ప్రకారము

ఇశ్రాయేలీయులు నూతన భూమిమీద ఇంకను ఎనిమిది వందల యాభై తరములు జీవింతురని తలంచవలెను. ఏ రీతిగా నూతన భూమి మీదికి ఇశ్రాయేలీయులు వత్తురో వివరములు మనకు తెలియదు. అక్కడ రాత్రిలేనందున దాని గుమ్మములు పగటివేళ ఏమాత్రమును వేయబడవు. జనములు తమ మహిమను ఘనతను దానిలోనికి తీసికొని వచ్చెదరు. గొఱ్ఱపిల్ల యొక్క జీవగ్రంథమందు వ్రాయబడినవారే దానిలో ప్రవేశింతురు.

## 22వ. అధ్యాయము (5+6+5+5=21వ).

**అంశము:- మూడు నూతనములు - 5) నూతన జీవ జలనది, 6) నూతన సింహాసనము 7) నూతన జీవవృక్షము - ముగింపు.**

**1-5వ. నూతన జీవజలనది, నూతన సింహాసనము, నూతన జీవవృక్షము:-**

1-2వ. మరియు స్ఫటికమువలె మెరయుసట్టి జీవజలములనది దేవుని యొక్కయు గొఱ్ఱపిల్ల యొక్కయు (నూతన) సింహాసనమునొద్ద నుండి ఆ పట్టణపు రాజవీధి మధ్యను ప్రవహించుట ఆ దూత యోహానుకు చూపాడు.

**నూతన జీవ వృక్షము:-** ఆ నదియొక్క ఈవలను ఆవలను జీవవృక్షముండెను; అది నెల నెలకు ఫలించుచు పండ్రెండు కాపులు కాయును. ఆ వృక్షము యొక్క ఆకులు జనములను స్వస్థపరచుటకై వినియోగించును.

**జీవవృక్షము:-**

**1) స్థానము:-** నూతన యెరూషలేములో నది ఈవలను ఆవలను జీవవృక్షముండెను.

**2) ఫలించు కాలము:-** అది నెలనెల ఫలించును. **3) కాపులు- పన్నెండు కాపులు కాయును.**

**4) గుణము-** ఆ వృక్షము యొక్క ఆకులు జనములను స్వస్థపరచుటకై వినియోగించును.

6-11వ. **ప్రభువు త్వరగా వచ్చుచున్నాడు:-** 6-7వ. ఇదిగో నేను త్వరగా వచ్చుచున్నాను, ఈ గ్రంథములోని ప్రవచనవాక్యములను గైకొనువాడు ధన్యుడు అని చెప్పబడినది. 8-9వ. ఈ సంగతులను తెలుపు దూతకు యోహాను సాగిలపడగా, వద్దు సుమీ, నేను కూడా ఈ గ్రంథమందు వ్రాయబడిన వాక్యమును గైకొనువారితో సహదాసుడను అన్నందున ఈ దూత, అలాగే 15:5-8వలో ఉన్న ఏడుగురు దూతలు, 19:10, 21:9లో ఉన్న దూతలు మనుష్యులే అని గమనించాలి. 11వ. 6-8 అధ్యాయములలో గ్రంథపు ముద్రలు విప్పబడినవి గనుక ఇక ముద్రవేయబడక జరుగబోవు సంగతులు దేవుడు తేటతెల్లం చేశాడు. అన్యాయము చేయువాడు ఇంకను అన్యాయమే చేయనిమ్ము. అపవిత్రుడైన వాడు

అపవిత్రుడుగానే యుండనిమ్ము. నీతిమంతుడు ఇంకను నీతిమంతుడుగానే యుండనిమ్ము. పరిశుద్ధుడు ఇంకను పరిశుద్ధుడుగానే యుండనిమ్ము

**12-16వ. యేసు యొక్క పేరులు - గొఱ్ఱెపిల్ల రక్తములో వస్త్రములు ఉదుకుకొనినవారు, వారి జీతము:-** యేసు యొక్క పేరులు. 1) అల్ఫా 2) ఓమెగ 3) మొదటివాడు 4) కడపటివాడు 5) ఆది 6) అంతము 7) దావీదు వేరు చిగురు 8) దావీదు సంతానము 9) ప్రకాశమానమైన వేకువ చుక్క.

విశ్వాసులు:- గొఱ్ఱెపిల్ల రక్తములో వస్త్రములు ఉదుకుకొనినవారు- జీవ వృక్షమునకు హక్కుగలవారై, గుమ్మములగుండ ఆ పట్టణములోనికి ప్రవేశించునట్లు తమ వస్త్రములను ఉదుకుకొనువారు ధన్యులు. వాని వాని క్రియల చొప్పున ప్రతివాని కిచ్చుటకు సిద్ధపరచిన జీతము కలదు.

అవిశ్వాసుల తీర్పు:- కుక్కలును మాంత్రికులును వ్యభిచారులును నరహంతకులును విగ్రహారాధకులును అబద్ధమును ప్రేమించి జరిగించు ప్రతివాడును వెలుపట నుందురు.

**17-21వ. చివరి ఆత్మీయ హెచ్చరిక:-** 12,17,20వ. మన **కోరిక:-** ఇదిగో త్వరగా వచ్చుచున్నాను. ఆత్మయు పెండ్లి కుమార్తెయు రమ్ము అని చెప్పుచున్నారు; వినువాడును రమ్ము అని చెప్పాలి. అలాగే మనమును ప్రభువు రాకడను అపేక్షించువారముగానుండాలి. 18-19వ. ఈ గ్రంథమందున్న ప్రవచన వాక్యములను విను ప్రతివారిలో ఎవడైనను వీటితో మరి ఏదైనను కలిపిన యెడల, ఈ గ్రంథములో వ్రాయబడిన తెగుళ్లు దేవుడు వానికి కలుగ జేయును; ఎవడైనను ఈ ప్రవచన గ్రంథమందున్న వాక్యములలో ఏదైనను తీసి వేసిన యెడల. దేవుడు ఈ గ్రంథములో వ్రాయబడిన జీవవృక్షములోను పరిశుద్ధ పట్టణములోను వానికి పాలులేకుండ చేయును.


**21వ. చివరి ఆశీర్వాదము:** యేసు కృప పరిశుద్ధులకు తోడై యుండును గాక. ఆమేన్.


తండ్రియైన దేవుని ఆరాధన
ప్రకటన 4వ అధ్యాయము



గ్రంథము విప్పుచున్న క్రీస్తుకు ఆరాధన
ప్రకటన 5వ అధ్యాయము



ప్రకటన 6: 1-2 వ.
క్రీస్తు విరోధి



బలిపీఠము క్రింద ఉన్న ఆత్మలు
ప్రకటన 6: 9-10 వ.



ప్రకటన గ్రంథము
ఏడు ముద్రలు
4-7 అధ్యాయాలు
ఏడు బూరలు
8-11 అధ్యాయాలు
విరామము
ఏడు తెగుళ్లు
14-16 అధ్యాయాలు
17-20 అధ్యాయాలు
21-22
ఎఫెసు
స్ముర్న
పెర్గము
తుయతైర
సార్దీస్
ఫిలదెల్ఫియ
లవొదికయ
ఇశ్రాయేలీయులు
7 నూతనములు
1 నూతన ఆకాశము
2 నూతన భూమి
3 నూతన యెరూషలేము
4 నూతన జనములు
5 నూతన నది
6 నూతన వృక్షము
7 నూతన సింహాసనం
పరదైసు
పాతాళము
GEHENNA
TARTARUS
ANTI CHRIST
ANTI SPIRIT
ANTI GOD


విస్తార జలముల మీద
కూర్చున్న వైశ్య
ప్రకటన 17వ అధ్యాయము


గ్రంథములు విప్పబడుట
ప్రకటన 20వ
అధ్యాయము


అగ్ని గుండము
ప్రకటన 20 : 10 వ


మృతుల లోకము
PENITENT THIEF
CHRIST
IMPENITENT THIEF
సమాధులు
THE FLOOD
EDEN
SONS OF GOD
ABEL
"PARADISE"
పరదైసు
"HELL"
పాతాళము
"THE GREAT GULF"
LUKE 16:19-31
FALLEN ANGELS TO JUDGMENT
THE SINNER'S DOOM
కటిక చీకటి గల బిలము
అగాధము
అగ్ని గుండము
నరకము
"FALLEN ANGELS"